ఆంధ్ర సచిత్ర వార పత్రిక



27-6-80
90 పైసలు

SARASWATA NIKETANAM
VETAPALEM
NO

ఇప్పుడు



ఆదా చేసుకోండి...

కొత్త బూస్ట్ ఎకానమీ రీఫిల్ ప్యాక్‌తో

కొత్త బూస్ట్ ఎకానమీ రీఫిల్ ప్యాక్‌తో మీరిప్పుడు రు. 1/- ఆదా చేసుకోవచ్చు. రీఫిల్ ప్యాక్‌లో బూస్ట్ సహజ సిద్ధమైన తాజాతనంతో మీకు లభిస్తుంది.

బూస్ట్—రుచికరమైన మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింక్—మీ పిల్లలను ఎల్ల వేళలా ఉత్సాహంగా, ఎల్లప్పుడూ చైతన్యవంతంగా రోజంతా, ప్రతిరోజూ చురుగ్గా ఉంచుతుంది.

బూస్ట్

చురుకైన జీవనికి శక్తినిచ్చే ఇంధనం

B-6135 TEL 1

ఇప్పుడు! హాయిగా సేవించండి సంతృప్తి నిచ్చే చిక్కని, కమ్మని టీ!

లిప్టన్ టాప్ స్టార్ టీ



చిక్కని కమ్మని టీ కోసం నిజంగా మీరు ఎదురు చూస్తున్నారు. అదే క్రొత్త లిప్టన్ టాప్ స్టార్. అత్యుత్తమమైన మంచి ఎగుమతి రకం డస్ట్ టీ రకాలను మేళవించి చిక్కటి కమ్మని టీ కోసం చూచే మీలాంటి వారి కోసమే యీ టీ. నేడే లిప్టన్ టాప్ స్టార్ కావాలని అడగండి. పూర్తిగా ఫాయిల్‌లోనే ప్యాక్ చేసారు గనుక తాజాగా చిక్కగా, కమ్మగా మీరు కోరినట్లు వుంటుంది.

సంతృప్తి నిచ్చే స్ట్రాంగ్ టీ

LT/CAS-1/77R TEL

ము ఖ చి త్ర ం

6—6—80 నాటి పత్రికపై సంగీత ముఖ చిత్రం ఏమంత బాగాలేదు. ఇంతకు ముందు వేసి నటువంటి అందమైన ముఖచిత్రాలు ఇకముందు కూడా అందించగలరని ఆశిస్తున్నాను.

మోహన్‌గారి లోకంపోకడ లోని కార్టూన్లు నేటి రాజకీయాలను అద్దం పట్టి చూపిస్తున్నాయి.

శ్రీ. రామచంద్రమూర్తిగారి అ—అ సీరియల్ చదవడానికి ఇంట్రస్టింగ్‌గా ఉండి ముందు ముందు ఏమి జరుగుతుందో అనే తపనను కలిగిస్తోంది.


మూడు కథలూ ముచ్చటగా యున్నాయి. పేజీలతోపాటు కథల సంఖ్య పెంచితే బాగుంటుంది.

యమ్. యు. ఉరుకుందు [ఎమ్మిగనూరు]

క థ లు

ఉన్నతమైన ముఖచిత్రాలను అందించే ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఈ వారం [6—6—80] సంగీత ముఖచిత్రం ఏమీ బాగోలేదు అనిప్రాయ డానికి కొంచెం చింతిస్తున్నాము. ఇక ముందు ఇలాంటి అసభ్యకరమైన ముఖచిత్రాలు అందించ వద్దు అని పత్రికను కోరుతున్నాము.

ఇక కథల విషయానికొస్తే నిరీక్షణ కథ చాలా బాగుంది. విలువైన బహుమతి, కూర్చుని తిన



రాదూ, కథలు ఓ మాదిరిగా ఉన్నాయి. కూర్చుని తినరాదూ అనే కథకు అమర్‌మోహన్ గారు వేసిన చిత్రంలో చిన్న పొరబాటు జరిగింది. లారీ నెంబర్ ఏ. పి. జడ్ అని ఉంది. అసలు ఏ.పి.జడ్. అనునది ఒక ఆర్. టి. సి. బస్సులకు మాత్రమే పరిమితం. మరి ఈ విషయం ఆ కళాకారులు గుర్తిస్తే చాలా సంతోషం.

కుమారి పోలిసెట్టి రాజా, కాయితాపురం ఉపేందర్, మల్లికార్జున్, భ్రమరాంబ, చెన్నయ్య, అడివప్ప, మానెప్ప [జనగామ]

* * *

కథలలో నిరీక్షణ, విలువైన బహుమతి చాలా బాగున్నాయి. అనుభూతి— అనుబంధం సీరియల్ రసవత్తరంగా సాగుతోంది. ఇందులో భానుమూర్తి పాత్ర చిత్రీకరణ కళ్లలో నీళ్ళు సుడులు త్రిప్పుతున్నాయి.

సినిమా విశేషాలలో గోరింటాకు తర్వాత శోభన్‌బాబు—సుజాత జంటతో శ్రీ రాజ్యలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్‌వారు ఒకచిత్రాన్ని నిర్మిస్తారని వ్రాశారు. కానీ మానవుడు — మహనీయుడు చిత్రంలో ఈ జంట నటించిన విషయం రచయిత గారికి తెలియదా ?

కంటిమహంతి నాగేశ్వరరావు (విజయనగరం)

* * *

మాడిపోయినకూర కథద్వారామనంఅనుకున్నవన్నీ మనం చూచేవన్నీ నిజం కాదు అని నిరూపించే ఈ కథ చాల ఎక్స్‌లెంట్.


ఉసుకపల్లి ఇజ్రాయెల్ [కోరుమిల్లి]

వ ం ట లు

నిజంగా, ఆంధ్రపత్రికకు మరే పత్రికా పోటిరాదు. వేడివేడి పకోడీలా వెరైటీగా ఉండి ముందు ఏది చదవాలో తెలీకుండా ఉంది.

"బంగిణో తార్కారి" చేసి చూడగా బావుంది. ప్రతి వారం మీ పుస్తకంలో వచ్చే వంటకాన్ని చేసి చూడటం మా అక్కయ్యగారికి హాబీ.

కంపల సత్యనారాయణ, డి. మోజిస్ విక్టర్, [మొలగవల్లి ఆలూర్]




ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938 - 1972]
శుక్రవారం : 27-6-'80
రవుద్రినామ సం. నిజ జ్యేష్ఠ శు. చతుర్దశి
సంపుటము 73 : సంచిక 44
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 49-40
ఆరు మాసాల చందా రు. 24-70
విడి ప్రతి వెల 90 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం. విజయవాడ-520 003

విషయానుక్రమణిక

SARASWATHA NIKETANAM VETAPALEM

లోకంపోకడ * ఊరిమెన్



ఫాలాక్షుని డైరీ

కొత్త కారు !

అమెరికా విజ్ఞానం ఓ కొత్తరకం కారును కనిపెట్టిందట. ఈ కారుకు ముందు భాగంలో రెండు వరసల్లో నాలుగు చక్రాలు, వెనుకవామామూలు ప్రకారం రెండు చక్రాలూ వుంటాయట. యీ ప్రక్కవరుసగా మూడు, ఆ ప్రక్క వరుసగా మూడు చక్రాల అమరికవల్ల ఆ కారు తిరుగబడకుండా గంటకు రెండొందలమైళ్ల వేగంతో పోగలదట— ఎందుకబ్బా అంత వేగం !

ఆడదానికి అవమానం !

జపానులో స్త్రీల ఫ్యాషనులపై, వారివస్త్ర అలంకారాలపై, వారి హొయలుపై పురుషులు పబ్లికున ఆశగానీ, కోర్కెగానీ, చాపల్యంగానీ చూపరట. రోడ్డులో ఎంత అసభ్యంగా వస్త్రధారణ చేసుకుని పోతున్నా స్త్రీనయినా చూసి, తిరిగి మళ్లీ చూడడం, వెకిలిగానవ్వడం, ఏవేవో మాటలు అనడం, చిన్నగా యీల వేయడం, కొంత దూరం వెళ్లడం వంటివి చెయ్యరట. రోడ్డు మీద చూసి చూడనట్టు ఎవరిదారినవారు పోతుంటారట. గజ్జలలోకి గౌను తొడుక్కుని భుజాలు, ఎద వీలైనంత వరకూ కనుపించేలా ఉంచుకుని ఓ అమెరికను యువతి చేతిబండిలో పిల్లాడిని తోసుకుంటూ యువకులు తిరిగే బజారులో రెండు రవుండులు తిరిగి, ఏ విధమైన ప్రతిధ్వనీ లేక విసుగెత్తి మర్నాడు టోక్యోవార్తల కాలమ్‌లో తన అందంగానీ, తానుగానీ ఎన్నడూ ఏ దేశంలోనూ ఇంతగా అవమానింప బడలేదని ఓ ముఖ్య ప్రకటనచేసి, చక్కాపోయిందట.

వాసన లేని వెల్లుల్లి !

వెల్లుల్లివాసన గిట్టనివారికది భయంకరమైన వాసనే. గిట్టేవారిక్కూడా ఆ వాసన ఎదటివారినుంచివస్తే చికాకనిపిస్తుంది. ఇలాటి వెల్లుల్లి వాసనే లేకుండా టోక్యోలో ఓ పొలంలో పండిస్తున్నారట— బాగుంది కానీ వెల్లుల్లి వాసన లేనిదే అది వెల్లుల్లని నిరూపించేదెలా ?

ఒప్పుకోకుంటే ముప్పు !

పంజాబుకు చెందిన సంగీత దర్శకుడు మహమ్మద్ సాదిక్ ఇంటికి కొందరు సంగీతప్రియులు వెళ్ళి ఆయన ప్రోగ్రాం ఫలానా రోజున కావాలని కోరారట. ఆ తేదీన వేరేచోట ప్రోగ్రాం వుండటం వల్ల వీలుకాదని సాదిక్ చెప్పారట. దాంతో వారికి కోపంవచ్చి చూస్కోండేం చేస్తామో అని మొన్న 8 వ తేదీన ఆయన ఇంటిమీద ఆయనింట్లో వున్నప్పుడు దాడిచేసి నానా బీభత్సం చేసి, ఆయన్ని చితకబాదారట. తత్ఫలితంగా ఆయనకు రెండుకాళ్లు మోకాళ్లవద్ద విరిగాయట. అంతేగాక ఎడమ చెయ్యి కూడా విరిగిపోయిందట.

దొంగ రాణి సాహసం !

20 ఏళ్ల ఓ దొంగలరాణి పోలీసులను హడలెత్తించి రికార్డులు స్థాపించిన యీమె తనను మోసగించారన్న అనుమానంతో ముగ్గురు ప్రేమికులను నరికి పోగులుపెట్టిందట. ముగ్గుర్ని చంపిన యీ చింతామణి నాలుగో ప్రియునితో చిహాంగ్ కు చెందిన కుర్సీగామ అడవులలోవుండగా పోలీసులు గిరుచుకు పడ్డారట. ఆమె ప్రియుడు పారిపోయాడట. ఆమెమాత్రం పోలీసులకాల్పులలో మరణించిందట.

భిక్షుకుని పెళ్లాడిన విద్యార్థి !

నెల్లూరు మెయిన్ రోడ్డుమీద అరుణ అనే ఓ హరిజన అంధయువతి కూర్చుని పాట పాడుకుంటూ బిక్ష మెత్తుకునేదట ఆమె తీయని కంఠానికి ముగ్ధులైన ప్రేక్షకులలో రాము అనే ఓ విద్యార్థి గమ్మున శ్రోతలందరూ చూపరులవగా ఆమెను వివాహం చేసుకున్నాడట. నీవు వినా నాకు శరణ్వెవ్వరు అనేపాట ఆఖరిసారిగా పాడి ఆమె అతనితో వెళ్లిపోయిందట.

కాపీ పట్టుకుంటే ఆత్మహత్య !

రామదుర్గం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరుగుతున్న ఇంగ్లీషు పరీక్షలలో కాపీ కొడ్తున్న ఆనంద రాజ అనే ఓ విద్యార్థిని పట్టుకోగా, ఆ విద్యార్థికి అవమానం పుట్టి, జీవితం మీద విరక్తి చెంది విషంత్రాగి ఆత్మహత్య చేసుకున్నాడట.

నడకలో, చూపులో రికార్డు !


కోయంబత్తూరుకు చెందిన పార్థసారథి అనే ఓ 28 సంవత్సరాల యువకుడు తిరుపూరులోని ఓ బనీను ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడట. ఆతను 371 గంటల 45 నిముషాలపాటు నిర్విరామంగా నడచి, 30 గంటల 10 నిముషాలు రెప్పపాటు లేకుండా చూపు నిలిపి, యీ రెండింటిలో ప్రపంచ రికార్డు స్థాపించాడట.

అప్పు — అవమానం !

మద్రాసులో ఓ యువతి ఒక చిట్‌ఫండు కంపెనీనుంచి కొంతడబ్బు ఋణంగా తీసుకుని తిరిగి వాయిదాల పద్ధతిలో తీర్చడానికి ఒప్పుకుని, అన్నప్రకారం కట్టలేదట. దాంతో ఆమెను ఆఫండుకు చెందిన ఓముగ్గురు పట్టుకుని బుర్ర మొత్తగా గుండుగా గీయించేశారట. ఆమె లబలబలాడుతూ యీ విషయం దగ్గర్లోవున్న పోలీసులకు ఆమెఫిర్యాదు చేసిందట.

ఉత్పత్తి - ఎగుమతి !

మనదేశం 1979 వ సంవత్సరంలో 96 వేల టన్నుల బరువుకల బిస్కట్లు తయారు చేసిందట. అదే సంవత్సరంలో 37 వేల ఆరొందల టన్నుల పాలపొడి మనదేశం తయారు చేసిందట. దేశం మొత్తంమీద నెస్‌కేఫ్ వంటి ఇన్‌స్టెంట్ కాఫీ పౌడరులు రెండువేల ఒకవంద టన్నులు తయారైనదట. 1977—78వ సంవత్సరంలో భారతదేశం 284 లక్షల రూపాయిల విలువచేసే 5710 టన్నుల మామిడిపళ్ళ రసం ఎగుమతి చేసిందట. అంతేగాక 298 లక్షల విలువచేసే 4725 టన్నుల ఊరగాయలు, 96 లక్షల విలువచేసే 1336 టన్నుల అప్పడాలూ కూడా వివిధ విదేశాలకు ఎగుమతి చేసిందట మనదేశం. ●




CHAITRA-G-120 TEL
త్రివిధచర్యగల ట్రిలో నీలి డిటర్జెంట్ బిళ్ళ
మరే ఇతర పేరెన్నికగన్న డిటర్జెంట్ బిళ్ళలకన్న 25% ధర తక్కువ
అదనంగా నురుగు
అదనంగా శక్తి
అదనంగా పొదుపు
NEW Triple-action
Trilo
BLUE DETERGENT WASHING TABLET
Extra lather* Extra power* Extra economy*
A Godrej Product
గోద్రెజ్
ఉత్పాదన

సీరియల్

జీవితగమ్యం

శ్రీమతి యర్రగుండ్ల వరలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

గోపాలం ఉత్తరం చదివి నిట్టూర్చాడు:

బలరాం కంటి నుండి అగ్ని కురుస్తోంది.

"వర్ణాంతర వివాహాలు చేయమనే పెద్దమనుష్యుల ప్రచార ఫలమిది. ప్రచారం చేసే పెద్దమనుష్యులెంతమంది తమ పిల్లలకు వర్ణాంతర వివాహాలు చేసేరు? వేదికలెక్కి ఉపన్యాసాలిచ్చే బ్రాహ్మణ పెద్దమనుష్యులెంతమంది తమ పిల్లలకు నాన్‌బ్రాహ్మిన్స్ పిల్లలతో వివాహం జరిపించారు? ఎంతమంది నాన్‌బ్రాహ్మిన్స్ పెద్దమనుష్యులు షెడ్యూల్డు కాస్టు, షెడ్యూల్డు ట్రైబు వారితో వియ్యమందేరు చెప్పు? పోనీ తమకు పిల్లలు లేకపోతే తమ బంధు వర్గంలో అట్లాంటి ఆదర్శ వివాహాలు జరిపించారా? ఏమీలేదు. తమ పలుకుబడి కోసం చేసే వట్టి ప్రచారమే అది. ఊర్లో వాళ్ళను కావలిస్తే దీవిస్తారు వీరు. తమ పిల్లలకు మాత్రం సాంప్రదాయ సిద్ధంగా తమ కులాల్లోని పిల్లలకిచ్చి, జాతకాలు, కట్నాలు చూసుకుని మరీ పెండ్లి చేస్తారు. తాము ఆచరించని ఆదర్శాలు ప్రజల బుర్రల మీద రుద్దడానికి మాత్రం సంసిద్ధులే. వీళ్ళకు వంత పాడడానికి, సంత చేయడానికి వార్తా పత్రికలున్నాయిగా! ఇవన్నీ చదివి ఆర్థిక స్తోమత లేని నా కూతుర లాంటి వాళ్ళు భ్రష్టులవుతున్నారు— ఆర్థిక స్తోమతుంటే గాని, పెద్ద పెద్ద చదువులుంటే గాని, కనీసం ఇద్దరూ మంచి ఉద్యోగాలు చేసుకుంటే గాని ఈ వర్ణాంతర వివాహాలు రాణించవు. మనకేముందని ఈ ప్రేమలు."

"ఊరుకో అన్నయ్యా - ఆవేశపడకు. లక్ష్మి యిప్పుడెక్కడుంది - ఏమైనా తెలిసిందా?"

"చిన్నాన్నా! నేను బస్సుస్టాండులో కనుక్కుంటే లక్ష్మి చీపురుపల్లి వెళ్ళే బస్సులో మధ్యాహ్నం మూడుగంటల సమయంలో కూర్చుని ఉన్నట్టు తెల్సింది. చీపురుపల్లి స్టేషనుకువెళ్ళి కనుక్కున్నాను. రెండు టిక్కెట్లు మాత్రం విజయవాడకు అమ్ముడయ్యాయని మిగతా టిక్కెట్లన్నీ విశాఖపట్నం లోపు స్టేషన్లకేనని తెల్సింది. అంటే వాళ్ళిద్దరు సాయంత్రం జనతా ఎక్స్‌ప్రెస్సులో విజయవాడ వెళుంటారు."

"నన్ను విజయవాడ వెళ్ళి లక్ష్మిని తీసుకుని రమ్మంటావా?"

"ఆ భ్రష్టురాల్ని ఈ గడప మరి త్రొక్కనీయను."

"మీరూరుకోండి — నాడు బాబా! ఆయన మాటలు పట్టించుకోకు. ఆయన కోపంలో ఏమేమో అనేస్తున్నారు. నిన్న ప్రొద్దుట యెదురింటి కన్నునాయుడొచ్చి మమ్మల్ని తెగ తిట్టిపోసేడు. మా అమ్మాయే తన కులుకులతో వాళ్ళ వాడ్ని వలలో వేసుకుందిట. వాడు చాల ఆస్తిపరుడు గనుక ఆ డబ్బుకు ఆశపడి మేమే మా పిల్లని అమాయకుడైన వాడి కొడుకును లేవదీసుకు పోయేటట్లు చేసేముట - అని ఏమేమో నోటికొచ్చినట్లు వాగేడు. అతని సుపుత్రుడు రామునాయుడు, తండ్రి ఇనప్పెట్టెలో నుండి మూడువేలు తీసుకుని పరారయ్యేడుట. ఇలా మా గుట్టు రట్టయింది. ఈ ఊరంతా ఇప్పుడీ విషయాన్ని చాల ఆనందంగా చర్చించుకుంటున్నారు. గోపాలం, నువ్వేలాగైనా విజయవాడ ఒకసారి వెళ్ళి అది ఏ హోటల్లో ఉందో పట్టుకుని తీసుకురావాలి. ఇంకా అది మరింత భ్రష్టురాలు కాకుండా చూడాలి. వస్తువు కాదు పారేసుకుందుకు - కన్న కూతురు తెలిసో తెలియకో యేదో పొరబాటు చేసింది. దాన్ని మనం సరిదిద్దాలి."

"సరే వదినా! నేను ఈ రాత్రే మా యింటికి పోయి, రేపు ఆఫీసు వ్యవహారం చూసుకుని రేపే విజయవాడకు బయలుదేరుతాను. అన్నయ్యా! నువ్వు అనవసరంగా బాధపడకు."

ఆ మరునాటి రాత్రి జనతా బండిలో బయలుదేరి విజయవాడకు వెళ్ళేడు గోపాలం. ప్రొద్దున్న కాఫీ, ఫలహారం అయ్యేక ఓ అనుభవజ్ఞుడైన రిక్షావాడి రిక్షాలో అంత హైక్లాసు హోటల్సు కాక, అలా అని అంత లోక్లాసు లాడ్జిలూ కాక, కాస్త మర్యాదైన హోటల్సుకి, లాడ్జిలకు వెళ్ళి వాకబు చేసాడు. అలా ఓ పది హోటల్సు తిరిగేక ఓ హోటల్లో దొరికింది లక్ష్మి.

గోపాలం కర్టెను తొలగించి గదిలోకి వెళ్ళేసరికి, టేబిలు దగ్గర కూర్చుని లక్ష్మి, రామునాయుడు కాఫీ త్రాగుతున్నారు. చిన్నాన్నని చూసి గాభరా పడిపోయి లేచి నుంచుంది లక్ష్మి. రామునాయుడు మొదట తల వంచుకున్నా తరువాత, ధైర్యం కూడదీసుకుని "ఎవరండీ మీరు?" అని, తెల్సినా అడిగాడు.

"నేను ఆ అమ్మాయి పిన తండ్రిని."

"నమస్తే — అలా కూర్చోండి."

గోపాలం కూర్చున్నాడు. లక్ష్మిని నిదానించి చూసాడు. లక్ష్మి తలవంచుకు నుంచుంది.

"నేను ఆ అమ్మాయితో కాస్త మాట్లాడాలి - నువ్వు పది నిముషాలు క్రిందహాల్లో వుంటావా?"

"అలా వీలు పడదండి. ఏం మాట్లాడతారో ఇక్కడే మాట్లాడండి. నా ముందరే!"

"అలాగయితే నేను పోలీసులను తీసుకొచ్చి మాట్లాడవలసి వస్తుంది."

జరిగిన కథ 2 విమలమ్మ భర్త గోపాలం బ్యాంకులో చీఫ్ అకౌంటెంటుగా పని చేస్తుంటాడు. వీరి పిల్లలు భాస్కర్, కోమలి. గోపాలం బావ రాఘవరావు విలాస పురుషుడు. ఉద్యోగంలో చేరిన దగ్గర్నుండి గోపాలం కూడబెట్టిన డబ్బును, వ్యాపారంలో నష్టమొచ్చిందనే నెపంతో రాఘవరావు నోటు వ్రాసి తీసుకుంటాడు. గోపాలం అన్న బలరాం కూతురు లక్ష్మి రామునాయుడిని ప్రేమిస్తుంది. అతనితో 'లేచి'పోతూ ఉత్తరం వ్రాసి పెట్టి పోతుంది.

"ఏం– యెందుకని? మేమేం నేరం చెయ్యలేదే."

"మెజారిటీ తీరని పిల్లను, తల్లి దండ్రుల సంరక్షణ నుండి లేవదీసుకు వచ్చి నందుకు."

"అంతా తప్పు! లక్ష్మికి పద్దెనిమిది సంవత్సరాలు నిండినాయి. నాకు ఇరవై మూడు సంవత్సరాల వయస్సుంది. అయ్యా! మేమన్నీ జాగ్రత్తలూ తీసుకున్నాం. లక్ష్మి! నువ్వు తెచ్చిన ఎస్. ఎస్. ఎల్. సి. పుస్తకంలోని మొదటి పేజీలోని జన్మ తారీఖు నాన్నగారికి చూపించు. పైగా నిన్ననే మా పెండ్లి రిజిస్ట్రారాఫీసులో పెద్దల సమ క్షంలో ఘనంగా జరిగింది. వర్ణాంతర వివాహం చేసుకున్నందుకు పెద్దలు మమ్మ మెచ్చుకున్నారు. గవర్నమెంటు మాకు బహుమతి కూడా త్వరలో ఇస్తుందట. లక్ష్మి ఆ సర్టిఫికెట్స్ చూపించు."

లక్ష్మి మరబొమ్మకు మల్లే కదలి కొత్త సూటుకేసులోని న్యాయాలు ఫైనల్ సర్టిఫికేట్లు, రిజిస్ట్రారిచ్చిన పెండ్లి సర్టి ఫికేట్సు ఇచ్చింది. గోపాలం చూసి నిట్టూ ర్చేడు. వింత అణచుకుందామన్నా ఆవేదన ఆగలేదు.

"ఊరి పెద్దల కేమయ్యా, తమ పిల్లలు కానప్పుడు ఊర్లో పెళ్ళిళ్ళకు ఎన్నయినా అక్షింతలు వేయగలరు. తరువాత మీ జీవి తాలు ఎలా నడిచేది, వాళ్ళు చూస్తారా ఏం? మీ రిద్దరూ అభం శుభం తెలియనివాళ్ళు. మీ బాగోగులు మీ తల్లిదండ్రులకన్నా మీ కెక్కువ తెలియవు. చూడబ్బాయ్! ఆపిల్లకు పాతికేళ్ళు వచ్చి, నీకో ముప్పయ్యేళ్ళు వచ్చి ఇద్దరూ ఉద్యోగం చేసుకుంటుంటే, మీకు విచక్షణా జ్ఞానం ఉంటుంది గనుక, మీరు కులాంతర వివాహాలేకాదు మతాంతర వివాహాలు చేసుకున్నా ఎవ్వరూ కాదనరు. కాని, మీరింకా చిన్నవాళ్ళు. ఇద్దరూ తల్లి దండ్రుల చాటునున్న వాళ్ళు. పైగా ఇద్దరికి ఏ ఉద్యోగము లేదాయె అట్లాంటప్పుడు తొందరపడి ఈ వివాహం చేసుకోడంవల్ల ఏం ప్రయోజనం చెప్పు? నువ్వు తెచ్చిన డబ్బు అయిపోయిన తరువాత ఏం చేద్దా మనుకుంటున్నావు?"

"ఈలోగా నాకు ఉద్యోగము దొరుకు తుంది లెండి. మా బాధేదో మేము చూసుకోగలం. పెద్దల జోక్యం లేకపోతే ప్రేమ వివాహాలు ఎంతో హాయిగా జరుగు తాయి."

"సరే– లక్ష్మి ఇప్పటికైనా మించి పోయిందిలేదు మీ నాన్న ఈ మధ్యనే జబ్బునుండి తేరుకునేసరికి మళ్ళీ నువ్వు ముంచేసావు. ఇప్పుడు మీ నాన్న మళ్ళీ మంచమెక్కాడు. మీ అమ్మ నిన్నటల్నుంచి ఏకధారగా ఏడుస్తున్నది నీ తమ్ముళ్ళు చెల్లెలు నీ గురించి బెంగపెట్టుకున్నారు. నా వెంట వచ్చేయమ్మా, నేను ఇంటికి తీసుకుని వెళ్తా. నిన్నెవరూ ఏమీ అనకుండా నేను చూసుకుంటా."


"చిన్నాన్నా! నన్ను క్షమించు. నేను, రాము గాఢంగా ప్రేమించుకున్నాం. అతడ్ని వదిలి నేను రాలేను. జీవితం ఏమైనా నాకు ఫరవాలేదు. ఆ నాడు కాకపోయినా, మరో నాడు నాకు మీరు చేసిన వివాహమైన తరువాత




తాజా వార్తలకు, ప్రత్యేక శీర్షికలకు, వైవిధ్యంగల వ్యాసాలకు

ఆంధ్రపత్రిక దినపత్రిక చదవండి.

పురుషులందు
పుణ్యపురుషులు వేరయా



తెల్లవన్నీ పాలవవు - నల్లగా వుండడానికి సాధ్యంలేదు. రంగునుబట్టి పాలస్వఛ్ఛతను నిర్ణయించలేము. 'మెజస్టిక్'లాగే వుంటే అన్నిరకాల మిల్క్ బాయిలర్స్ ఒకేలా వుండవు. ఒక్క మెజస్టిక్ మిల్క్ బాయిలర్స్ విశుద్ధమైన అల్యూమినియం అల్లాయితో డీప్‌డ్రాయింగ్ విధానంతో తయారైనాయి. అందుచేతే మెజస్టిక్ మిల్క్ బాయిలర్స్ విశిష్టతకు ISI గుర్తును కలిగివుంటాయి. మీరు మెజస్టిక్ బాయిలర్ అభిలషించారంటే విజ్ఞానవంతమైన విషయం అన్నమాట.



మెజస్టిక్®

మిల్క్ బాయిలర్

దీర్ఘకాలపుమన్నిక-ఉత్తమసేవ

DS/103/80/

జీవితగమ్యం

ళ్ళుదాటి అత్తవారింటికి పోవల్సిందే కదా- ఇప్పుడు అలాగే అత్తవారింటికి పోయే ననుకోండి. ఈనాటి దానికి ఇంటిల్లిపాది యేడవడం యెందుకు? నేనామధ్య ఓ రచయిత్రి నవల చదివాను. అందులో ప్రేమ వివాహంలోని మాధుర్యం యెంతో చక్కగా చిత్రించింది."

"బాగుంది. నీకిన్ని ఊహలున్నాయన్న మాట. హాయిగా కాపురం చేసుకుంటూ, ఇతరులకు మాత్రం ఆదర్శప్రాయంగా ఇటువంటి కాపురాలు వెలగబెట్టమని చెప్పేవాడు లేకపోలేదు. ఒకరు చెప్పేరని కాదు, వివేకం నీకుండాలి. పోనీ రంగనాయకమ్మగారి బలిపీఠం చదివేవుకదా; అందులోవి నీవి తెలుసుకుంటే నీ బ్రతుకు హాయిగానే పోగలదేమో. సరే- నే వస్తా."

గోపాలం ఆ సాయంత్రం జనతా ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి, మీదుగా రాజాం వచ్చి బలరాంకు జరిగినదంతా చెప్పి, లక్ష్మిని దాని బ్రతుకు దాన్ని బ్రతుకనివ్వమని, ఇప్పుడన్నా ఏమి చేసినా ప్రయోజనం లేదని అవసరం వచ్చినప్పుడు మాత్రం లక్ష్మిపై కోపగించుకోకుండా సానుభూతితో వ్యవహరించమని సలహా ఇచ్చి వచ్చేసేడు తన ఊరుకి.

7

జీవితం నాలు చిత్రమైంది. ఈ జీవిత నాటకంలో ఎప్పుడు ఏ రంగంలో ఏం జరుగుతుందో సృష్టికర్తయైన ఆ విధాతకే తెలియాలి. మానవులు యెన్నో ఆలోచనలు చేస్తారు, యెన్నో పథకాలు తయారు చేస్తారు. కొన్ని సఫలమౌతాయి, కొన్ని అసలు జరగనే జరగవు. భవిష్యత్తు యెలా వుంటుందో ఎవ్వరికీ తెలియదు. తెల్లవారుతూనే కుతూహలంతో జాతకాలు చూపెట్టుకుంటారు, చేతులు చదివించుకుంటారు. నాలుగు డబ్బులు పుచ్చుకుని, విని సంతోషించే కలుగజేసే నాలుగు మాటలు చెప్పి తప్పుకుంటారు, భవిష్యత్తు చదివే ఉద్యోగులు. నిజానికి యేమి జరగనున్నదో ఎవ్వరికీ తెలియదు.

ఏనిమిది నెలలు కాల ప్రవాహంలో కొట్టుకుపోయేయి. ఆనాడు బుధవారం, ఆషాఢమాసం. గోపాలం జన్మదినం. భార్య

విమలమ్మ కోరిక పైన ఆఫీసుకు శలవు తీసుకున్నాడు. అందరు కొత్త బట్టలు కట్టుకున్నారు. విమలమ్మ చంద్రకాంతలు, చిట్టి బూర్లు, పులిహోర విందుకు చేసింది. ముచ్చటగ గోపాలంకు చెరో ప్రక్క కోమలి, భాస్కర్‌లు కూర్చున్నారు. ఎదురుగా విమలమ్మ కూర్చుంది - సరదాగా కబుర్లు చెప్పుకుంటూ భోజనం చేసారు. గోపాలంకు ఆనాడు నిజంగా వసంతాలు గడిచేయి. మధ్యాహ్నం ఓ గంటసేపు పడుకున్నాడు. వాతావరణం చల్లగా ఉంది. పగలు పది గంటలు లగాయతు సన్నటి వాన పడుతోంది. సాయంత్రం నాలుగయేసరికి వాన వెలసి పోయింది. సాయంత్రం అయిదున్నరకి ఆఫీసు నుండి గోపాలం స్నేహితులు, తోటి ఉద్యోగులు సత్యారావు, రామమూర్తి వచ్చేరు. వాళ్ళకు విమల ఫలహారం పెట్టి, కాఫీ ఇచ్చింది. స్నేహితులు వత్తి ఫలహారంతో సరిపెడితే కాదని సినిమా ప్రోగ్రాం వేసారు. నవ్వుతూ సరేనన్నాడు గోపాలం.

ముగ్గురు స్నేహితులూ సినిమాకు వెళ్ళేరు. సరదాగా గడిచింది. తొమ్మిది గంటల ముప్పై నిముషాలకు సినిమా విడిచి పెట్టారు. ఒక రిక్షాలో గోపాలం, వెనుక రిక్షాలో సత్యారావు, రామమూర్తి కూర్చున్నారు. కోట మలుపు తిరగగానే వీధి వాలుగా ఉంది. రిక్షాలు జోరుగా పోతున్నాయి. ఆ వీధి చివర పెద్ద మలుపుంది. రిక్షాలు ఆ మలుపు చేరేసరికి ఎదురుగ జోరుగా వస్తున్న లారీ మొదటి రిక్షాని గుద్దేసింది. వెనుక నున్న రిక్షావాడు చటుక్కున ప్రక్కసందులోకి తిప్పేసాడు. అలా రెండో రిక్షావాడు తప్పుకోగల్గాడు. మొదటి రిక్షా తునాతునకలైంది. ఆ రిక్షావాడు మాంసపు ముద్దలా రోడ్డుమీద పడున్నాడు. గోపాలం పోయి గోడకు గుద్దుకుని ఎముకలు విరిగి, తలకు బలమైన గాయాలు తగిలి స్పృహ తప్పి రోడ్డుకు ఓ వారగా పడిపోయాడు. అంతా క్షణంలో జరిగిపోయింది.

ఎలా జరిగింది, ఎందుకు జరిగింది అన్నది అంతుపట్టని విషయమైపోయింది. రామమూర్తి, సత్యారావు మెదళ్ళు దిమ్మెక్కిపోగా విశ్లేషించలేకపోయారు. తరువాత హృదయం రైలింజనులా పరుగెడుతుంటే, వచ్చి గోపాలాన్ని చూసి సగం స్పృహ కోల్పోయిన వాళయ్యేరు. ఇంతలో ఆ దిశ ఓ కారు వచ్చింది. ఆ కారు ఆ ఊరి ఆసామిదే. అతడు కారు దిగి గోపాలాన్ని చూసి పోల్చుకుని రామమూర్తి, సత్యారావుల సహాయంతో కార్లో వేసి ఆసుపత్రి వైపు వేగంగా కారును పోనిచ్చేడు. రిక్షావాడు చచ్చిపోయేడని చూచే వాళ్ళకు ఇట్టే తెల్సిపోతూంది. లారీ డ్రైవరు లారీని వదిలేసి ఎక్కడికో పారిపోయాడు. ఆ ప్రదేశమంతా రక్తంతో తడిసిపోయింది. జనమంతా బాగా చేరేసరికి పోలీసులు వచ్చేరు. ఆ ప్రదేశమంతా గగ్గోలెత్తిపోయింది.

గోపాలాన్ని తుది ఊపిరితో గవర్నమెంటు హాస్పిటల్లో చేర్చారు. రాత్రి డ్యూటీలో ఉన్న డాక్టరు పరిస్థితి చాలా క్లిష్టంగా ఉందని, వెంటనే సర్జనుకి కబురంపాడు. సర్జను వచ్చేసరికి ఇరవై నిముషాలు గడిచాయి. గోపాలాన్ని ఆపరేషన్ థియేటరులోకి తీసుకుని వెళ్ళి ముందు రక్తస్రావాన్ని కట్టించేరు. గాయాలన్నిటికీ కుట్లు వేసారు. తలకు కట్లు కట్టేరు. విరిగిన ఎముకలను చేర్చి కట్లు కట్టారు. ఇవన్నీ అయేసరికి నాలుగు గంటల కాలం పట్టింది.


రాత్రి విమలమ్మ, పిల్లలు బెంగ పెట్టుకోకుండ ఉండడానికని రామమూర్తి తను హాస్పిటల్లో ఉండి సత్యారావుని పంపాడు. అప్పటికి రాత్రి పదకొండు గంటలవొచ్చింది. సత్యారావు గోపాలం యింటికి వెళ్ళేడు. వస్తున్న దుఃఖాన్ని కష్టంమీద మింగి, విమలమ్మ తలుపు తియ్యగానే మెల్లగా హాలలోకి వెళ్ళాడు. విమలమ్మ మనస్సు ఏదో భయాన్ని శంకిస్తుండగా అతడ్ని ఆనసరించింది. రెండు నిముషాలు సత్యారావు మాట్లాడలేకపోయాడు. విమలమ్మ మరి ఉండబట్టలేక పోయింది.

"ఏమండీ— ఏం జరిగింది? మీ స్నేహితులేరి ?"

"మీరేం గాభరా పడకండి— అదే చెప్పడానికి వచ్చాను. మేం ముగ్గురం సినిమా నుండి వస్తుంటే, మా ముందర పోతున్న ఒక ఆసామిని లారీ గుద్దేసింది. చచ్చిపోలేదు గాని బలమైన గాయాలు తగిలాయి. మేం చూద్దుము కదా, అతడు మా ఆఫీసులో పనిచేసే గుమాస్తాయే. అందుకే గోపాలంగారు, రామమూర్తి అతడ్ని తీసుకుని ఆసుపత్రికి వెళ్ళారు. మీరు, మా వాళ్ళు ఆందోళన చెందకుండా ఉండేందుకు ఈ వార్త చెప్పిరమ్మని నన్ను పంపారు. మేమంతా తిరిగి వచ్చేసరికి తెల్లవారిపోవచ్చు. మీరు మరేం భయపడకుండా ఉండండి. తలుపేసుకోండి— నేను మళ్ళీ తొందరగా హాస్పిటల్‌కి పోవాలి" అని చెప్పి వీధిలోకి వచ్చేసరికి సత్యారావు కంటి వెంట నీళ్ళు జలజలా రాలాయి.

తరువాత సత్యారావు తనింటికి వెళ్ళి తన భార్యకూను, రామమూర్తింటికి వెళ్ళి అతడి భార్యతోను విమలమ్మతో చెప్పినట్లే చెప్పి హాస్పిటల్‌కి వచ్చేసాడు.

రామమూర్తి బయట వరండాలో



జీవితగమ్యం

బెంచిపై కూర్చుని యాంత్రికంగా సిగరెట్టుపై సిగరెట్టు కాల్చేస్తున్నాడు. రావు వచ్చేసరికి ఇంకా గోపాలం ఆపరేషన్ థియేటరులోనే ఉన్నాడు. చేసేదేమిలేక, ఆలోచనలు తెగక భయానకమైన పరిణామాన్ని ఊహించుకోలేక నిర్వీణ్ణులై అలా కూర్చుండిపోయారు ఇద్దరూ.

విమలమ్మకు ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు. మనస్సులో ఏదో భయం, చుట్టూ ఏదో చీకటి భరించలేక దీపం వేసింది. పిల్లలు నిద్రలో ఏదో కలవరిస్తున్నారు. గోపాలం జన్మదినంనాడే ఈ యాక్సిడెంటు జరగడమేమిటి? అతడు అనువ్రతికి ఆ పేషంటును తీసుకుని వెళ్ళడమేమిటి—అదేదో అపశకునంగా విమలమ్మకు తోచింది. మూడవ జాములో నిద్రవచ్చి దీపం ఆర్పి పడుకుంది. అంతవరకు గోపాలం కోసం చూసి, చూసి తెల్లవారిం తరువాత అతడు రాలేదని నిర్ధారణ చేసుకుని పడుకుంది. విమలమ్మకు ఓ కల వచ్చింది.

కలలో విమలమ్మ, గోపాలం యెక్కడనో కొండమీదున్న గుడికి చేరుదామని యెక్కుతున్నారు. మొదట ఆనందంగా నవ్వుతూ చేతులు పట్టుకుని ఊపుకుంటూ యెక్కుతున్నారు కొండ రెండొంతుల దూరం చేరేసరికి కొండమీదున్నగుడి కానవస్తూంది. కాని కొండ అక్కడ నుండి నిటారుగ నుంది. ఎక్కడం కష్టంగానే ఉంది. ఆ దేముడెవరో తెలియదు. ఆ దేముడి దర్శనం చేసుకుంటే ఇహపరలోకాల సౌఖ్యాలన్నీ పొందవచ్చని ఆ కొండ దిగువనున్న ఓ సాధువు చెప్పాడు. భార్యను 'జాగ్రత్త' అని హెచ్చరిస్తూనే ముందుకు అడుగు వేసేడు గోపాలం. అంతే! కాలుజారి దొర్లిపోవడం మొదలెట్టేడు. చెయ్యిపట్టుకుని ఉన్నదేమో విమలమ్మ కూడా భర్తతో దొర్లిపోవడం జరిగింది. ఆఖరికి ఇద్దరూ కొండదిగువకుచేరారు. గోపాలం రక్తపు మడుగులో పడున్నాడు. తనకు ఒంటినిండ గాయాలున్నాయి గాని లేచి నిలబడగల్గింది. ఇంతలో ఆ అడవి లోంచి ఓ పెద్దపులి వచ్చి కొండ దిగువన కూర్చున్న పిల్లలిద్దరిలో చిన్నపిల్ల కోమలిని నోటకరచుకుని అడవిలోకి పోయింది. భయంతో వణకిపోతూ విమలమ్మ కెవ్వుమని కేకవేసింది.

ఆ కేకకి ప్రక్కన పడుకున్న పిల్లలిద్దరు లేచి భయపడి పోయి — "అమ్మా! ఏడవకే, ఏమయిందే?" అని విమలమ్మను లేపారు. విమలమ్మకు అప్పుడే తెలివి వచ్చింది గాని, ఆ పీడకల యింకా ఆమెను తరుముతూంది. కండ్లు విప్పి చూచేసరికి తూర్పున వెలుగురేఖలు విచ్చుకుంటున్నాయి. విమలమ్మ గుండెలు విపరీతంగా కొట్టుకుంటున్నాయ్, కోమలి బిక్కమొఖం వేసింది.


"లేదమ్మా — ఏదో పీడకల వచ్చింది. పిల్లలూ లేచిపోండి, తెల్లవారింది"అని తను లేచి పెరటివైపు వెళ్ళింది.


హాస్పిటల్ వరండాలో అలా బెంచి మీద రామమూర్తి, సత్యారావు కూర్చున్నారు. తెల్లవార నాలుగు గంటలకు గోపాలాన్ని ఆపరేషను థియేటరులోంచి వార్డులోకి తెచ్చేరు. అప్పుడు ఇంటికి వెళ్ళిపోతూ సర్జను—"రెండు, మూడు చోట్ల ఎముకలు విరిగేయి. వాటివల్ల ప్రమాదం లేదు గాని తల మీద బొమిక రెండుచోట్ల పగిలింది. మెదడుకు పెద్ద దెబ్బే తగిలింది. ఈ గాయాలే ప్రమాదకరం. స్పృహ రావడానికి చాలసేపు పడుతుంది. నేను తొమ్మిది గంటలకు వస్తాను. అప్పటికి కొంత పరిస్థితి తెలుస్తుంది. అప్పటికి గాని అతడు బ్రతికేది లేనిది చెప్పలేం" అన్నారు.

రామమూర్తి, సత్యారావు ఒక్కసారి నీరుకారిపోయారు. ఎంత ఘోరం జరిగిపోయింది! వాళ్ళకు పూర్తిగా నిస్సత్తువ వచ్చేసింది. మెదడు మొద్దుబారి పోయింది. కాళీడ్చుకుంటూ వార్డులోకివెళ్ళి చూసారు. గోపాలంకు ఒంటినిండా కట్లే. కుడిచేతి మీద, ముఖంమీద మాత్రం కట్లు లేవు. మిగతా భాగాలన్నీ తెల్లని కట్లతో కప్పబడి ఉన్నాయి. తలంతా సాగా చుట్టినట్లు కట్లే. ఆ ఆకారం భయం గొల్పుతూంది. ముక్కుకు ఆక్సిజను ట్యూబు తగిలించుంది. మూర్తి రావు మరి దుఃఖాన్ని ఆపుకోలేక పోయారు. ఇద్దరూ జాలిగా గోపాలం కుడిచేతిని తాకేరు. పది నిముషాల తరువాత నర్సు హెచ్చరించగా వార్డు వదలి బయటకు వచ్చారు. దగ్గరలో ఉన్న ఓ లాడ్జికి వెళ్ళి, అక్కడ కాలకృత్యాలు చేసి, ఇంత టిఫిను, కాపీ తీసుకుని మళ్ళా ఏడు గంటలయేసరికి హాస్పిటల్‌కి వచ్చారు.

సరిగ్గా తొమ్మిది గంటల ముప్ఫయి నిముషాలకు వార్డులోకి పెద్ద డాక్టరు వచ్చాడు. అసరికే ప్రొద్దున్న డ్యూటీ డాక్టరు వచ్చి పేషంటుని చూస్తున్నాడు. పెద్ద డాక్టరు వెనకాల రావు, మూర్తి కూడా వార్డులోకి వెళ్ళారు. పెద్ద డాక్టరు గోపాలాన్ని పరీక్షించాడు. ఇద్దరు డాక్టర్లూ పది హేను నిముషాలు ఆ కేసు గురించి చర్చించారు. ఆఖరికి పెద్ద డాక్టరు రావు, మూర్తుల వైపు తిరిగి చెప్పేడు—"సారీ! మేము చాలా ప్రయత్నించాము. మెదడు బాగా దెబ్బతింది. స్పృహ రాకపోవచ్చు. ఆక్సిజను పెట్టినప్పటికీ ఊపిరి బాగా తీసుకోలేక పోతున్నాడు. క్రమేపీ ఆ

(42 వ పేజీ చూడండి)






పెన్సిళ్ళన్నీ ఆకారానికి సమానమే
కాని ఈ రకం మట్టుకు దీర్ఘకాలం వ్రాస్తాయి.

నటరాజ్ పెన్సిళ్ళు

గ్యారంటీ : చెక్కుతున్నప్పుడు విరగదు.
ఎందుకంటే, దీని "బాండెడ్ లెడ్", మిగిలిన వాటి కంటె ధాటీగా పని చేస్తుంది. మరి పెన్సిల్ ఎంత తక్కువ విరిగితే అంత ఎక్కువ కాలం మన్నుతుందన్న విషయం మీకు తెలుసుకదూ !



గ్యారంటీ: అతి మృదువుగా, అతినల్లగా వ్రాస్తుంది.
ఎందుకంటె, నటరాజ్ అసమానమైన లెడ్ ఫార్ములా కలిగివుంది. మైక్రొనైజ్‌డ్ గ్రాఫైట్ మరియు క్లేల మిశ్రమము.
ఇంకా, అతి ప్రత్యేకమైన శ్రేణిలో అప్సరా పెన్సిళ్ళు ! రాయుటకు, రంగులు వేయుటకు, డ్రాయింగుకు మరియు గ్లాస్ మార్కింగ్ ల కొరకు.

నటరాజ్ దీర్ఘజీవంగల పెన్సిళ్ళు

హిందుస్థాన్ పెన్సిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, 79 పాల్టన్ రోడ్, బొంబాయి 400 001.

OBM/4080/TL

వారఫలం

27-6-1980 శుక్రవారం మొదలు
3-7-1980 గురువారం వరకు

మేషం :— ఆర్థికంగా మీకు విజయవంతమైన వారం. విలువగల వస్తువుల క్రయవిక్రయాదులకు అనుకూల వారం. యంత్ర సంబంధమయిన వ్యాపారంలో ఉత్తమ ఫలం అందుకోగలరు. పాత బాకీలంటే వసూలయ్యే వారం. ద్రవ్యాదాయం చెప్పదగిన వారం. స్త్రీలకు:— ఆలోచనలు ఫలవంతమయ్యే వారం. కళారంగంలో ప్రగతి సాధింప అనుకూలమయిన వారం.

వృషభం :— ప్రయాణం చేయవలసి వస్తుంది. అది వ్యాపారమూలమయినదైనా, ఉద్యోగ సంబంధమైనా, శుభకార్య నిమిత్తమయినా లాభదాయకమే. కొందరి పట్ల వాహన ప్రమాదమో, అనారోగ్యత మూలంగా ప్రయాసగాని చెప్పదగిన వారం. భూములు, తోటలు, దొడ్ల మూలంగా లాభించగల వారం. ఆత్మీయులతో ఘర్షణ రాకుండా చూచుకోండి. స్త్రీలకు: గృహ కార్యభారం అధికం కావటం, విలువగల వస్తు సేకరణకు అనుకూల వారం.

మిథునం :— అనేక విషయాలలో మీకు జయమున్నది. రావలసిన బాకీలు వసూలు కాగలవు. వివాదంతో చాలాకాలంగా మీకు దూరమయిన మిత్రులు మరల కలియటం సంభవం. కొందరకు, ఈ వారం దూర దేశానికి ప్రయాణించటంకూడా సంభవం. స్త్రీలకు: ఆర్థిక లాభం గల వారం. కొందరు ఉద్యోగంలో ప్రమోషన్ ఆశించవచ్చు.

కర్కాటకం:—పత్రికా ప్రకటనకర్తలకు విజయవంతమయిన వారం. వైద్యులకు, రాజకీయ నాయకులకు ఉత్తమ ఫల ప్రాప్తికి అనువైన వారం. గాయకులకు, రచయితలకు, కథకులకు, చిత్రరంగంలో అనుభవం గల వారికి ఉత్తమ ఫలితముండగలదు. చాలామందికి బంధువుల ఇంటికి తప్పనిసరిగా ప్రయాణం చేయటం సంభవం. విలువగల వస్తు సేకరణకు అనుకూలమయిన వారం. స్త్రీలకు:— ముఖ్యంగా నగలు కాని, వస్త్ర సేకరణగాని కొనే అవకాశమున్నది.

సింహం :— మిత్రులాకు వస్తువులు పోయే అవకాశమున్నది. జాగ్రత్త. ప్రయాణం చేయవలసి వస్తుంది. అందుమూలాన ఇబ్బంది కూడా సంభవం కావచ్చు. బారీ-వ్యాపారం చేసే వారికి గాని చేయదలచుకున్నవారికి గాని అనుకూల వారం. స్త్రీలకు : మాటల మంచితనంలో, ఉద్యోగ వృత్తులలో అనుకూల మార్పు లుండగలవు.

కన్య :— ఇది విజయవంతమయిన వారం. ఉద్యోగంలో చాలామందికి అవకాశాలు లభించగలవు. ఆరోగ్యం లోపం రాదు. డబ్బును గూర్చిన ఒత్తిడి అధికం. అందుకుతోడు, అధిక వ్యయం భరించవలసి వస్తుంది. స్త్రీలకు : క్రయవిక్రయాదులలో లాభమున్నది. ఉద్యోగం బాగుంటుంది. చాలామందికి సభా గౌరవం లభిస్తుంది.

తుల :— మీ రాశికి ఇది అత్యుత్తమమైన వారం. కొన్ని ముఖ్య గ్రహాలచలనం మీకు యోగదాయకం. వ్యాపారానుకూలత, వృత్తిలో ప్రగతి చెప్పదగిన వారం. బంధువర్గీయుల తాకిడి అధికం, తద్వారా వ్యయంకూడా సంభవమే. ఉద్యోగంలో మీకు అనుకూలంగా కొన్ని మార్పులు సంభవింపనున్నవి. స్త్రీలకు: లాభం, కార్య విజయం, శుభకార్యానుకూలత గల వారం.

వృశ్చికం — తోటల మూలంగా, భూముల మూలాన మీకు ధన ప్రాప్తి గలదు. వివాదగ్రస్తమయిన విషయాలలో, మీకు అనుకూలముగా కోర్టు తీర్పు సంభవం. క్రయవిక్రయాలలో అనుకూలత గలదు. ఉద్యోగంలో చాలామంది ప్రమోషన్ ఆశించదగిన వారం. స్త్రీలకు : ప్రయాణానుకూలత, శుభకార్యానుకూలత, ఉద్యోగంలో ప్రగతి, మనః శాంతులకు నిలయమైన వారం.


ధనుస్సు : కళాకారులకు అధిక లాభం, అనుకూలత గల వారం. చిత్రరంగంలో, నాటకాలలో పరిచయమున్న వారికి, గాయకులకు ఉత్సాహకాలం. వ్యాపారంగాని, మీ ఉద్యోగ వృత్తులు గాని బాగా అనుకూలప్రదం కాగల వారం. మీకన్నా పెద్దవారికిగాని, దాయాదులకుగాని, పిల్లలకుగాని అనారోగ్యత కనిపిస్తుంది. స్త్రీలకు: ఇప్పుడంటూ మేలైన వారం.

మకరం :— ఇంకా ఆరోగ్య లోపమున్నది. అధికోష్ణత వలనగాని, అతిశీతల వల్ల గాని, అనానుకూలత ప్రాప్తిస్తుంది. చాలామంది అందం కోసం, ఆనందం కోసం, ధనం వ్యయం చేయగలరు. వ్యాపారం రీత్యా అనేక విషయాలు తెలిసికోగలరు. పత్రికా వ్యాసంగం, రచనా వ్యాసంగం గల వారికి ఆదాయముంటుంది. స్త్రీలకు : సర్వోత్తమమయిన వారం. ద్రవ్యాదాయమున్నది.

కుంభం :— మీ వ్యాపారం బాగా వృద్ధించగలదు. మీ ఉద్యోగములో అధికారులు మెప్పులు పొందగలరు. మీరు చేసే వృత్తి శ్రమదాయకం. మీ ఆలోచనలు, అలాగే నిలిచిపోతాయి. అధిక వ్యయం, బంధువుల రాక, తద్వారా వ్యయం చెప్పదగిన వారం. క్రీడారంగంలో కొందరకు అనుకూలత సంభవం. స్త్రీలకు : ఆరోగ్యం బాగుంటుంది, ఆదాయం పెరుగుతుంది, ఉద్యోగంలో శ్రమ కల్గటం, ఈ వార లక్షణం.

మీనం :— మీ బంధువుల మాట్లాడటంలో, చాల ధ్యాసలో ఉండకుండా మీ అభిప్రాయం. కాని ఇతరులకది కనిపించని మార్గంలో కాపాడి క్షేమం గుర్తించగలరు. ఉద్యోగం ప్రయత్నించారు, మీకు మంచి మనసు. కొందరు ప్రమోషన్ ఉద్యోగాలు పొందగలరు. స్త్రీలకు: వారం రెండవ భాగంలో భయదాయకమున్నది.

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి



పెరిగే పిల్లలకి కావాలి కాంప్లాన్

కేవలం కాంప్లాన్®

లోనే వాళ్ళకు ప్రతి రోజూ అవసరమయ్యే 23 కీలక ఆహార పదార్థాలున్నాయి

పెరిగే పిల్లల పోషణకి, ప్రత్యేకంగా కొన్ని ఆహార పదార్థాలు అవసరమవుతాయి. ఎందుకంటే సామాన్యంగా వారి పెరుగుదల 15, 16 ఏళ్ళొచ్చేసరికి రమారమి పూర్తవుతుంది గనక.

అందుకే, మీ పిల్లలకు అవసరం కాంప్లాన్—యిప్పుడే. కాంప్లాన్‌లో ప్రోటీన్లు (20%) వుండటమేగాకుండా, పిల్లలకు లభించగల అత్యుత్తమమైన ప్రోటీన్లు (పాల ప్రోటీన్లు) ఉన్నాయి మరి. పెరిగే వయస్సులో వారికి అవసరమయ్యే 22 యింకా యితర కీలక ఆహార పదార్థాలున్నాయి కూడాను. గుర్తుంచుకోండి, కాంప్లాన్, డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేసే ఆరోగ్యబద్ధమైన ఆహారం.

కాంప్లాన్ రుచికరమైన చాక్లెట్, ఏలక్కాయ-కుంకుమపువ్వు, స్ట్రాబెరీ సువాసనలలో దొరుకుతుంది—ప్లెయిన్ (సాదా)గా కూడా.



లింటాస్-GLC. 6-2315 TL

ఉచితం! 32 పేజీల పుస్తకం
"కుటుంబానికంతటికీ శరీర పోషణకు సలహాలు"
50 పైసల స్టాంపును జతపరిచి వీరికి రాయండి :
పోస్ట్ బ్యాగ్ నం. 19119 (కాంప్.) G-94
బొంబాయి—400 025

కాంప్లాన్®

—సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైన ఆహారం

సీరియల్

ఆమూర్తి అనుబంధం

జొంగుంట రామచంద్రమూర్తి

(గత సంచిక తరువాయి)

మనిషి జీవితంలో అనుకున్నవి అనుకున్నట్టే అన్నీ జరగవు. ఎటువంటి వాళ్ళైనా—ఎప్పుడో ఒకప్పుడు కోరుకున్నది దొరకలేదని నిరాశచెందటం - దొరికినదానితో సంతృప్తి పొందటం తప్పదు.

ఏ క్షణంలో ఏం జరుగుతుందో ఎవ్వరూ చెప్పలేకపోయినా – సృష్టి స్థితిలయలన్నింటినీ – తన అరచేతుల్లో పెట్టుకుని మరబొమ్మల్లాంటి మనుషుల మనుగడలోని – ప్రతి మలుపునీ తానే నిర్దేశిస్తాడు. భగవంతుడు... మనుష్యుల మధ్య బంధాన్ని కలిపిస్తాడు. ఆ బంధనాల ఉచ్చులోపడి మమతన్నెంచుకుంటారు ఈ మనుషులు... ఒకరికొకరు ఋణపడిపోతారు.

మళ్ళీ ఆ ఋణాలు ఆ జన్మలోనో - మరుజన్మలోనో తీర్చుకోవాలి. తప్పదు !... అయితే ఎవరి ప్రమేయమూ లేకుండానే, ఎవరికీ తెలియకుండానే, తెలుసుకోవాల్సిన అవసరం రాకుండానే ఆ ఋణాలు తీరిపోతాయి. అందుకు అవకాశాన్నికూడా ఆ భగవంతుడే కల్పిస్తాడు.

తన విషయంలో కూడా సరిగ్గా అలాగే జరిగింది. కాకపోతే ఏమిటి ?

ఇంకా ఇరవై రోజుల తరువాత జైలు నుంచి విడుదల కావలసిన తనను జైల్లో ప్రవర్తన బాగుందని ముందుగానే విడుదల చేసేశారు.

ఇల్లు అమ్మగా వచ్చిన డబ్బులో ఖర్చాయినది కాగా —రెండువేలు మిగిలితే అది బావకు ఇవ్వాలను కున్నాడు. ఆ అవకాశం రాకుండానే తాను జైలుకు వెళ్ళాడు. జైల్లో అధికారులు తన డబ్బును ఇన్నాళ్ళూ జాగ్రత్తచేసి – తాను వచ్చేముందు తిరిగి ఇచ్చారు.

అది ఇప్పుడు ఇలా పనిచేసింది... ఆశ్చర్యం !

ఏది ఎలా జరగాలని రాసిపెట్టివుందో అలాజరగ వలసిందే! తప్పదుమరి!

తాను ప్రేమించిన తన తల్లి చెల్లెలు

జరిగిన కథ – 5 : చిన్నతనంలోనే తన తల్లిదండ్రులను కోల్పోయి, ఉన్న వూరు వదలి హైదరాబాద్‌లో తన అక్క దగ్గరుంటున్న భానుమూర్తి, ఇల్లు అమ్మకం విషయంమీద తిరిగి ఆ వూరు వస్తాడు. అక్కడి ప్రదేశాలను చూస్తుంటే అతనికి గతస్మృతులు జ్ఞప్తికి వస్తూంటాయి. భానుమూర్తిని కరిణంగారి అమ్మాయి సుధ పెళ్ళి చేసుకోమని అడుగగా, తనకా అర్హత కలిగినప్పుడు తప్పకుండా చేసుకొంటానని సమాధానమిస్తాడు. భానుమూర్తి తల్లిదండ్రులు పోయిన తరువాత అతని బాధ్యతను, అక్క జానకికి ఇష్టంలేకపోయినా బావ రాజారాం స్వీకరిస్తాడు. ఓ హత్యకేసులో ఇరుక్కుని జైలుకెళ్లిన భానుమూర్తికి, అక్కడ చలపతితో పరిచయము అవుతుంది. అతను ఏ కారణాన జైల్లోపడ్డాడో భానుమూర్తికి చెప్తాడు. రాజారాం గుండెపోటుతో మరణిస్తాడు. జైలు నుండి విడుదలైన భానుమూర్తి ఆయన అంత్యక్రియలు తానే చేస్తాడు.

తనకు ఎలాగా లేకుండా పోయారు. తనను ప్రేమించిన బావకూడా తనకు కాకుండా పోవటంతో భానుమూర్తికి ప్రపంచమంతా శూన్యంలాగా గోచరించింది.

వచ్చిన చుట్టాలందరూ పదిరోజులుండి వెళ్ళిపోయారు.

''పోనీ మాతో వచ్చేయవోయ్ ! అక్కడే వుండి ఏదైనా ఉద్యోగం చూసుకుందువు గాని'' — భిలాయ్‌లో వుంటున్న మూడో బావ, తిరిగి వెళ్ళిపోయే రోజున భానుమూర్తితో అన్నాడు.

కానీ ఎక్కడకీ వెళ్ళాలని అనిపించలేదు భానుమూర్తికి. ఏమీ చేయాలని అనిపించ లేదు. ఇప్పుడు తన బ్రతుకు ఒక తెగిపోయిన గాలిపటం...అది ఎటు పోతుందో, ఎక్కడ చిక్కుకుంటుందో దానికే తెలియదు.

రామం పెట్టిన శలవు పూర్తయిపోయింది. పెద్దకొడుకుగా తన బాధ్యత తీర్చుకోవాలి...అందుకే, తల్లినీ,చెల్లెళ్ళనూ, తమ్ముణ్ణీ తనతో పూనా తీసుకుని వెళ్ళిపోవటానికే నిర్ణయించుకున్నాడు. వెంట తీసుకుని వెళ్ళటానికి కష్టమనిపించే పందిరిపట్టి మంచం, సోఫాసెట్టులాంటి వాటిని అయిన కాడికి అమ్మేసి — ఊళ్ళోవున్న అప్పులన్నీ తీర్చేశాడు.

నిన్న మొన్నటిదాకా భర్త సంరక్షణలో వున్న జానకి, ఇకముందు కొడుకు నీడకు చేరుకుంటోంది.

ఆమెకు అది మరో జీవితం !!

కష్టమో, సుఖమో, తాను ఇంత వరకూ ఓ రకమైన స్వేచ్ఛను అనుభవించటానికి అలవాటు పడింది. కానీ ఇకముందు కొడుకుదగ్గర తాను, స్వతంత్రించి ఎలాంటి అభిప్రాయాన్నైనా తీసుకొనగలుగుతుందా? అదీకాక, రామంకూడా త్వరలోనే ఓ ఇంటివాడవుతాడు... వాడూ, వాడి భార్యా, పిల్లలూ...! అప్పుడు వాడి జీవితం వాడిది... వాడి తాపత్రయాలు వాడివి... !

భర్తతోపాటే తనకు అధికారాలూ బాధ్యతలూ కూడా పోయాయనుకుంది జానకి.

అందుకే, తనతో తమ్ముణ్ణికూడా పూనా తీసుకెళ్ళాలని ఆమె మనసులోవున్నా— కొడుకు అభిప్రాయం తెలుసుకోవాలను కుంది.

ఆరాత్రి రామానికి అన్నం పెడుతూ—

''భానూని కూడా మనతో రమ్మందాం''— అంది జానకి.

''అవసరంలేదులే... ఇక్కడే ఏదో ఓ వుద్యోగం చూసుకుంటాడు... కావలసినంత మంది స్నేహితులున్నారు ఆయన గారికి'' — రామం మాటల్లో వ్యంగ్యం స్ఫురించింది.

జానకి మౌనంగా వుండిపోయింది

రామం మళ్లీ అన్నాడు—

''అసలు ఇంత అర్ధంతరంగా నాన్న పోవటానికి కారణం కూడా భానుమూర్తి మావయ్యేనమ్మా ఉద్యోగం సద్యోగం లేకుండా చెడు స్నేహాలుచేసి — నాన్నగారికో సమస్యగా తయారయ్యాడు... నువ్ గమనించావో లేదో -- మావయ్య జైలుకి వెళ్ళినప్పటినుంచే నాన్నగారు అదోలా అయిపోయారు రాత్రింబగళ్లు మావయ్య గురించే ఆలోచిస్తూ ఆరోగ్యం పాడు చేసుకున్నారు... ఆఖరికి 'హార్ట్ఎటాక్' తెచ్చుకున్నారు!''—ఆవేశంగా మాట్లాడాడు రామం.

జానకి అప్పటికీ ఏమీ మాట్లాడకుండా వుండిపోయింది ఆ రాత్రి ఆమెకు అన్నం తినాలనిపించలేదు .. పిల్లలందరికీ అన్నంపెట్టి — తానుమాత్రం కాసిని మంచి నీళ్ళు తాగి పడుకుంది.

భవిష్యత్తు గురించిన ఆలోచనలు ఆమె చీకటి మనసులో మూగసాగాయి

పక్కగదిలోనే పడుకున్న భానుమూర్తి కూడా ఆ రాత్రి భోంచేయలేదు అంతకు ముందు రామం మాట్లాడిన మాటలన్నీ తనకూ వినిపించాయి. అవి తన అభిమానంపై సూదిపోట్లు పొడిచి మనసును అల్లకల్లోలం చేశాయి

తనను పూనా తీసుకెళ్ళటం రామానికి ఇష్టంలేదు!

నవ్వుకున్నాడు భానుమూర్తి.

తనకు మాత్రం అక్కడకు వెళ్లాలని వుంది కనుకనా?

అక్కడ ఏముందని వెళ్లాలి? ఆదరించే బావలేనప్పుడు ఎవరికోసం వెళ్లాలి? అమ్మలాంటి అక్కయ్యకు తాను నీడ కల్పించటం పోయి, ఆమెవెంట ఈ పరిస్థితిలో వెళ్లగలడా!

అయినా తనకు ఇప్పుడు కావలసింది — ఉండటానికి ఇంతనీడా బ్రతకటానికి ఇంత తిండేకాదు .. అర్థంకాని ఆరాటంతో తహతహలాడుతున్న ఆ ఉడుకు గుండెకింత ఊరట కావాలి!

అది ఎక్కడ దొరుకుతుంది?. ఎక్కడైనాసరే! వెతుక్కోవాలి!

ఆ మర్నాడే జానకీ పిల్లలూ ఇల్లు ఖాళీచేసి — పూనా వెళ్లిపోయారు

అంత మహానగరంలోనూ—తానొక్కడూ ఒంటరిగా చీకటిలాంటి గతాన్నీ ఆకలివంటి భవిష్యత్తునూ - కళ్ళల్లోనే దాచుకుని మిగిలి పోయాడు.

ఆ రాత్రే తనమకాం నాంపల్లి స్టేషన్ దగ్గరున్న సత్రంలోకి మార్చేశాడు భానుమూర్తి అక్కడ కూడా, గదితీసుకుని వుంటున్నందుకు రోజుకు నాలుగు రూపాయల అద్దె కట్టాలి!... అదికాకుండా రోజుకు రెండుసార్లు కాఫీతాగి — ఒక్కసారి భోజనం చేయాలన్నా మరో నాలుగయిదు రూపాయల ఖర్చు

సత్రంలోకి మకాం మార్చగానే, తన దగ్గిరున్న డబ్బెంతో లెఖ్ఖ చూసుకున్నాడు అంతా కలిపి అరవై రూపాయలున్నాయి... ఆ డబ్బుతో — అయిదురోజులు ఎలాగో గడిపేయవచ్చు... ఈలోగా తనకంటూ ఓ జీవితాన్ని ఏర్పరచు కోవాలి...తనకంటూ ఓ భవిష్యత్తును నిర్ణయించుకోవాలి!

తనకు ఏమాత్రం తీరిక దొరికినా — గతం తాలూకు పీడకలలన్నీ తన ఆలోచనల్లో నిండిపోయి అల్లరి పెడుతున్నాయి అంతులేని ఆవేదనకు గురి చేస్తున్నాయి.

అందుకే ఇకముందు క్షణం కూడా తీరిక లేకుండా చేసుకోవాలని తీర్మానించుకున్నాడు భానుమూర్తి

ఆ మర్నాడుదయం తొమ్మిది గంటలయ్యే సరికి సనత్‌నగర్ చేరుకున్నాడు. ఉద్యోగం కోసం అక్కడున్న కంపెనీల చుట్టూ తిరిగాడు. కొన్నిచోట్ల ఉద్యోగాలు ఖాళీ



లేవన్నారు. మరికొన్ని చోట్ల ఖాళీలున్నా - వాటికి తగిన విద్యార్హతలు భానుమూర్తికి లేకపోయాయి.

నిస్సహాయంగా వెనుతిరిగాడు.

సాయంత్రం చీకటి పడుతూండగా, మల్లేపల్లిలో వున్న చాంద్‌బీబీ ఇంటికి వెళ్ళా ... కన్నకొడుకును చూసినంత సంబరపడింది చాంద్‌బీబీ. ఆ వెంటనే కన్నీరు పెట్టుకుంది. వయోభారంతో పాటు కొడుకు దూరమయ్యేడనే మనోవ్యథ ఆమెను మరింతగా కృంగదీసిన సూచనగా ఆమెకళ్ళు జీవరహితంగా వున్నాయి. మనిషి చిక్కి శల్యమైంది.

భానుమూర్తికి ఏం మాట్లాడాలో తోచలేదు.

"ఎలావున్నావ్ బేటా?" అడిగింది చాంద్‌బీబీ.

జైలునుంచి విడుదలయి వచ్చిన తరువాత, తన బావగారు పోయిన సంగతీ, తన మకాం సత్రంలోకి మార్చిన సంగతీ - అన్నీ ఆమెకు వివరంగా చెప్పాడు.

"అదేమిటి బేటా! మీ అక్కవెళ్ళిపోతే నేను లేనూ?... సత్రంలో వుండటం ఎందుకూ? నా రజాక్ నాకెలాగా లేడు! నువ్వైనా వచ్చి నాదగ్గరుండు బాబూ!"

"అలాగే, ఎప్పుడు రావాలని అనుకుంటే అప్పుడే వస్తాను"—అన్నాడు భానుమూర్తి ముక్తసరిగా.

చాంద్‌బీబీ లేచివెళ్ళి టీ తయారుచేసి తెచ్చింది.

"రజాక్ ఉత్తరాలు రాస్తూంటాడా!"—టీ త్రాగుతూ అడిగాడు భానుమూర్తి.

"లేదుబేటా! నేనే ఉండబట్టలేక - ఓసారివెళ్ళి చూసి వచ్చాను..." ఆ మాటలంటూంటే ఆమె కళ్ళు అశ్రుపూరితాలయ్యాయి.

ఆమె రజాక్‌పై ఎన్ని ఆశలు పెట్టుకుందో పాపం! చేతికందిన కొడుక్కి పెళ్ళిచేసి, భార్యా పిల్లలతో తన కొడుకు సుఖపడుతూంటే దూరం నుంచైనా చూసి సంతోషించాలని ప్రతి తల్లీ కోరుకుంటుంది. అదే కడుపు తీపి.

'తనకు తల్లిలేదు కనుక -- తాను ఎలా తిరిగినా ఫరవాలేదు. కానీ రజాక్‌వల్ల చాంద్‌బీబీకి ఎంతటి మానసిక వేదన కలిగి వుంటుందో?' అనుకున్నాడు భానుమూర్తి.

రజాక్‌ను గురించిన జ్ఞాపకాల్ని నెమరు వేసుకుంటూ విలపించింది చాంద్‌బీబీ...!

తన మనసుకింత ఊరట కలిగించే మాటలు చెబుతుందనే ఆశతో వచ్చిన భానుమూర్తికి — తానే ఆమెను ఓదార్చవలసిన పరిస్థితి ఏర్పడింది.

మరికొంతసేపు కూర్చుని అక్కడనుంచి బయల్దేరాడు 'టాంక్‌బండ్' మీదకు వచ్చి, అంతకుముందు, తనూ రజాక్ కూర్చునే చోట కూర్చున్నాడు. పల్లీలు అమ్మే కుర్రవాడ్ని పిలిచి పల్లీలు కొన్నాడు.

అప్పటికే తొమ్మిది గంటలు కావస్తోంది. జనం పల్చగా వున్నారు. అక్కడకు కనుచూపు మేరలో — మరో బెంచీమీద ఒకతను కూర్చున్నాడు. సిగరెట్లు వరుసగా ఒకదాని తరువాత మరొకటి కాలుస్తున్నాడు.

బహుశా అతను కూడా తనలాగే మనశ్శాంతి కోసం అలా వచ్చివుండాలి. లేకపోతే, అలా ఏకాంతాన్ని ఎందుకు కోరుకుంటాడు?

సాధారణంగా టాంక్‌బండ్ మీదకు ప్రేమించుకుంటున్న యువతీ యువకులూ, కాలేజీల్లో చదువుకునే విద్యార్థులూ - వయసులోవున్న దంపతులూ — వయసయిపోతున్న పెద్ద వాళ్ళూ వస్తూంటారు. ఒంటరిగా వచ్చేవారూ—ఎంత పొద్దుపోయినా అక్కడే కూర్చుండి పోయేవారూ తనకోవకు చెందినవాళ్ళే అయ్యుంటారని భానుమూర్తి అభిప్రాయ పడ్డాడు.

అలా అతను ఆలోచిస్తూండగానే —

అక్కడి వ్యక్తి దగ్గరకు మరో ఇద్దరు మనుషులు వచ్చారు. వచ్చిన వాళ్ళిద్దరూ అతన్ని ఏదో అడుగుతున్నారు. అతను సమాధానం చెబుతున్నాడు. వాళ్ళ సంభాషణ ఏమిటో సరిగ్గా వినిపించటం లేదు భానుమూర్తికి...కానీ, వాళ్ళ ముగ్గురూ ఎందుకో ఘర్షణ పడుతున్నట్లు మాత్రం అర్థం చేసుకున్నాడు.

అంతలోనే, ఆ వచ్చిన వాళ్ళిద్దరూ — కూర్చున్న వ్యక్తి కాలరు పట్టుకుని బయటకు లాగారు. ఒకడు గట్టిగా తిడుతూంటే రెండోవ్యక్తి కొడుతున్నాడు. వాళ్ళిద్దరితోనూ పెనుగులాడటానికి, అతను విఫల ప్రయత్నం చేస్తున్నాడు. సైకిళ్ళమీద వెడుతున్న నలుగురయిదుగురు మనుషులు— అక్కడ ఆగిపోయి ఏదో వింతను చూసినట్లుగా చూస్తున్నారు.

నిరీక్షణ

— తిరువగిరి

ఈ రోజు నా కళ్ళు
స్వచ్ఛజలాలతో నిండిపోవాలని ఏటివొడ్డున
వేచిచూస్తోన్న ఖాళీబిందెలు

ఈ రోజు నా హృదయం
రసాల కిసలయాలను మెక్కి
పంచమంలో పాడాలని శిశిరం అంచున
నగ్నవృక్షంపై వేచిచూస్తోన్న కోయిల

ఈ రోజు ఈ నేను
ఆగామి సౌఖ్యాల స్వప్నాల సందేశాన్ని
అలికి చెప్పమని ఆషాఢ ప్రథమదివసాన
సాగే మబ్బును బతిమాలుతోన్న గంధర్వుణ్ణి

ఆశల
ఆశయాల సాఫల్యంకోసం
అనంత భవిష్యత్తులోకి
అదేపనిగా
చూస్తూ
వేచిచూస్తూ నేను.

హార్లిక్స్
మీకు ఎక్కువగా అవసరమయినప్పుడు శక్తినిచ్చే కీలకపోషక పదార్థం.







గర్భవతిగా ఉన్న కాలంలో

గర్భిణీ స్త్రీకి మంచి సమతూకంలో ఉండి, తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారం అవసరం. అందువల్లనే గర్భిణీగా ఉన్నప్పుడు హార్లిక్స్ ఆదర్శప్రాయమయిన ఆహారం. ఇది తల్లికి, పిల్లకి కూడా శరీర నిర్మాణానికి కావలసిన మాంస కృత్తులు, కార్బోహైడ్రేట్లు సరిఅయిన సమతూకంలో సమకూరుస్తుంది. రాత్రిళ్ళు సేవించిన మలబద్ధకం ఉండదు. ఉదయమే నిస్సత్తువగా ఉండటం పోతుంది.

అస్వస్థత / అస్వస్థనుంచి కోలుకునే కాలంలో

జబ్బు చేసినప్పుడు మీ శరీరం ఎంతో విలువయిన మాంసకృత్తులు, పోషక పదార్థాలు కోల్పోతుంది. దీనివల్ల నిస్సత్తువ ఏర్పడుతుంది. ఈ నష్టాలను భర్తీ చేసేందుకు హార్లిక్స్ తేలిగ్గా జీర్ణమయ్యే రూపంలో శరీర కణాల నిర్మాణానికి కావలసిన మాంస కృత్తులు. శక్తినిచ్చే కార్బోహైడ్రేట్లు ఖనిజాలు సమకూరుస్తుంది. దీనివల్ల మీరు త్వరగా కోలుకొంటారు. మళ్ళీ జబ్బు పడకుండా తట్టుకునే శక్తి ఏర్పడుతుంది.

ప్రపంచమంతటా డాక్టర్లు సిఫార్సు చేశారు
హార్లిక్స్ మంచి పుష్టికరమైనది

హార్లిక్స్ రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్

Hx-4559 Tel 1

భానుమూర్తి లేచి అప్రయత్నంగానే అక్కడకు నడిచాడు...అప్పటికే వాళ్ళిద్దరి చేతుల్లోనూ — ఆ వ్యక్తి చావుదెబ్బలు తిన్నాడు. అతనిచొక్కా పట్టుకుని గుంజినందువల్ల కాబోలు — దాని ముందు భాగమంతా చినిగిపోయింది.

"ఎందుకండీ, అతన్ని అంత దారుణంగా హింసిస్తారు ?" అడిగాడు భానుమూర్తి — వాళ్ళు ముగ్గురి మధ్యకూ వెళ్ళి చేతులతో వారిస్తూ.

"కొట్టాలా, నరకాలా ?... ఇలాంటి వాళ్ళను ప్రాణాలతో వదిలేస్తే — ఎందరి కాపురాల్లో నైనా నిప్పులు పోస్తాడు !"— అంటూ భానుమూర్తిని ప్రక్కకు తోసేసి— వాళ్ళిద్దరూ, ఆకలిగొన్న సింహాల్లా, మళ్ళీ ఆ వ్యక్తి మీదకు వురికారు.

"మీరు మనుషులా, పశువులా ?"— వాళ్ళను విడదీస్తూ గట్టిగా అరిచాడు భానుమూర్తి.

ఆ మాటకు అందులో ఒకనికి కోపం వచ్చింది.

"ఏం ? కళ్ళు కనిపించటంలేదా ?... అయినా ఇది మా స్వంత విషయం ! మధ్య నువ్వెవడివి బే ?" అంటూ వాడు భానుమూర్తిమీదకు వచ్చాడు. భానుమూర్తి నరాల్లోని రక్తం ఉడికిపోయింది. తన కాలర్ను విడిపించుకుంటూ వాడి మెడమీద బలంగా ఒక్కటి తగిలించేసరికి — వాడు వెళ్ళి నాలుగు గజాల దూరంలో పడ్డాడు.

"మీ స్వంత విషయం అయితే కావచ్చు! కానీ ఒక్కడ్ని చేసి మీరిద్దరూ ఇలా దారుణంగా అతన్ని హింసించటం అన్యాయం. అతనేదైనా చేస్తే పోలీసులకు రిపోర్టివ్వండి"— తన చొక్కా చేతుల్ని పైకి మడచుకుంటూ అన్నాడు భానుమూర్తి.

"అసలు నాగొడవ నీకెందుకురా ?... అయినా ముందు నీసంగతి చూసి—అప్పుడు వాడి పనిపడతాం" — అంటూ ఈసారి ఇద్దరూ కలిసి భానుమూర్తి మీదకు వచ్చారు.

ఇద్దర్నీ అలా తన దగ్గరగా రానిచ్చి — తన ఎడంచేత్తో అందులో ఒకడి మెడ పట్టుకుని — కుడి చేత్తో మరొకడి ఛాతీ మీద బలంగా కొట్టాడు భానుమూర్తి. రెండోవాడ్ని కూడా కొట్టబోయేటంతలో అప్పటికే అక్కడకు చేరిన నలుగురూ ముందుకొచ్చి వాళ్ళను విడదీశారు.

అనుభూతి - అనుబంధం

"ఇవాళ తప్పించుకున్నా — రేపెప్పుడో మళ్ళీ దొరక్కపోవ్ !" అంటూ మొదటి వ్యక్తిని బెదిరించి — వాళ్ళిద్దరూ అక్కడ నుంచి వెళ్ళిపోయారు.

"మీ సహాయానికి చాలా థాంక్సండీ ! సమయానికి మీరు కల్పించుకోకపోతే ఈపాటికి వాళ్ళు నా ఎముకల్ని ఏరేసి వుండేవారు!"—కృతజ్ఞతగా భానుమూర్తితో అన్నాడు ఆ వ్యక్తి.

"ఫరవాలేదులెండి ! ఇందులో నేను చేసిందేముంది ? ఇంతకీ మీతో వాళ్ళు ఎందుకు ఘర్షణ పడ్డారో నాకు అర్థం కాలేదు" — అడిగాడు భానుమూర్తి.

నిజమైన వార్తలకి
న్యాయమైన
వ్యాఖ్యలకి
తాజా వార్తలకు
ఆంధ్రపత్రిక
చదవండి!

"అదంతా ఓ స్టోరీలెండి !... రండి ! అలా సెక్రటేరియట్ దాకా నడిచివెడదాం... అక్కడ ఇరానీ హోటల్లోంచి టీ తాగవచ్చు..."అతను ముందుకు నడిచాడు. భానుమూర్తి అతన్ని అనుసరించాడు.

"మీ పేరేమిటి ?" అతనడిగాడు దారిలో.

చెప్పాడు భానుమూర్తి.

"నాపేరు భాస్కర్రావ్ ! 'బాచీ' అనే తెరపేరు కూడా వుందిలెండి" — సిగరెట్టు వెలిగించుకుంటూ అన్నాడతను.

"తెరపేరా ?...అంటే...?"

"సినిమావాళ్ళకు ఎక్స్ట్రాలను సప్లై చేస్తూంటాను. ఆ సినిమావాళ్ళు టైటిల్స్ చూపించేటప్పుడు — జూనియర్ ఆర్టిస్టుల్ని సప్లై చేసినందుకు — నా పేరు కూడా వేస్తారు !... ఆ పేరు బాచి !".

"అయితే అదో రకం కాంట్రాక్టు ఉద్యోగం అన్నమాట... సినిమాల్లో వుంటే సంపాదనకు లోటుండదని చెబుతారు. నిజమేనా ?" అడిగాడు భానుమూర్తి.

"పూర్తిగా నిజంకాదు ! కానీ చాలామంది అనుకునేటట్టు — అదికూడా ఓ ప్రపంచం ! మామూలు ప్రపంచంలో వున్నవారూ, లేనివారూ, మధ్యతరగతివారూ అని ఎలా వుంటారో, సినిమా ప్రపంచంలో కూడా ఆ మూడు వర్గాలవారూ వుంటారు. ఒక పూట తిండికే డబ్బుచాలక అవస్థపడేవాళ్ళు కొందరుంటే — మూడు పూటలా తినగా — అవసరాలన్నీ తీరగా — తక్కింది ఏంచేయాలో తోచక — ప్రభుత్వానికి లెక్క చెప్పే ధైర్యం లేక — తిరుపతి వెంకన్న హుండీలో వేసే వాళ్ళూ కొందరుంటారు !"

భాస్కర్రావ్ చెప్పింది విని భానుమూర్తి నవ్వుకున్నాడు.

అలా నడుస్తూవచ్చి — ఇరానీ హోటల్కు చేరుకున్నారు వాళ్ళిద్దరూ. రెండు టీలూ కొన్ని సమోసాలూ తెప్పించాడు భాస్కర్రావ్.

"ఇంతకీ ఆ స్టోరీ ఏమిటో చెప్పలేదు" టీ తీసుకుంటూ అడిగాడు భానుమూర్తి.

"ఓహో! ఇందాకటి సంగతా ?" అని క్షణంసేపు అటూ ఇటూ చూసి, చెప్పటం ప్రారంభించాడు భాస్కర్రావ్.

"ఇందాకా నా దగ్గరకు వచ్చిన వాళ్ళిద్దరిలో ఒకడి పెళ్ళాం ఓ రోజున నా దగ్గరకు వచ్చింది. తనకు సినిమాల్లో వేషాలు వేయాలని కోరికగా వున్నట్లు చెప్పింది. ఆ అమ్మాయికి తెలిసినవాళ్ళెవరో, నా దగ్గరకు వెళ్ళమని సలహా ఇచ్చారట. అమ్మాయి బాగానే వుంటుంది. అయినా ఎవరి అదృష్టం ఎలా వుంటుందో ఎవరు చెప్పగలరు ?

అందుకే ఆ అమ్మాయిని నాకు తెలిసిన ఓ డైరక్టరుకి పరిచయం చేశాను. అదృష్టంకొద్దీ, ఆ అమ్మాయికి వెంటనే, అతని చిత్రంలో — ఓ చిన్నవేషం దొరికింది. కానీ సినిమాల్లో నటించాలనే కోరిక వెనుకనున్న ఆమె బలహీనతను ఆసరాగా తీసుకుని కొంతమంది నటులు ఆమెను వాడుకోవటం జరిగింది—"


చెప్పటం ఆపి భానుమూర్తి వైపు చూశాడు.

"ఇక అర్థమయిందిలెండి...! తన భార్య అలా దిగజారి పోవటానికి కారణం మీరేనని—

ఇంకా ఎక్కువ ఇంధనము పొదుపు చేయండి !


నిమిషాలలో వంటంతా చెయ్యండి






అన్నం, పప్పు, కూరలు—ఒక్కసారే!

ప్రెస్టీజ్ వాడడం వల్ల దాని లోపలి గిన్నెలలో అన్నం, పప్పు, కూరలు మీరు ఒకే సమయంలో వండుకోవచ్చును. సాధారణంగా ప్రెషర్ కుకర్‌లో వంటకు పట్టే సమయం 15-20 నిమిషాలకన్న మించదు. ఆపైన తాలింపులకు మరో కొద్ది నిమిషాలు, అంటే మీ వంటంతా సిద్ధమయినట్లే.



ఎక్కువ వండే చోటు కోసం మరింత పెద్ద గిన్నెలు!

కాని, గిన్నెలు వాడడం వల్ల వంటకు కావల్సిన చోటు మరి బాగా తగ్గిపోదా? ప్రెస్టీజ్‌వల్ల అలా జరగదు! కుకర్ ఎంత విశాలంగా ఉందో, ఇంచుమించుగా అంత విశాలంలోనూ, గిన్నెలు పట్టేలా ప్రెస్టీజ్ డిజైన్ చేయబడింది. అందుకే అదే సైజుగల ఇతర డిజైన్ల కుకర్‌ల కన్న ప్రెస్టీజ్, గిన్నెల కోసం మరింత చోటు సమకూరుస్తుంది. మీ అంతట మీరే చూసి తెలుసుకోండి.



ఎలక్ట్రిసిటి, గ్యాస్, కిరసనాయిల్, బొగ్గులు—పొదుపు చేయండి!

కిరసనాయిల్ లేక బొగ్గులు, ఎలక్ట్రిసిటి లేక గ్యాస్ పైనగాని ప్రెస్టీజ్‌తో అంతే నేర్పుగ వండవచ్చును. ఇది వంటకు పట్టే సమయాన్ని బాగా తగ్గిస్తుంది కనుక ఇంధనము ఖర్చులో పొదుపు. అటు డబ్బు, ఇటు సమయం కూడా పొదుపు చేయును.

గిన్నెల కోసం ఎంత ఎక్కువ చోటు?

ప్రెస్టీజ్ కుకర్‌ని మీ అంతట మీరే చూసి తెలుసుకోండి. అదే సైజులు గల ఇతర డిజైన్ల ప్రెషర్ కుకర్‌లతో పోల్చి చూసుకోండి. ప్రెస్టీజ్ "ప్రీత్ 6.5" మెడల్‌లో గిన్నెల కోసం 51% ఎక్కువ చోటు దొరుకును. ప్రెస్టీజ్ "ఎలిగెంట్"లో అయితే 101% ఎక్కువ చోటు గిన్నెల కోసం ఒకే సమయంలో పూర్తి వంటంతా చేసుకొనేందుకు ప్రెస్టీజ్‌ని మించిన ప్రెషర్ కుకర్ లేదు.

ఉచితం! "నిమిషాలలో వంటంతా చెయ్యండి" వివరాల పుస్తకము.

ఈ పుస్తకము కోసం, కన్‌స్యూమర్ సర్వీస్ మేనేజర్, ప్రెస్టీజ్ నేషనల్ సర్వీస్ సెంటర్, టిటి (ప్రైవేట్) లిమిటెడ్, దూరవాణి నగర్, బెంగుళూరు 560 016 ఈ చిరునామాకు వ్రాయండి

Prestige

MCA-TT-55-Tel

ఆ అమ్మాయి భర్త మీ మీద కక్ష కట్టాడన్నమాట !" అన్నాడు భానుమూర్తి.

"అవును ! ఇంతకు ముందు ఓసారి నన్ను బెదిరిస్తూ — ఓ వుత్తరం రాశాడు. ఇప్పుడు తన ఫ్రెండు నెవడినో తీసుకుని — నామీదకు యుద్ధానికి కూడా వచ్చాడు" — చిన్నగా నవ్వుతూ అన్నాడు భాస్కర్రావ్.

"ఇవాళ వెళ్ళిపోయినా — వాళ్ళున్నట్టు — మరెప్పుడయినా — వాళ్ళు మిమ్మల్ని పట్టుకునేందుకు ప్రయత్నించరనిగ్యారంటీఏమిటి?"

భానుమూర్తి అడిగిన ప్రశ్నవిని భాస్కర్రావు ఖంగారు పడలేదు.

"కోపాలూ, ద్వేషాలూ — కాలం గడుస్తున్నకొద్దీ కనుమరుగై పోతాయి. అందుకే ఎవరికైనా విపరీతంగా కోపం వచ్చిందనుకోండి — అప్పుడు వాళ్ళకు ఎదురు చెప్పకుండా — మనమే తప్పించుకుని వెళ్ళిపోయామంటే — కొంతసేపటికి — వాళ్ళ కోపమూ చల్లారిపోతుంది. అయినా ఇలాంటివి మాకు మామూలే !" — అన్నాడు.

"ఇంత రాత్రివేళ మీరు ఒంటరిగా, అసలు అక్కడ ఎందుకు కూర్చున్నారూ?" — టీ తాగటం పూర్తి[illegible] అడిగాడు భానుమూర్తి.

"రెండో ఆట [illegible]కు వెడదామని ఓ గరల్ ఫ్రెండ్‌ని రమ్మన్నాను. ఆ అమ్మాయి రాలేదు కానీ — ఈ విలన్లిద్దరూ ప్రత్యక్షమయ్యారు."

"మీరింకా పెళ్ళి చేసుకోలేదా ?"

"ఇద్దరు పిల్లలు కూడా వున్నారు. అయినా ఈ వ్యవహారాలు ఏమిటి అని ఆశ్చర్యపోకండి ! జీవితం బొత్తిగా 'వన్‌వే ట్రాఫిక్' కాకూడదుసార్...! కొంచెం థ్రిల్ కావాలి... పైగా మా ఆవిడ చాలా మంచిది... నేనెలా తిరిగినా ఏమీ అనదు... అందుకే నాకు దొరికిన అవకాశాన్ని నేను ఉపయోగించు కుంటూంటాను"

"జీవితాన్ని చాలా ఈజీగా తీసుకున్నారన్నమాట !" — నవ్వుతూ అన్నాడు భానుమూర్తి.

"అలా ఈజీగా తీసుకున్నప్పుడే — కొంచెమైనా సుఖంగా బ్రతగ్గలుగుతాం !" బదులు చెప్పి — అక్కడనుంచి లేచాడు భాస్కర్రావ్. కౌంటర్లో బిల్లు చెల్లించి ఇద్దరూ బయటకు వచ్చారు.

"మీరెక్కడిదాకా వెళ్ళాలి ?" అడిగాడు భాస్కర్రావ్.

అనుభూతి — అనుబంధం

"నాంపల్లి స్టేషన్ దగ్గరున్న సత్రంలో వుంటున్నాను."

"అంటే... ?"

తనగురించి తాను క్లుప్తంగా చెప్పుకున్నాడు భానుమూర్తి.

"సారీ !... మీరిన్ని ఇబ్బందుల్లో వున్నారని తెలిస్తే — నేనింత సరదాగా మాట్లాడి వుండేవాడ్నికాదు." అమాయకంగా అన్నాడు భాస్కర్రావ్.

"భలేవారే... మీ సరదా మాటలు వింటూ నా బాధల్ని — వాటి తాలూకు ఆలోచనల్ని కాసేపయినా మరచిపోగలిగాను. ఇక రూంకి వెళ్ళాక — రాత్రి తెల్లవార్లూ దిగులుగా గడపవలసిందే..." నిట్టూర్చాడు భానుమూర్తి.

"పదండి ! అక్కడిదాకా కబుర్లు చెప్పుకుంటూ నడుద్దాం !... అక్కడ నేను కోఠీ బస్ ఎక్కుతాను" అందుకు నడిచాడు భాస్కర్రావ్.

> **రచయితలకు మనవి**
>
> స్థానికంగా వున్న రచయితలు. కార్యాలయానికి వచ్చి వారి రచన అందజేస్తున్నప్పుడు వాటితోపాటు స్వంత చిరునామా గల స్టాంపులంటించిన కవరు పెట్టడం అవసరం —సం.

"మీ కభ్యంతరం లేకపోతే — నాదో చిన్న సలహా !" దారిలో అతనే అన్నాడు.

"ఏమిటో చెప్పండి !"

"మీకేదైనా ఉద్యోగం దొరికేదాకా — మీరు సినిమాల్లో వేషం వేయండి !"

"నేనా ?"

"ఔను ! మీరే !... అంటే హీరో వేషాలూ, విలన్ వేషాలూ కావు... అవి మీదాకా ఎలాగా రావు !... నా పలుకుబడి ఉపయోగించి చిన్న చిన్న వేషాలు ఇప్పించగలను. 'డూప్' వేషాలకి మీకు ఎక్కువగా ఛాన్సులు దొరుకుతాయి."

"అంటే... ?"

"ఓ సినిమాలో హీరో స్టంటు చేయాలనుకోండి. మిమ్మల్ని అచ్చం హీరోలాగా తయారుచేసి — మీచేత ఆ స్టంట్ చేయిస్తారు. క్లోజప్‌లో హీరోని — లాంగ్ షాట్‌లో మిమ్మల్ని తెరమీద చూపిస్తారు. నిజానికి స్టంటంతా మీరే చేసినా — చూసే జనానికి మాత్రం హీరో చేసినట్టే అనిపిస్తుంది !"

"అయితే ఇదోరకం స్టంటన్నమాట !" అన్నాడు భానుమూర్తి.

"అంతేకాదు... నీళ్ళల్లో దూకటాలూ, నడుస్తున్న రైళ్ళల్లోకి బస్సుల్లోకి ఎక్కటాలూ — ఇంకా ఇలాగే కొంచెం రిస్కుతోకూడిన సన్నివేశాలన్నింటికీ — హీరో బదులు డూప్ కావలసివస్తాడు. మీరు 'ఊ' అన్నారంటే — రెండు మూడు రోజుల్లో అలాంటి వేషాలు వేయటానికి అవకాశం దొరకచ్చు. అవసరాలకు సరిపడే డబ్బుకూడా సంపాదించుకోవచ్చు."

అతను చెప్పిందంతా శ్రద్ధగా విన్నాడు భానుమూర్తి. కొన్ని క్షణాలు ఆలోచించాడు. ఆ తరువాత చెప్పాడు —

"ప్రస్తుతం రోజులు గడవటానికి ఏదో ఓ ఆధారం కావాలి !... మీరు చెప్పినట్టు, నేను అలాంటి వేషాలు వేయగలననే నమ్మకం మీకు వుంటే ప్రయత్నించండి. మీ సహాయానికి నేనెప్పుడూ కృతజ్ఞుడినై వుంటాను" — అన్నాడు.

"సహాయమ్మూ, కృతజ్ఞతా అంటూ మీరు అనవసరంగా పెద్ద పెద్ద డైలాగ్స్ వాడేస్తున్నారు. ఇందులో నేను మీ కోసం ప్రత్యేకంగా చేసేది మాట సహాయం తప్ప మరేం ఉండబోదు... అందుకు నావాటా నాకెలాగూ వస్తుంది. ఇకపోతే మీరు అలాంటి వేషాలు వేయగలరనే నమ్మకం నాకు బాగావుంది... ఇందాకా మీ ఫైటింగ్ చూసే గ్రహించాను... ఆమాత్రం 'కరేజ్' వుంటే చాలు."

మాట్లాడు కుంటూనే వాళ్ళిద్దరూ నాంపల్లి చౌరస్తా దగ్గరకు వచ్చేశారు.

"అదే నేనుంటున్న సత్రం. అందులో పదమూడో నెంబరు గది..." — దూరంగా కనిపిస్తున్న ఓ పెద్ద భవనాన్ని చూపిస్తూ అన్నాడు భానుమూర్తి.

"ఓ. కే ! మరి నేనుంటాను... రెండు మూడు రోజుల్లోనేనే మీకోసం వస్తాను" — అంటూ శలవు తీసుకున్నాడు భాస్కర్రావ్.

[ఇంకా వుంది]

తుంబా రాకెట్ కేంద్రంనుంచి కొత్త ప్రయోగాలు!

తుంబా ఈక్వెటోరియల్ రాకెట్ ప్రయోగ కేంద్రంలో ఏప్రిల్ ఇరవై ఏడు, ఇరవై ఎనిమిది తేదీలలో వాతావరణ పరిశోధనకు రెండు కొత్త ప్రయోగాలు జరిగాయి అంతరిక్షంలో 90 నుండి 15 ' కిలోమీటర్ల ఎత్తున విద్యుత్ వాహక కణ వలయ ప్రాంతాన్ని పరిశోధించడం, ఎలక్ట్రాన్ అణువుల పీడన, చలనాన్ని, ఉష్ణోగ్రతను లెక్క గట్టడం యీ ప్రయోగాల లక్ష్యం వాతావరణం లోని పై పొరకు, భూమి వాతావరణానికి మధ్య గల అవినాభావ సంబంధాన్ని అధ్యయనం చేయడం గూడా యీ ప్రయోగలక్ష్యాలలో ఒకటి అని సోవియట్ అప్లయిడ్ జియోఫిజిక్స్ ఇన్‌స్టిట్యూట్ అధిపతి డా॥ రోఖుస్కోవ్, ఆయన డిప్యూటీ వాల్యోలోవ్‌విచ్ ఒక ఇంటర్వ్యూలో తెలియ జేశారు. ఈ యిద్దరు సోవియట్ శాస్త్రవేత్తలు యీ ప్రయోగాలలో పాల్గొనడానికి సోవియట్ యూనియన్ నుండి ప్రత్యేకంగా తుంబా కేంద్రానికి వచ్చారు

తుంబా వాతావరణ పరిశోధనా కేంద్రం కార్యకలాపాలతో ఆదినుండీ ప్రత్యక్ష సంబంధం గల డా॥ పాఖుస్కోవ్ మాట్లాడుతూ గత మాసాంతంలో జరిగిన యీ రెండు ప్రయోగాలు ప్రత్యేక తరహాకు చెందినవనీ, మామూలుగా ప్రతి బుధవారం తుంబా కేంద్రం నుండి ప్రయోగించ బడే సోవియట్ యం 100 రాకెట్ల ప్రయోగా లకు ఇవి పూర్తిగా భిన్నమైనవనీ చెప్పారు

"ప్రొఫెసర్ పి డి భావ్‌సర్ నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం 1978 లో సోవియట్ సందర్శించినప్పుడు యీ ప్రత్యేక ప్రయోగాలను నిర్వహించడానికి కార్యక్రమం రూపొందించబడింది. సోవియట్, భారత దేశాల రెండింటిలో అంతరిక్ష వాతావరణాన్ని ఏకకాలంలో అధ్యయనం చేయడానికి రెండు జతల ప్రయోగాలు నిర్వహించడానికి నిర్ణయం జరిగింది ఈ ప్రయోగంతో యీ కార్యక్రమ నిర్వహణ పూర్తి అయింది'' అని డా॥ పాఖుస్కోవ్ చెప్పారు

ఈ ప్రయోగ ప్రత్యేక స్వభావాన్ని గురించి ఆయన వివరిస్తూ, సోవియట్ భూభాగంనుండీ, తుంబా కేంద్రంనుండీ రాకెట్లు ప్రయోగించ బడినాయనీ, ఈ ప్రయోగాలవల్ల లభించిన సమాచారం విశేషించబడి, సరిచూడబడుతూ వుందని చెప్పారు దీనికి సంబంధించిన తొలి ప్రయోగం 1978 లో జరిగింది. అయితే, ఈ సంవత్సరం ద్వితీయ ప్రయోగం మాత్రం రెండు దేశాలలోనూ ఏక సమయంలో జరిగిం దన్నారు సేకరించిన సమాచారాన్ని అత్యంత సక్రమ పద్ధతిలో సరిచూడడానికి ఈ పద్ధతి వీలుకల్పిస్తుందన్నారు.

తుంబా కేంద్రంనుండి ప్రయోగించిన రాకెట్లు భారతదేశంలో తయారయిన సెంటారే రాకెట్లు. వీనిలో భారతీయ పరికరాలతోపాటు, సోవియట్ యూనియన్ సరఫరా చేసిన పరికరా లన్నింటినీ భారతీయ శాస్త్రవేత్తలే అమర్చారు

ఈ ప్రయోగాలను పొద్దుపొడుపున నిర్వహిం చడం జరిగింది పొద్దుపొడిచిన వెంటనే తొలి రాకెట్లు ప్రయోగించడం జరిగింది మరో 20 నిమిషాల అనంతరం రెండవ రాకెట్ ప్రయోగం జరిగింది. సౌర శక్తి ప్రభావాన్ని అధ్యయనం చేయడంకోసం యిలా జరిగింది.

అంతరిక్షం పై పొరలోని వాతావరణ ప్రవర్తనను, భూమిపై దాని ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి యీ ప్రయోగాలు అత్యవసరమైనవని డా॥ పాఖుస్కోవ్ చెప్పారు. ముందు, ముందు భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందనీ, యీ రంగంలో ఉభయ దేశాల శాస్త్రవేత్తల మధ్య సంవత్సరాల తరబడి నెలకొన్న ఉత్తమ సహకారం దిన దిన ప్రవర్ధమానం అవుతుందని ఆయన చెప్పారు.

[సో॥ వా॥]



MCA-PDP-62-Tel



'నకిలీ మనిషి' లో సత్యనారాయణ

సినిమా విశేషాలు -జి. వి. జి.

పసుపు పారాణిలో పైసాయే పరమాత్మ!

చెరువుగట్టు సన్యాసిరావు (నూతన్ ప్రసాద్), మరి కొంతమంది కుర్రాళ్ళు తాటాకు చాపలు వేసుకొని పేకాడుతున్నారు ఒక కుర్రాడు వారపత్రిక చదువుకుంటూన్నవాడల్లా "ఒరే! భద్రాచలం దగ్గర ఒక సాధువు గోదావరిమీద మూడు గంటలు నడిచాడటరా!" అన్నాడు

సన్యాసిరావు పేకముక్కలు కిందపడేసి, "చెటాఫట్ కాయకంతా! ఆయన మూడు గంటలు నడిస్తే, నేను ఆ చెరువులో చాపేసి, మూడు రోజులు ఏకధాటిగా పడుకుంటాను అవున్రా! మాటొక్క రకాల అనేక ఇంజన్‌లు రిపేర్ చేసిన మెకానిక్‌ని పడుకుంటాను కావాలను కుంటే. పందెం వేసుకోండి!" అన్నాడు

ఆ మాటకు అందరూ లేచారు "పంద" అన్నాడొకడు

"ఇది నా పంద నీ పంద కూడా కలిపి ఇలా ఇయ్యి ఇవి నీ దగ్గిరుంచరా!" అంటూ మరొకతని కిచ్చాడు సన్యాసిరావు

"ఊఁ చాపవేసి పడుకో!" తొందర చేశాడొకడు

సన్యాసిరావు చెరువులో చాప వేశాడు అమాంతంగా గట్టుమీద పడుకున్నాడు అతనివంకే గుడ్లప్పగించి చూస్తూన్న అందరూ వంత పలికినట్లు ఒక్కసారిగా "ఇదేమిటి?" అన్నారు తెల్లబోతూ

"ఇదే — బ్రాజమానం, భజగోవిందం అంటేనే అసలు నేనేమన్నాను? చెర్లో చాపేసి పడుకుంటానన్నాను కాని, ఆ చాపమీద పడుకుంటానని అన్లేదుగా? చాప చెర్లో వేశాను గట్టు మీద పడుకున్నాను," అన్నాడు సన్యాసిరావు

"అబ్బా! బలే దెబ్బ కొట్టావే!" అన్నాడు ఓ మధ్యవయస్కుడు

"ఇది మామూలు దెబ్బ కాదు, దేవేంద్రలోకం కనబడే దెందులూరు దెబ్బ!" అంటూ ఆ రెండు నోట్లు తీసుకొని జేబులో పెట్టుకున్నాడు సన్యాసిరావు తర్వాత బీడీ నోట్లో పెట్టుకొని, ఒకతని దగ్గర్నించి అగ్గిపెట్టె తీసుకొని ముట్టించాక అతనికి అగ్గిపెట్టెతోపాటు ఓ అయిదు పైసలు కూడా ఇచ్చాడు "ఎందుకురా, అయిదు పైసలిచ్చావ్?" అని ఆ వ్యక్తి అడగకపోలేదు

"ఎందుకేమిట్రా? ఏలూరు ఎలుగుబంటి ఒరే! అగ్గిపెట్టెలో ఎన్ని పుల్లలుంటాయ్‌రా?"

"నలభై"

"నలభై అయిదు లెంత?"

"రెండు రూపాయలు"

"రెండు రూపాయలొచ్చాయనుకో రోజా సులాగ్గా చచ్చిపోతాది ఈ సన్యాసి చెప్తున్నాడు — బ్రతుకుతెరవు నేర్చుకోరా బట్టతల, సన్యాసీ! అంతా డబ్బులో ఉంది పైసాయే పరమాత్మ!" అంటూ బయుదేరాడు సన్యాసిరావు అందరూ అతను వెళ్తున్నవైపే చూస్తూండిపోయారు

దుర్గా నాగేశ్వరరావు దర్శకత్వంలో కొటికలపూడి గోవిందరావు, ఆకుల బుల్లి అబ్బాయి నిర్మించిన జి బి ఆర్ట్ పిక్చర్స్ "పసుపు - పారాణి" చిత్రంలో మురళీమోహన్, సుజాత, కవిత, రమాప్రభ, పండరీబాయి, నిర్మల, ఝాన్సీ, జయవిజయ, జయమాలిని, గుమ్మడి, రావు గోపాలరావు, నూతన్‌ప్రసాద్, అల్లు రామలింగయ్య, మద్దాలి రామారావు, మల్లాది సత్యనారాయణ, గెస్ట్‌గా ఈశ్వరరావు పాల్గొన్నారు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు దాసం గోపాలకృష్ణ సహనిర్మాతలు కాశీ, సత్యనారాయణ నిర్వహణ బిరదా వెంకటేశ్వరరావు

అమ్మాయి మొగుడు

మామకు యముడు

హీరో కృష్ణ పుట్టిన రోజున (మే 31న) పాటల రికార్డింగ్‌తో ప్రారంభింపబడిన పూంపుహార్ ప్రొడక్షన్స్ వారి పై చిత్రం షూటింగ్ జూన్ 10 నుంచి జూన్ 21 వరకు మైసూరు లలిత మహల్ పేలెస్‌లో జరుగుతుందని నిర్మాణ బాధ్యతను వహించే టి కిశోర్ తెలియజేశారు ప్రముఖ డి ఎం కె నాయకులు, ఇది వరకటి తమిళనాడు ముఖ్య మంత్రులు కీ॥ శే॥ సి ఎన్ అన్నాదురై కథకు డాక్టర్ ఎం కరుణానిధి స్క్రీన్‌ప్లే తయారు చేశారు త్రిపురనేని మహారథి సంభాషణలకర్త ఎం ఎస్ విశ్వనాథన్ స్వరకల్పనలో శ్రీశ్రీ, ఆత్రేయ పాటలు రాశారు గజేంద్రమణి ఛాయాగ్రాహకుడు చిట్టిబాబు సహకార దర్శకుడు కృష్ణ, రజనీశర్మ, రాజ్యలక్ష్మి (శంకరాభరణం), సత్యనారాయణ, నూతన్‌ప్రసాద్, గుమ్మడి, సారథి, జయమాలిని, పుష్పలత పాత్రధారులు "రెండవ షెడ్యూల్ జూలై 21 నుంచి 26 వరకు, మూడవ షెడ్యూల్ ఆగస్ట్‌లో జరుగుతాయి," అన్నారు డైరెక్టర్ అమృతం "అక్టోబర్ 10న రిలీజ్ చేస్తాం," అన్నారు నిర్మాత సెల్వం



daCunha-GCM-26 TL

ఇల్లే స్వర్గంలో ఇలాటి ధర్మం

రజని (మాధవి), లీల (మమత) ఆందోళనగా ఉన్నారు. రజని పెళ్ళి బేడా చూసి, "ఇల్లు వదిలిపెట్టి వచ్చేశావా? హాం! భార్యాభర్తల మధ్య ఇలాంటివి చాలా మామూలు. తప్పు, రజనీ! క్షణికమైన ఉద్రేకంతో చాలా తప్పు చేశావ్. సంసారానికే ముప్పు తెచ్చుకుంటావ్. ఊఁ... తిరిగి ఇంటికి వెళ్ళు," అంది లీల.

"నో... నేను వెళ్ళను. వాళ్ళు మనుషులు కాదు; రాక్షసులు. తాళి కట్టిన దౌర్భాగ్యానికి భార్యమీద చెయ్యిచేసుకునే మగాడు ఒక మగాడా? అతనొక మనిషా? అతని కోసం నా అన్ని ఆశలూ చంపుకోవాలా? వాళ్ళు పడేసే ఇంత తిండితో పాటు — తిట్లూ, తన్నులూ తింటూ అక్కడ పడుండాలా? నో... నో!"

"రజనీ! ఆవేశం తగ్గిపోయినకొద్దీ ఆలోచన వచ్చిపోతుంది. నా మాట విని వెళ్ళు. ప్లీజ్ గోబాక్!"

"నో... ఐ డోన్ట్ గోబాక్. లీలా! ఈ సమయంలో తండ్రి కూడా నన్ను ఆదరించరు. ఇంత లోకంలో నా బాధనీ, వ్యధనీ అర్థం చేసుకునేది, ఆశ్రయమిచ్చేది నువ్వొక్కదానివేనని వచ్చాను. కాదంటే మరో దారి వెతుక్కుంటాను."

"రజనీ! నీ కోపంతో నన్నూ, నా స్నేహాన్నీ కూడా కించపరుస్తున్నావ్. నీ కిష్టమైనా, కష్టమైనా — స్నేహితురాలిగా నేను మంచి అనుకున్నది చెప్పటం నా ధర్మం. చెప్పాను. వినటం, మానటం నీ ఇష్టం. ఏది ఏమైనా — ఈ ఇంట్లోనే కాదు; నా హృదయంలో కూడా ఎప్పుడూ నీకు చోటుంది!"

స్నేహితురాలి హితవును వినక తప్పిందికాదు రజనికి. "లీలా!" అంటూ కళ్ళతోనే కృతజ్ఞతలు తెలుపుకుంది.

అడుసుమిల్లి వెంకటేశ్వరరావు నిర్వహణ, వేంద్రపు శంకరరావు, నెరుసు సూర్యనారాయణ సమర్పణలో డాక్టర్ చీకటి ఆంజనేయులు, దాసరి గోపాలకృష్ణ, శంభంగి అప్పారావు నిర్మించే నటరాజా ఆర్ట్ క్రియేషన్స్ "ఇల్లే స్వర్గం" చిత్రానికి గార సత్యనారాయణమూర్తి, బి. ఎ. (లిట్) దర్శకుడు.

అపర్బాంధవులులో అమ్మకోసం ఆవేశం

వరండాలో ముసలి భూషయ్య (చంద్ర మోహన్) మంచం మీద పడుకొని ఉండగా కొడుకు రాఘవయ్య (శ్రీధర్), కోడలు జానకి (శారద), మనుమరాలు జ్యోతి (హేమ) రావడం చూశాడే గాని, జానకి వెనుక వస్తోన్న భార్య వర్ధనమ్మ (సువాణి)ని గమనించలేదు. ఆనందంతో

"జానకీ, రామ్మా? రాఘవయ్యా, పోయావేంరా?" అన్నాడు భూషయ్య.

...సి, రమ్మని చేతులు చాపాడు

రాఘవయ్య తీక్షణంగా "నాన్నా, జ్యోతికంటే ముందుగా, నీ కన్నకొడుక్కంటే ముందుగా, నీ ఇంటి కోడలి కంటే ముందుగా ఈ గడపలో అడుగు పెట్టవలసింది అమ్మ," అంటూ జానకి వెనుక నిలుచోనున్న వర్ధనమ్మను చూపాడు.

భూషయ్య ముందు తెల్లబోయినా, వెంటనే తమాయించుకొని, "అమ్మ!... నీకెక్కడిదిరా అమ్మ? అద్దెకు తెచ్చుకున్నావా?" అన్నాడు.

"అవును, నాన్నా! తండ్రి పారేసుకున్న బంగారాన్ని కొడుకు అద్దెకు తెచ్చుకున్నాడు."

"అది బంగారం కాదురా! బంగారాన్ని బజారులో పారేసుకునేంతటి వెర్రివాడు కాదు మీ నాన్న. ఆవిడకు ఈ ఇంట్లో అడుగు ... అర్హత ఉంటే, ఏనాడో వచ్చి ఉండేది"

"... మాకూ అక్కర్లేదు."

"... మనిషి కోసం కన్న తండ్రి ...ల్యాన్ని వొదులుకుంటావన్న

...సిన తప్పును కప్పిపుచ్చేందుకు కన్న కొడుకు ప్రేమను, మమకారాన్ని వొదులుకుంటావన్నమాట?"

తండ్రీ కొడుకుల వాగ్వాదం తారస్థాయినందుకోవడం చూసి తల్లడిల్లి పోయిన వర్ధనమ్మ, రాఘవయ్యతో "బాబూ! నా కోసం తండ్రీ కొడుకులు కత్తులు దూయటం దేనికి? నా ఇంటికి నేను వెళ్ళిపోతాను... బాబూ, ఇసుక నుంచి తైలం తీయటం ఎంత కష్టమో — ఆ పెద్దమనిషి నోటితో నిజాన్ని చెప్పించటం అంతే కష్టం, బాబూ!" అంది.

రాఘవయ్య ఆవేశంతో "చూస్తానమ్మా. ఈయన బెట్టు, పట్టుదల ఎన్నాళ్ళో నేను చూస్తాను. పదమ్మా!" అంటూ అందరితో బయలుదేరాడు.

భూషయ్య స్థాణువులా నిలుచుండిపోయాడు.

వై. ఈశ్వరరెడ్డి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఛాయాగ్రాహకుడు వి. ఎస్. ఆర్. స్వామి నిర్మాణ బాధ్యతలు నిర్వహించిన శ్రీ అపర్ణా మూవీస్ "అపర్బాంధవులు" చిత్రంలో గీత, ప్రకపాల, పద్మనాభం, రాళ్ళపల్లి, సాక్షిరంగారావు, మాలి, ఎన్.వి. జగ్గారావు ఇతర పాత్రధారులు. పరుచూరి సంభాషణలకర్త. సత్యం సంగీత దర్శకుడు. డి. వెంకటరత్నం సంకలనకర్త. సరస్వతి కుమార్ సహదర్శకుడు.



'నిప్పులాంటి నిజం' లో మురళీమోహన్, రాజ్య...



మహాలక్ష్మి క్లబ్ నిర్వహించే నాటక పోటీలు

మద్రాసు త్యాగరాయ నగర్‌లోని మహాలక్ష్మి క్లబ్ కల్చరల్ వింగ్ వారు ఆగస్టు 10 నుండి 15 వరకు తొలిసారిగా నాటిక, ఏకపాత్రాభినయ పోటీలను క్లబ్ ఆవరణలో నిర్వహిస్తారు. "ఇవి మద్రాసులోని తెలుగు ఔత్సాహిక నాటక సమాజాల వారికే పరిమితమ"ని కార్యదర్శి ఎం. సత్యనారాయణ తెలియజేశారు.

"ఏగా దగా"

కె. బాలచందర్ దర్శకత్వంలో "గోల్‌మాల్" హిందీ చిత్రం ఆధారంగా కళాకేంద్ర మూవీస్ నిర్మించే హాస్య భరిత చిత్రానికి పై పేరు పెట్టారు. మే 22 నుంచి జూన్ నెలాఖరువరకు మద్రాసులోనే ఒకే షెడ్యూల్లో చిత్రీకరణ ముగిసే ఈ చిత్రంలో రజనీకాంత్, మాధవి, రావుగోపాల రావు, జానకి, నాగేష్, రమణమూర్తి ముఖ్య పాత్రధారులు. గణేష్ పాత్రో సంభాషణలకర్త. ఆత్రేయ గీతాలకు ఎం. ఎస్. విశ్వనాథం బాణీలు కూర్చారు. బి. ఎస్. లోక్‌నాథ్ ఛాయాగ్రాహకుడు.

రగిలే హృదయాలులో నీతులు వేర్పే విచుడు

నవచిత్ర ఇంటర్నేషనల్ వారి "రగిలే హృదయాలు" సెట్‌లో తండ్రి నాగరాజు పాత్రలో నాగభూషణం, కొడుకు మోహన్ పాత్రలో మోహన్‌బాబు చాలా తీక్షణంగా ఉన్నారు.

"ఛఛ! అప్పారాల్ — కూలీ వెధవలముందు నన్ను అవమానం చేశాడు. ఈ నాన్నలకి కొడుకుల పరువులు తియ్యడంతప్ప మరో పని ఉండదేమో!" అని గొణిగాడు మోహన్.

"పొరబడుతున్నావు, మోహన్! కొడుకులకు నాన్నల పరువులు తియ్యడం తప్ప మరో పనిలేదు. అది ఈనాటి లోకధర్మం. ఆ కూలీ వెధవల చేతుల్లో చిక్కుకుని నువ్వు చావుదెబ్బలు తినుంటే, నిన్ను కన్నతండ్రిగా — ఈ ఎస్టేట్ యజమానిగా నా పరువు ఏమై ఉండేదో ఆలోచించావా? మోహన్! లోకంలో నడవడానికి రెండు దోవలుంటాయ్‌రా! ఒకటి న్యాయమైన స్ట్రయిట్ రోడ్డు! మొదటి రోడ్డు తొక్కేవాడికి దూరం నడిచే ఓపిక ఉండాలి. రెండవ రోడ్డు ఎక్కేవాడికి నడవకుండానే గమ్యం చేరే తెలివుండాలి. పదిమందిలో నీ మొహాన ఎవరైనా ఉమ్మేసినా — నవ్వుతూ తుడుచుకునే శాంతం — మనలాగ లోఫర్ పనులు చేసేవాడికి ఉండవలసిన మొదటి లక్షణం. ఇందాక పదిమందిలో తప్పు చేశానని ఒప్పుకుని, నీమీద ఎదురుతిరిగినవాడ్ని రాత్రికి లేపేస్తే, నీ కసి తీరుతుంది."

తండ్రి సలహా నచ్చి, తనయుడు తల పంకించాడు.

కృష్ణ, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, గిరిబాబు, జయప్రద, అంజలీదేవి ముఖ్య భూమికలు నిర్వహించిన "రగిలే హృదయాలు" చిత్రాన్ని ఎం. మల్లికార్జునరావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో సనత్‌బాబు, నారాయణరావు నిర్మించారు.

తాతయ్య ప్రేమలీలలులో తాతయ్య తలపులు


తన కుమార్తె పెళ్ళికి ఆహ్వానించిన రామదాసుకు రెండు వంద రూపాయల నోట్లిచ్చి, "తీసుకెళ్ళి, పిల్లకు గుడ్డలు కొనిపెట్టు," అని పంపించాక రంగయ తాత (నూతన్‌ప్రసాద్), మాణిక్యమ్మ వంక తిరిగి, "మళ్ళీ పెళ్ళిళ్ళ సీజన్ మొదలైంది," అన్నాడు.

"ఏమండీ! మన లక్ష్మికి కూడా పదిహే డేళ్ళొచ్చాయి," అంది మాణిక్యమ్మ (నిర్మల).

"అలాగా! నేనింకా మూడేళ్ళే అనుకుంటున్నానే!"

"మాటలతో మభ్యపెట్టకండి. వాళ్ళమ్మా, నాన్నా బ్రతికుంటే — ఇన్నాళ్ళా పట్టించుకోకుండా ఉంటారా?"

"కొత్తగా పట్టించుకునేదేముంది? అది పుట్టడమే మన జగన్నాధం కోడలుగా పుట్టింది. ఇటు కూతురు బిడ్డ — అటు కొడుకు బిడ్డ, ఎప్పుడనుకుంటే అప్పుడే జరిగిపోతుంది పెళ్ళి."



'సూపర్‌మాన్'లో ఎన్.టి.ఆర్, జయప్రద

"— అని మనమనుకుంటే సరిపోయిందా? వాళ్ళ అభిప్రాయం కూడా తెలుసుకోవాలిగా?"

"నీకీమధ్య చాదస్తం ఎక్కువైంది. జగన్నాధం నా మాటెప్పుడైనా కాదన్నాడా? అన్న కొడుకైనా, కన్నకొడుకులా పెంచి పెద్దచేశానన్న విశ్వాసం వాడికెప్పుడూ ఉంది... డిగ్రీ తీసుకొని ఇంటికి రాగానే, 'ఒరేయ్! నీ పెళ్ళి ఖాయం చేశాను,' అన్నాను. 'పిల్లెవరు, బాబాయ్?' అనడిగాడా? కళ్ళు మూసుకొని రాజేశ్వరి మెళ్ళో తాళి కట్టాడు. వాడి కొడుకూ అంతేనే!" అంటూ ధీమాగా గోడకున్న జగన్నాధం ఫోటోవంక చూశాడు.

ఆ మాటను తనకు అనుకూలంగా అన్వయించుకున్న లక్ష్మి (గీత) సిగ్గుతో గదిలోకి తుర్రుమంది.

బి. ఎ. ప్రసాద్ దర్శకత్వంలో కౌముదీవారి "తాతయ్య ప్రేమలీలలు" చిత్ర నిర్మాత ఎం. ఎస్. రెడ్డి "మోజే ప్రేమనుకునే ఈ తరం కుర్రకారుకు — బుల్లి కారులో తిరిగే ఓ తాతయ్య చెప్పిన కథే," అంటూ టూకీగా ఇతివృత్తం గురించి చెప్పారు. దీప, కవిత, సీమ, శుభ, చిరంజీవి, చక్రపాణి, హరిప్రసాద్, బాలయ్య, కె. వి. చలం, మాడా, సి. హెచ్. కృష్ణమూర్తి ఇతర ముఖ్య పాత్రధారులు. మల్లెమాల రచయిత.

కొత్త సినీ రచయిత కాశీ విశ్వనాథ్

"రామాయణంలో పిడకలవేట", శంభు ఆర్ట్ పిక్చర్స్‌వారి చిత్రానికి సంభాషణలు రాస్తున్న కాశీ విశ్వనాథ్ విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్‌లో ఉద్యోగి 1979–80 లో "ఒక దీపం వెలిగింది" నాటిక ద్వారా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు "మిర్చైతే ఏంచేస్తారు? గరీబీ హటావో, అద్రసు లేని మనుషులు" రంగస్థలంలో కాశీ విశ్వనాథ్‌ను చక్కని రచయితగా నిలబెట్టాయి రచయితే కాకుండా, దర్శకుడు, నటుడు కూడా 'రామాయణంలో పిడకలవేట" చిత్రంలో ఓ ముఖ్య పాత్ర నిర్వహిస్తున్నారు కన్నీటికి కోపొచ్చింది, పాడికన్ను–తడిమనసు", మరో రెండు సబ్జెక్ట్‌లు కట్టా సుబ్బారావు దర్శకత్వంలో తెరకెక్కనున్నాయి

మొగుడు కావాలి

కట్టా సుబ్బారావు దర్శకత్వం నెఱపే చరిత చిత్రవారి పై చిత్రానికి మే 30న తొలి పాటను రికార్డ్ చేశారు చిరంజీవి – గాయత్రి, నూతన్‌ప్రసాద్ – సువర్ణ, రమణమూర్తి – ఎస్ వరలక్ష్మి వగైరా నటవర్గం సత్యానంద్, జె వి రాఘవులు, తార, ప్రకాశరావు, ఆదుర్తి హరనాథ్ ప్రభృత సాంకేతికవర్గం "జూన్ 10 నుంచి హైదరాబాద్‌లో ఒకే షెడ్యూల్‌లో షూటింగ్ ఫినిష్ చేస్తాం," అన్నారు నిర్మాత తమ్మారెడ్డి వి కె

తెలుగులో కొత్తతరహా

పిల్లల మాసపత్రిక

తెలుగులో వస్తున్న అన్ని పిల్లల పత్రికల సైజు-గెటప్‌తో ఆరు రంగుల ఆఫ్‌సెట్ ముఖచిత్రంతో, ప్రతి పేజీలో రెండు రంగుల అందమైన బొమ్మలతో, వినోదభరితమైన పురాణ-జానపద కథలు, పేజీ కథలు, వింతలు-విశేషాలు, శీర్షికలేగాక అదనంగా కడుపుబ్బ నవ్వించే కార్టూన్ కథలు, గిలిగింతలుపెట్టే జోక్సు, కార్టూన్సు, పజిల్స్ గల 16 పేజీల హాస్యపత్రికతోసహా

మిలియన్ జోక్సు

మాస పత్రిక

మీరూహించలేనంత ఆకర్షణీయంగా తయారై ఆగస్టు '80 సంచిక జూలై మొదటి వారంలో విడుదల కాబోతోంది

మీ కాపీ నేడే రిజర్వుచేసుకొనండి

పేజీలు 64 వెల రు 1-50

డిపాజిట్స్ కట్టగలిగిన సమర్థులైన ఏజెంట్లు వివరములకు నేడే సంప్రదించండి

మిలియన్ జోక్సు
29, పిళ్లయార్ కోవిల్ స్ట్రీట్
వడపళని, మద్రాసు - 600 026



'గోల నాగమ్మ'లో కవిత

సినిమా

హాస్య నటుడు ఏచూరి

గతంలో పలు చిత్రాల్లో విభిన్న పాత్రలు ధరించిన ఏచూరి స్వస్థలం కాకినాడ "సర్కస్ రాముడు" చిత్రంలో దాసరి నారాయణరావు రూపొందించిన సీతాలు పాత్ర ద్వారా పలువురి ప్రశంసలందుకున్నాడు డైరెక్టర్ దీపక్, బలం ప్రోత్సాహంతో "సన్నాయి అప్పన్న"లో, విరలాచార్య దర్శకత్వంలో "మదనమంజరి" లో శెట్టిగా, కమలాకర కామేశ్వరరావు దర్శకత్వం నెఱపిన "శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ మహాత్మ్యం"లో కోయనాయకుడు గంటందొరగా, కె ఎస్ ఆర్ దాస్ దర్శకత్వంలో "చేసిన బాసలు"లో ఓ హాస్య పాత్రలో ఏచూరి అంచెలంచెలుగా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నాడు "సీతారాములు, న్యాయం, మహాపురుషుడు" చిత్రాల ద్వారా చక్కని కేరెక్టర్ ఆక్టర్‌గా కూడా నిరూపించుకోబోతున్నాడు

"గూటిలోని రామచిలుక"

విజయ బాపినీడు నేతృత్వంలో పి శివలింగేశ్వరరావు నిర్మించే కె జి పి ప్రొడక్షన్స్ వారి పై చిత్రం ఉద్యోగల్లు, బొడ్డపాడు, వల్లూరిపాలెం, విజయవాడ పరిసర ప్రాంతాలలో పూర్తిగా ఔట్‌డోర్‌లో 30 రోజుల ఒకే షెడ్యూల్‌తో ముగుస్తుంది మురళీమోహన్, మోహన్‌బాబు, నూతన్‌ప్రసాద్, నాగభూషణం, సరిత, నిర్మల, రమాప్రభ, హలం, మమత, జయమాలిని, పొట్టిప్రసాద్, ఈ చిత్ర సంగీత దర్శకుడు చక్రవర్తి నటిస్తున్నారు జంధ్యాల మాటలు, వేటూరి జాలాది, ఉత్సల పాటలు రాశారు అవదపాలైన ఒక బడిపంతులను విద్యార్థులు ఆదుకునే విషయం ముఖ్యాంశంగా కథ అల్లబడింది జి రామమోహనరావు దర్శకుడు

బ్రహ్మముడి

"అక్కినేని నాగేశ్వరరావుగారితో తీయదలచిన చిత్రానికి స్క్రిప్ట్ వర్క్ పూర్తవడానికి మరి కొంతకాలం పడుతుంది. ఈలోగా కొత్తవారితో 'బ్రహ్మముడి' అనే చిత్రం తీయదలచాం. 'స్వప్న' చిత్రంలో దాసరి నారాయణరావుగారు పరిచయం చేసే రాజా, రాంజీ ఈ చిత్రంలో నాయకులు. సెప్టెంబర్, అక్టోబర్‌లలో పాటల కంపోజింగ్, రికార్డింగ్ జరుగుతాయి. నవంబర్ – డిసెంబర్‌లో ఇన్‌డోర్ షూటింగ్, జనవరి – ఫిబ్రవరిలో కాశ్మీర్‌లో ఔట్‌డోర్ షూటింగ్ ఉంటాయి," అని తెలియజేశారు దర్శక నిర్మాత వి. బి. రాజేంద్ర ప్రసాద్. జగపతి ఆర్ట్ పిక్చర్స్ పతాకంలో తయారయ్యే ఈ చిత్రానికి ఆత్రేయ మాటలు, పాటలు రాస్తున్నారు. మహదేవన్ సంగీత దర్శకుడు.

నకిలీ మనిషి

"షూటింగ్ పూర్తయింది. జూన్ నెలాఖరులో విడుదల చేయాలనుకుంటున్నాం," అన్నారు ఎస్. డి. లాల్ దర్శకత్వంలో "నకిలీ మనిషి" చిత్రాన్ని నిర్మించిన రవి చిత్ర ఫిలిమ్స్ అధినేత వై. వి. రావ్. వేలాది కాపీలు విక్రయించబడిన కొమ్మూరి సాంబశివరావు నవల "నేను చావను" ఆధారంగా గొల్లపూడి మాటలు రాశారు. సి. నారాయణరెడ్డి గీతాలకు సత్యం బాణీలు కూర్చారు. ఎస్. ఎస్. లాల్ ఛాయాగ్రాహకుడు. బి. చలం శిల్పి, డి. రాజగోపాలరావు కూర్పు, ఎం. నందకుమార్ – పి. తరణీరావు సహకార దర్శకత్వం, సుందరం – మణి ప్రొడక్షన్ నిర్వహిస్తున్నారు. చిరంజీవి, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రాజనాల, బాలకృష్ణ, మోదుకూరి సత్యం, షూ , జి. ఎస్. స్వామి, సంగీత, కవిత, సునీత, జయమాలిని పాత్రధారులు.

సంధ్యారాగం

నటుడు, కథకుడు గిరిబాబు సమర్పించే మాధవి చిత్రవారి "సంధ్యారాగం" చిత్రం



'ధర్మ చక్రం'లో శోభన్‌బాబు, జయప్రద

షూటింగ్ మే 24న మొదలైంది. ప్రభ, శరత్‌బాబు, గుమ్మడి, గిరిబాబు, సురేంద్ర, రాంబాబు, చంద్ర, జి. వరలక్ష్మి, జి. నిర్మల, విజయవాణి పాల్గొంటున్నారు. అప్పలాచార్య మాటలు, పాటలు రాశారు. రమేష్ నాయుడు, కందస్వామి, రంగారావు, విజయ్ సంగీతం, కూర్పు, ఛాయ నిర్వహిస్తున్నారు. ఎస్. రామచంద్రరావుని దర్శకునిగా నిర్మాత యర్రా శ్రీదేవి పరిచయం చేస్తున్నారు.

వంశీకృష్ణా మూవీస్

పలు అవార్డులు, ప్రశంసలు అందుకున్న "వంశవృక్ష" కన్నడ చిత్రం ఆధారంగా బాపు, రమణ, మహదేవన్ సమ్మేళనంలో తయారయ్యే చిత్రానికి మే 21న రెండు శ్లోకాలు, మే 25న రెండు గీతాలు రికార్డ్ చేయబడ్డాయి. చిత్రీకరణ జూన్ 20న మొదలవుతుంది.

దుర్గా నాగేశ్వరరావు దర్శకత్వంలో కొత్త చిత్రాలు

"ఖుబ్ సూరత్" హిందీ చిత్రం ఆధారంగా ఉదయం ప్రొడక్షన్స్ నిర్మించే చిత్రం షూటింగ్ జూలై 1న సెట్స్‌కు వెళ్తుందని మణియన్, విద్వాన్ లక్ష్మణన్ తెలియజేశారు. ఈ నిర్మాత లిద్దరూ ప్రముఖ తమిళ పత్రికా రచయితలు. హిందీలో రేఖ వేసిన పాత్రను తెలుగులో జయసుధ నిర్వహిస్తుంది. డి. ఎన్. ముఖర్జీ కథకు రాజశ్రీ మాటలు రాస్తున్నారు. చక్రవర్తి సంగీతదర్శకుడు.

"వాయాడి" తమిళ హిట్ చిత్రం ఆధారంగా మణియన్ ఫిలిమ్స్ పతాకంలో మణియన్, విద్వాన్ లక్ష్మణన్, కె. ఎస్. వరదరాజన్ నిర్మించే చిత్రం జూలై ద్వితీయార్ధంలో మొదలెట్టబడుతుంది. తమిళంలో కె. ఆర్. విజయ ధరించిన పాత్రను తెలుగులో సుజాత నిర్వహిస్తుంది. మధురై తిరుమారన్ కథకు రాజశ్రీ మాటలు రాస్తున్నారు. ఎం. ఎస్. విశ్వనాథం సంగీత దర్శకుడు.

పై రెండు చిత్రాలకూ కె. శ్రీహరి ఛాయాగ్రాహకుడు. భాస్కరరాజా శిల్ప దర్శకుడు. బాలు సంకలనకర్త. ఎస్. సి. శేఖర్ నిర్మాణ నిర్వాహకుడు. దశరథరామిరెడ్డి సహకార దర్శకుడు.

"ఉదిరిపూక్కళ్" విజయవంతమైన తమిళ చిత్రం ఆధారంగా రవిరాజ్ ఫిలిమ్స్ కేశవ జయరాం నిర్మించే చిత్రానికి కూడా దుర్గా నాగేశ్వరరావు దర్శకుడు.



'తొలికోడి కూసింది' షూటింగులో డైరెక్టర్ బాలచందర్, ఫొటోగ్రాఫర్ లోక్‌నాథ్, నిర్మాత రంజిత్‌కుమార్, సీమ, జయశ్రీ.



సినిమా

సీతారాములలో ఆలుమగల మధ్య అగాధం

సీత (జయప్రద) విషణ్ణవదనంతో కూర్చొని ఉంది రాము (కృష్ణంరాజు) మెల్లగా వచ్చాడు "సీతా! నువ్వు బాధపడతావని తెలిసే కోర్టుకెళ్ళే ముందు నీ దగ్గర కొచ్చాను," అన్నాడు

సీత ముఖం ఎరుపెక్కింది "వచ్చారు ఎవరితో? ఆ కోతిమూకతో వాళ్ళందరి ముందు గొప్ప చూపించుకోవాలని — కథానాయకుడిలా వెనకేసుకొచ్చారు వాళ్ళందరిముందు నా తలొంచి రాజీ చేసుకుపోదామనుకున్నారు మీరు మీ గొప్ప చూపించుకోవాలనుకున్నప్పుడు — నేను నా గొప్ప చూపించుకోవడంలో తప్పేముంది?"



'తాతయ్య ప్రేమ లీలలు'లో సీమ, నూతన్‌ప్రసాద్

"అందుకే, సీతా, పెళ్ళికి ముందే చెప్పాను— ఒక లాంచీ, ఒక నావ కలిసి ప్రయాణం చెయ్యలేవని"

"నిజమేనండి దానర్థం అప్పుడు తెలుసుకోలేక పోయాను ఇప్పుడు తెలుసుకుంటున్నాను నావకి చిన్న సందు దొరికితే చాలండి — ఎట్లైనా తప్పించుకుంటుంది కాని, లాంచీ దాని బరువు అది మోసుకోలేక, అటు పోటు తట్టుకోలేక మధ్యలోనే మునిగిపోతుందండి మీరు మాత్రం నావలా తప్పించుకున్నారు నన్ను మాత్రం ముంచేశారు"

దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంతో జయకృష్ణ నిర్మించిన జయకృష్ణా మూవీస్ "సీతారాములు" చిత్రం హీరో కృష్ణంరాజు సమర్పణ



SIMOES/BOI/3/80A TL


ఎందుకంత
నాకోసం శ్రమ తీసికొని
యిప్పుడు ఫిల్టర్ కాఫీ
తయారుచేశావు?
అదేంకాదు...
ఇది రికోరి
ఇన్‌స్టెంట్
రికరి®
ఇన్‌స్టెంట్
Ricory
STORAGE JAR OFFER
A COFFEE CHICORY BLEND
RICORY
M-STRENGTH
A COFFEE CHICORY BLEND
ఇది ఫిల్టర్
కాఫీ వలెనే యెంతో
రుచిగా ఉంటుంది కాబట్టి
తేడాచెప్పడం చాలాకష్టం.
నెస్ కఫే ఉత్పత్తిదార్లనుండి-ప్రపంచమంతటా కాఫీ శ్రేష్ఠత తెలిసినవారు
SAA/FSL/R/1135



Rediffusion/DIL/1003 TL



మున్నా భారతి

అదొక అందమయిన గులాబీరంగు బంగళా ఆ బంగళా ముందున్న ఆవరణంతా, రకరకాల పూల చెట్లతో నిండి ఉంది ఆ చెట్ల మధ్య అమర్చిన చిన్న, చిన్న బల్బులు నక్షత్రాల్లా మెరుస్తున్నాయి పూల మీదనుంచి తేలివస్తున్న చల్లని గాలి మనస్సును ఆహ్లాదపరుస్తూంది. వెలుగుతున్న ట్యూబ్ లైట్ల కాంతితో, ఆబంగళా ఇంద్ర భవనంలా కనుపిస్తుంది చూసేవారికి.

సిటీలో పేరు పొందిన బిజినెస్ మ్యాగ్నెట్ వినోద్, తన పుట్టిన రోజు సందర్భంగా, ఆరోజు తన ఫ్రెండ్స్ అందరికీ పార్టీ ఇస్తున్నాడు.

ఆహ్వానితుల కోసం, ఆరుబయట చెట్ల మధ్య కుర్చీలు వేసారు

హడావుడిగా తిరుగుతూ, అటువైపు వచ్చిన వినోద్, భార్య మోహినిని చూసి "నువ్వింకా తయారవ్వలేదేం? నా ఫ్రెండ్స్ వచ్చే టయమయింది, త్వరగా తయారవు " అన్నాడు.

"మీ ఫ్రెండ్స్‌ను ఆహ్వానించటానికి, నేను తయారయ్యే ఉన్నాను." నవ్వుతూ అంది మోహిని.

"ఏమిటే, ఈ వెంకటగిరి మామూలు చీర కట్టుకుని గుర్రం తోకలా వేళ్ళాడుతున్న ఈ జడతో, వాళ్ళ ముందుకు వస్తావా ?"

"ఏం ? ఎందుకలా ఆశ్చర్యపోతారు ? మీ హడావుడి చూస్తుంటే, పార్టీకి వచ్చేది మనలాంటి మనుష్యులు గాక, దేవలోకం నుంచి దేవతలు దిగి వస్తున్నట్టుగా ఉంది." హాస్యంగా నవ్వుతూ అంది మోహిని.

"మోహినీ ! త్వరగా వెళ్ళి, నేను బెంగుళూరు నుంచి తెచ్చిన, గులాబీరంగు జార్జెట్ చీర కట్టుకుని, ముడి చుట్టుకుని రా. త్వరగా వెళ్ళు."

భర్త మాటలకు, పెద్దగా నవ్వింది మోహిని.

"ఎందుకలా నవ్వుతావు ?"

"లేకపోతే ఏమిటండీ ? ఇంకా నయం జుట్టంతా కత్తిరించుకుని, చీర మార్చి గౌను వేసుకుని రమ్మనలేదు "

"ఏం గౌను వేసుకుంటే తప్పా ?"

"అబ్బే, తప్పేం లేదండీ ! చూడండీ, మనం ఉంటున్నది అమెరికాలో కాదు, ఇండియాలో "

"మోహినీ ! ఇప్పుడు నీతో వాదనకు దిగే తీరిక లేదు నాకు వాళ్ళు వచ్చే టయమయింది వెళ్ళి త్వరగా తయారవు."

"ప్లీజ్ ! నేను వాళ్ళ మధ్యకు రాలేనండీ నేను లోపల ఉంటాను రంగయ్యా, రాము, పనిమనిషి వీళ్ళంతా మీ ఫ్రెండ్స్‌కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చూస్తారు "

"ఎందుకు మోహినీ, ప్రతిసారీ నన్నిలా విసిగిస్తావు ? ఎన్నిసార్లు చెప్పినా, నీ ధోరణి మార్చుకోవు నీకు తెలియకపోయినా, నలుగురినీ చూసయినా నేర్చుకోవాలి "

"ఈ ఒక్క విషయంలో, నన్ను బలవంతం చెయ్యకండి "

"మోహినీ ! మనింటికి, నా ఫ్రెండ్స్‌ను పార్టీకి పిలిచి నువ్వు బయటకు రాకుండా, లోపల కూర్చుంటే వాళ్ళేమనుకుంటారు ? నన్ను గురించి ఎంత తేలికగా అనుకుంటారో తెలుసా ? నేను నాగరికత తెలియనివాణ్ణి అనీ, భార్య నలుగురి మధ్యకూ రావటం సహించలేని సంస్కారహీనుణ్ణి అని అనుకుంటారు వాళ్ళంతా అలా అనుకుంటుంటే, నాకెంత బాధగా ఉంటుంది ?"

"ఏమండీ ! నాకు తెలియక అడుగుతున్నాను భార్య, పరాయి మగాళ్ళ కెదురుగా కూర్చుని, భర్తతో బాటు, భార్యకూడా విస్కీ బాటిల్స్ ఖాళీ చెయ్యటం మీ దృష్టిలో పరువుగల వాళ్ళు చేసే పనా ? మన నాగరికతనూ, మన సాంప్రదాయాలను మరిచిపోయి, నాగరికత అన్న ముసుగు తగిలించుకుని, ఆ మేలిముసుగు చాటున, ఆడా మగా తేడా తెలియకుండా విచ్చలవిడిగా ప్రవర్తించటమేనా సంస్కారం ? ఏమండీ ! మన పనిమనిషి తన కొడుక్కు ప్రాణం మీదకు వచ్చిందని, మీ కాళ్ళా, వేళ్ళా పడి కన్నీటితో ప్రాధేయ పడినా, రెండు వందలు పనిమనిషికి ఇవ్వటానికి వెనకాడిన మీరు, ఒక్కరోజు మీ ఫ్రెండ్స్‌కు పార్టీ ఇవ్వటం కోసం, రెండు వేలు ఖర్చు పెట్టటం మానవత్వమా ?"

"రోజంతా, తన రెక్కల్లోని శక్తినంతా మనకోసమే ధారపోస్తున్న పనిమనిషికి, రెండు వందలు ఇచ్చినట్టయితే, దాని ఒక్కగానొక్క కొడుకు చచ్చిపోయేవాడు కాదు. మందులు ఇప్పించుకోవటానికి, డబ్బులేక తన కొడుకును చేతులారా చంపుకుంది అభాగ్యురాలు." వేదనగా అంది మోహిని

"మంగమ్మ కొడుకు చచ్చిపోయాడా ? పోనీలే, మన దేశంలో జనాభాకేం తక్కువలేదు. పోయేవాళ్ళు పోతూవుంటే, పుట్టేవాళ్ళు పుడుతూ వుంటారు వాడు పోయినందువల్ల వచ్చిన నష్టం ఏంలేదు. ఉన్నా, మంగమ్మ వాడిని చదివించి ప్రయోజకుణ్ణి చేయలేదుకదా ? వాడు కూలీ చేసుకునో, ముష్టి ఎత్తుకునో బ్రతకాలి. ఇలాంటి చెత్త విషయాలన్నీ పట్టించుకుని మనస్సు పాడు చేసుకోకు వెళ్ళి త్వరగా తయారయి రా "

"మీ ఫ్రెండ్స్ మధ్యకు రావాలంటే, నాకు సిగ్గుగా ఉంటుంది నేను రాలేను."

"ఛీ, రాను, రాను నువ్వు మరీ చిన్నపిల్లలా ప్రవర్తిస్తున్నావు నీకంటే పశువు నయం ఒక్క దెబ్బతోనయినా చెప్పింది అర్థం చేసుకుంటుంది నువ్వు అంతకంటే కూడా హీనం నీ సంగతి తెలిసీ, నీకు నచ్చజెప్పాలని ప్రయత్నించటం నా తెలివితక్కువ. మన అలవాట్లుకూడా, మన స్టేటస్‌కు తగినట్టుగా ఉండాలి " అంటూ కోపంగా అవతలకు వెళ్ళాడు వినోద్

ఊహించని ఆ సంఘటనకు, కొయ్యబారిపోయినట్టుగా అలాగే నిల్చుండిపోయింది మోహిని

* * *

రాజా, మోహినీ వాళ్ళింట్లో నౌకరు. అయిదు సంవత్సరాలుగా ఆ ఇంట్లో పనిచేస్తున్న రాజా, మోహినిని యజమానురాలులాగా కాకుండా, సొంత అక్కలా చూస్తాడు. మోహిని కూడా రాజును ఎంతో అభిమానంగా చూస్తుంది

రాజకున్నది ఒకే ఒక చెడు అలవాటు మోహిని వాళ్ళ తోటమాలి రంగన్న, రాజాకు తాత అవుతాడు రాజా ఇంటి పనులూ, బజారు పనులూ చూస్తాడు. రంగన్న తోటపని చూస్తూ, తాతా, మనవడూ ఇద్దరూ కలిసి, ఆ బంగళా వెనకవైపున ఉన్న, చిన్న రేకుల గదిలో ఉంటారు. రాజా పుట్టగానే తల్లిని, అయిదేళ్ళ వయస్సులో

అంగ్రడీని పోగొట్టుకుని తాత నీడకు చేరుకున్నాడు. మోహిని ఆ ఇంటి కోడలిగా రాకముందునుంచీ, రంగన్న, రాజు ఆ ఇంట్లో పనిచేస్తున్నారు.

ఏ ఆత్మీయతకూ నోచుకోని రాజు, తనమీద అభిమానం చూపిస్తూ, ఆకలి తెల్సుకుని తన కడుపునిండా అన్నం పెట్టే మోహిని అంటే అంతులేని గౌరవం అభిమానం. రంగన్నకు ఎంతో కాలంనుంచి నాటుసారా తాగే అలవాటుంది.

వాళ్ళ తాతకు తెలియకుండా, అప్పుడప్పుడూ ఆనాటు సారా రుచి చూస్తుంటాడు రాజు. ఈ విషయం మోహినికి తెలిసి ఒకటి రెండు సార్లు మందలించింది కూడా.

* * *

ఆహ్వానితులు అంతా వచ్చారు. పార్టీ మొదలయింది. అప్పటి వరకూ, భర్త బలవంతం మీద వాళ్ళ ఎదురుగా కూర్చున్న మోహిని, పార్టీ మొదలవ్వగానే, ఆ వాసనకు కడుపులో తిప్పినట్టు వాంతి వచ్చినంత పని అవ్వటంతో, అక్కడ కూర్చోలేక లోపలకు వచ్చింది.

పార్టీ మొదలయి, దాదాపు గంట కావస్తోంది. తాగుతూ, తింటూ ఉన్నారు అంతా. హాలులో కూర్చున్న మోహిని దగ్గరకు వచ్చాడు రాజు.

"అమ్మగారూ ! మీరు ఒకసారి వరండాలోకి రండి."

"ఎందుకు రాజూ ?"

"చెబుతానుగా ముందు రండి."

రాజు వెంట, మోహిని కూడా వరండాలోకి వచ్చింది.

"అమ్మగారూ ! అటు, అయ్యగారి వైపు చూడండి. అయ్యగారి ప్రక్కన కూర్చున్న ఆమె, మన అయ్యగారి బుజాల మీద చేతులు వేసి మాట్లాడుతుందేమిటి ? ఆమె తాగుతున్న ఎంగిలి విస్కీ గ్లాసు, అప్పుడప్పుడు అయ్యగారి నోటికి అందిస్తుంటే, ఆమె ఎంగిలి విస్కీ అయ్యగారు తాగుతున్నారు. ఆమెకు తెలియక పోయినా, అయ్యగారు ఏమిటి అలా చేస్తున్నారు ?"

రాజు మాటలకు, భర్త కూర్చున్న వైపు చూసింది మోహిని. విస్కీ మత్తులో మునిగి ఉన్నాడు వినోద్. అతని పక్కన కూర్చున్నామె, ఇంచుమించుగా వినోద్ బుజాలపై వరిగి కూర్చుంది. వినోద్, ఒక చేయి ఆమె బుజంమీద వేసి, మరోచేత్తో ఆమెకు విస్కీ గ్లాసు అందిస్తున్నాడు. ఆ దృశ్యం చూడగానే, మోహిని గుండెల్లో అగ్ని జ్వాలలు రేగాయి.

"అమ్మగారూ, ఆ కూర్చున్నామెకు మొగుడు లేడా ? అలా ప్రవర్తిస్తోంది ?"


"ఉండే ఉంటాడు. ఆ మొగుడు కూడా, ఇలాంటి మరో పార్టీలో, మరో అమ్మాయికి విస్కీ గ్లాసు అందిస్తూ ఉంటాడు. వాళ్ళంతా హైసొసయిటీ వాళ్ళు. వాళ్ళు ఎలా ప్రవర్తించినా ఎవరూ తప్పు పట్టరు. ఇలాంటి పనులు చేయటమే ఇప్పటి మన నాగరికత." అంటూ ఆ దృశ్యాన్ని పదే పదే చూడలేక, లేచి హాలులోకి వచ్చింది.

"బాధపడకండి అమ్మగారూ."

"ఇలాంటి దృశ్యాలు చూడటం నాకలవాటయి పోయిందిగానీ, నువ్వేమిటి ఇలా వచ్చావు ? అక్కడ పనులు ఎవరు చూస్తారు. వెళ్ళు. అక్కడ ఏం కావాలో చూడు."

"ఒక పొరపాటు పని చేసాను అమ్మగారూ. ఎప్పుడయినా, మా తాతతాగే నాటుసారా రుచిచూసే వాడిని. అలాంటిది, ఈరోజు అయ్యగారు ఫ్రెండ్స్ కోసం ప్రత్యేకమయిన బాటిల్స్ తెప్పించేసరికి, దాని రుచి ఎలా ఉంటదో చూడాలని బుద్ధిపుట్టి, వాళ్ళు తాగి వదిలేసిన, సీసాల్లోని విస్కీనంతా గ్లాసులోకి వంచుకుని తాగాను. కళ్ళు తిరుగుతున్నాయి. అక్కడ ఉంటే, కింద పడిపోతానేమో అని భయం వేసి ఇలా వచ్చాను. ఈ పని నేను కావాలని చెయ్యలేదు అమ్మగారూ. దీని రుచి ఎలా ఉంటదో చూడాలని, ఈ పాడుపని చేసాను."

"ఎంతపని చేసావు రాజూ. ఇది నీ తప్పు కాదురా. నీ ఎదురుగా తాగటం మీ తాత తప్పు. చిన్నపిల్లలు కదా అని, పెద్దవాళ్ళు పిల్లల్ని గురించి పట్టించుకోకుండా వాళ్ళ ఇష్టమొచ్చినట్టు వాళ్ళు చేస్తారు. వాళ్ళను అనుకరించి పిల్లలు పాడయి పోతుంటారు."



గవర్నమెంట్ సోప్ ఫ్యాక్టరీ, బెంగుళూరు వారి విశిష్ట ఉత్పత్తి మార్కెట్ చేయువారు మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగుళూరు. MCA-MSS-61-Tel

- ధర్మపథం -

మోక్షసాధనములు

కొందరు ముక్తిని సాధించడంకోసం జపాలు చేస్తారు తపస్సులు చేస్తారు స్తోత్రాలు పఠిస్తారు పూజలాచరిస్తారు అయితే – ఇవేవీ మోక్షాన్ని ప్రసాదించలేవు మోక్షాన్ని సాధించడానికి ఇవి ఉపయోగించవు

అయితే – మోక్షం పొందాలంటే ఏవికావాలి? అనే ప్రశ్న కలుగుతుంది దానినిగూర్చి శ్రీ శంకర భగవత్పాదులే కుప్తంగా ఒక శ్లోకంలో ఇలా ఉపదేశించారు -

"మోక్షస్య హేతుః పరమో నిగద్యతే
వైరాగ్య మత్యంత మనిత్య వస్తుషు,
తతః శమశ్చాపి దమ స్తితిక్షా
న్యాసః ప్రసక్తాఖిల కర్మణాం భృశమ్"

అనిత్యాలైన లౌకిక వస్తువు లన్నింటి యందును వైరాగ్యం కలిగి ఉండుట మోక్షానికి ప్రధానమైన హేతువు తర్వాత కావలసినవి మనోనిగ్రహము (శమము), ఇంద్రియ నిగ్రహము (దమము) న్నూ, సహన (ఓరిమి) యు, కామ్య కర్మముల నన్నింటిని విడచుటయును కావలెను ఈ అయిదు సాధనములూ అవసరమే అయినా, లన్నింటిలోనూ ముఖ్యమైనది వైరాగ్యం. అది లేనప్పుడు తక్కినవి అలవడడం సాధ్యంకాదు

అనిత్యాలైన లౌకిక పదార్థాలన్నింటినీ నిత్యాలని భ్రాంతిపడతూ ఉన్నంతకాలం, వాటిపైని అమితమైన ఆసక్తి ఉంటుంది కాని వైరాగ్యం ఉండదు లౌకికాలపయి విరక్తి కలిగితేనే కాని ముక్తిని గురించిన ఆలోచనగాని, ఆసక్తిగాని ఉండవు.

పయి వైరాగ్యంతోపాటు మనోనిగ్రహం, ఇంద్రియ నిగ్రహం కూడా కావాలి మనస్సును, ఇంద్రియాలను నిగ్రహించకపోతే, అవి తిరిగి అనిత్యాలపైకి ప్రసరించి, వైరాగ్యం దెబ్బ తింటుంది శమ దమములతోపాటు సహనశక్తి కూడా ఉండాలి ఏవైనా శ్రమలుగాని, కష్టాలుగాని కలిగినప్పుడు క్రుంగిపోకుండా వాటిని సహించగలిగి ఉండాలి అవి తనకు కలగలేదనియే భావించి ఉండాలి ఆ విధంగానే కామ్యకర్మలను విడిచి పెట్టాలి అంటే – ఏదయినా కోరికను మనస్సులో పెట్టుకొని, అది నెరవేరడానికి తగిన కర్మలను చేయడం కూడదు కోరికతో కూడిన కర్మలే కామ్య కర్మలు కోరికలు లేకుండా చేసే కర్మలను ఆచరించుటలో నిషేధం లేదు వాటిని ఆచరించవలసినదే! ఈ విషయాన్నే శ్రీకృష్ణ భగవానుడు "కర్మణ్యేవాధికారస్తే" అని "మా కర్మ ఫలహేతుర్భూః" అనిన్నీ తెలియజేశాడు

మోక్షం కోరేవారికి పైన చెప్పిన సాధనా లయిదూ ఎంతో అవసరమని గ్రహించాలి

- బులుసు వేంకటరమణయ్య

"అయ్యగార్కి, ఏం కావాల్సొచ్చినా నిన్నే పిలుస్తారు కదా? ఇప్పుడు ఎలా? అక్కడ కావాల్సినవి ఎవరు అందిస్తారు? రాజా, ఈ సమయంలో నువ్విలాంటి పని చేసావని తెలిస్తే, అయ్యగారు నిన్ను బ్రతకనిస్తారా? వెళ్ళి, అయ్యగార్కి కనుపించకుండా ఎక్కడో పడుకో, నేనేదో చెబుతాను"

"అమ్మగారూ, అయ్యగార్కి తెలిస్తే నిజంగా నన్ను బతకనియ్యరు ఇప్పుడెలా?"

"రాజా! ఎందుకురా, నువ్వుకూడా ఆ పాడు అలవాటు చేసుకున్నావు?"

"ఈ ఒక్కసారికి, నన్ను క్షమించండి ఇంకెప్పుడూ, ఈ పాడు పని చెయ్యను"

"నువ్వు, తాగిన ప్రతిసారీ ఇలాగే చెబుతున్నావు"

"లేదమ్మగారూ ప్రమాణంచేసి చెబుతున్నాను ఇంకెప్పుడూ ఈ పని చెయ్యను నా మాట నమ్మండి. నాకు మిమ్మల్ని మించిన దైవం లేదు మీమీద ప్రమాణంచేసి చెబుతున్నాను ఇక తాగను ఈ ఒక్కసారికి నేను తాగానని అయ్యగార్కి తెలియనియ్యకండి" మోహిని చేతులు పట్టుకుని, కన్నీటితో ప్రాధేయపడుతూ అన్నాడు రాజా

విస్కీ గ్లాసుల్లో కలపటానికి, ఐస్‌ముక్కలు కావాల్సి రాజును ఎన్నిసార్లు పిలిచినా పలకకపోవటంతో, వాటిని తెమ్మని చెప్పటానికి, రాజా కోసం తనే లేచివచ్చాడు వినోద్ అదే సమయంలో మోహిని చేతులు పట్టుకుని ప్రాధేయపడుతున్నాడు రాజా ఆ దృశ్యం చూడగానే వివేకాన్ని కోల్పోయాడు వినోద్.

"రాస్కెల్, అమ్మగారి చెయ్యి పట్టుకోవటానికి నీకెంత ధైర్యంరా?" అంటూ, రాజును ఇష్టంవచ్చినట్టు కొట్టాడు వినోద్

"బాబుగారూ! అమ్మగారు నాకు తల్లిలాంటి

గురివింద

వారు. నేను తాగాను ఆ సంగతి మీకు తెలిస్తే నన్ను బ్రతకనియ్యరు అందుకే, మీకు తెలియనివ్వవద్దని, అమ్మగారి చేతులు పట్టుకుని బతిమాలుతున్నాను అంతే బాబుగారూ" ఏడుస్తూ చెప్పాడు రాజా.

అయినా వినిపించుకోకుండా, కొట్టాడు వినోద్ తాగిన మైకం, వినోద్ కొట్టిన దెబ్బలూ, రాజును స్పృహకోల్పోయేలా చేసాయి.

"మోహినీ! మన అంతస్థు ఏమిటి? వాడి అంతస్థు ఏమిటి? వాడు తాగటం, ఆ తాగుబోతు వెధవ నీచేతులు పట్టుకుని ప్రాధేయపడటమా? అయినా పనివాడికి అంత చనువివ్వటం ఏమిటి?" కోపంగా అరిచాడు వినోద్

"ఏమండీ! ఈ ఇంట్లో, వాడు నా తమ్ముని లా ఉంటున్నాడు అందుకే, ఆ చనువుతోనే నా చేతులు పట్టుకున్నాడు"

"నోర్ముయ్యి"

"నేనేదో చేయరాని నేరం చేసినట్టుగా ఎందుకలా అరుస్తారు? తాగటం వాడు చేసిన నేరమే మరి మీరు చేస్తున్న దేమిటి? మీరూ

మంచి
* కవిత్వం
* విమర్శ
* కథలు
చదవాలంటే
భారతి

తాగుతున్నారుగా? మీరు తాగుబోతులు కాదా? తమ్ముడిలాంటి వాడు, నా చెయ్యి పట్టుకుంటేనే, మీకంత బాధ అనిపించింది కదా పార్టీ పేరుతో తప్పతాగి, పరాయి ఆడదాన్ని భుజంమీద పడుకోపెట్టుకుని, ఆవిడకు విస్కీ తాగించటం తప్పుకాదా? ఆడా, మగా తేడా లేకుండా తాగుతూ, తూలుతూ ఎవరు ఎవరికి పెళ్ళామో, ఎవరు ఎవరికి మొగుడో తెలియకుండా ప్రవర్తించే మీకు తమ్ముడిలాంటి రాజా నా చెయ్యి పట్టుకుంటే అంత తప్పుగా కనుపించిందా?"

"వాడు ఏం నేరం చేసాడని, వాడిని అన్ని దెబ్బలు కొట్టారు? ఒకర్ని విమర్శించేముందు, ఎవరికివాళ్ళు ఆత్మవిమర్శ చేసుకోవాలి"

"మోహినీ! చేసిన సిగ్గుమాలిన పని చాలక, పనివాడిని వెనకేసుకొచ్చి మాట్లాడుతున్నావా?"

"మీలా, సిగ్గుమాలిన పనులు నేనేం చేయటం లేదు"


"ఇది సిగ్గుమాలిన పనికాదా? ఒక పనివాడు, నీ చేయి పట్టుకోవటమా?"

"మీరు, నా కళ్ళెదుటే మరో ఆడదాన్ని భుజంమీద పడుకోబెట్టుకుంటే, తప్పులేదుగానీ తమ్ముడిలాంటివాడు నా చేయి పట్టుకుంటే తప్పుగా కనుపిస్తోందా మీకు?"

"నోర్ముయ్యి వాడు నీ చెయ్యి పట్టుకున్న దృశ్యమే నా కళ్ళలో కనుపిస్తుంటే, నిన్ను గొంతు నులిమి చంపాలన్నంత ఆవేశం వస్తోంది." అంటూ, ఆపుకోలేని కోపంతో మోహిని చెంప ఛెళ్ళుమనిపించాడు

ఊహించని ఆ సంఘటనకు, అవాక్కయినట్టుగా అలాగే నిల్చుండిపోయింది మోహిని భార్య ముఖంలోకి చూడలేక తలవంచుకుని అవతలకు వెళ్ళాడు వినోద్

మోహినికి, భర్త కొట్టిన చెంపదెబ్బకంటే, గురివిందలాంటి అతని ప్రవర్తనే, ఎంతో బాధనిపించింది.



ఎక్కువ పొదుపు మరియు తెలుపు కావాలంటే
సబ్బుల మాట మరవండి, తెండి
సూపర్ 777 డిటర్జెంట్ బార్
★ సబ్బుకంటే $1\frac{1}{2}$ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది, ఎక్కువ పొదుపునిచ్చునది!
★ ఆప్టికల్ వైటనర్ తో కూడినది!!
ప్రపంచప్రు నం.1
డిటర్జెంట్
ఉతికే బార్
సూపర్ 777
మురికికి ముప్పు,
మెరుపుల
తెలుపు
SWASTIK
SUPER
777
detergent washing bar
Shilpi DM 13A/80 Tel

బొమ్మల మహాభారతం — సంజయ రాయబారం — మండపాక సీతారామాంజనేయులు

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]


శక్తివంతమైనది
SUPER POWER
Chek
DETERGENT POWDER
1 Kg.
Made in India
DETERGENTS INDIA LTD
MAX PRICE Rs. (TAXES EXTRA)
DATE PACKED
NET WT WHEN PACKED 1 Kg.
సూపర్ పవర్
చెక్
తళతళలాడే
తెలుపునిచ్చే డిటర్జెంట్ పౌడర్.
రోజూ బట్టలు ఉతికే పని చాల సమయం తీసుకొంటుంది.
మీకు కావలసింది త్వరగా పని చేసే డిటర్జెంట్ పౌడర్ మాత్రమే.
చెక్ యొక్క సూపర్ పవర్ ఫార్ములా బట్టల లోనికి చొచ్చుకొని
పోయి ఏటువంటి మురికినైనా అతి సులువుగా తొలగిస్తుంది.
చెక్ మీ బట్టలకు అధిక తెల్లదనాన్నిస్తుంది.
మరింత తెల్లదనం కోసం
చెక్ తో ఉతకండి, తేడా చెక్ చేయండి
1 కి.గ్రా. రూ 12.37 (పన్నులు అదనం)
amc/DIL/480P

సినిమా తారలు

నేటిమేటి సినీతారలు శ్రీదేవి,సుజాత,జయసుధ,జయప్రదలఫోటోలసెట్టు కావాలంటే 5రూ.లు. కేవలం ఒకఫోటో కావాలంటే రూపాయున్నర. పాత కొత్త సినీతారల,దర్శకుల రచయితల, నిర్మాణసంస్థలఅడ్రసులు, ఫోన్‌నెంబర్లుగలపుస్తకంకావాలంటే2రు.లు ఈక్రింది అడ్రసుకు మనిఆర్డరుచేయండి.

వై. కె. మూర్తి,

దాసరి వారి వీధి. విజయవాడ-2

Suvarna

హస్తప్రయోగము - నపుంసకత్వము

సెక్సు హాస్పటల్



దుర్బలత్వాలకు లోనై దాంపత్యసౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రతించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు

(సెక్సుస్పెషలిస్టు) N.D.F.N.F.U(CEYLON) R.A.M.P

గవర్నరుపేట..మ్యూజియంరోడ్..విజయవాడ.2.(A.P.)

ముఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స

VTS/P/84

కార్టూన్‌లు పంపేవారికి మనవి

కార్టూన్‌లతోపాటు స్వంత చిరునామాగల స్టాంపులు అతికించిన కవరుపెట్టి సంపాదకుడు, ఆంధ్ర సచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-3. అన్న చిరునామాకి టపాలో పంపాలి. వీటి పరిశీలనకు కనీసం 6నుంచి 8వారాలు పట్టవచ్చును. ఈలోగా, నేరుగా కాని, టపాలోగాని వీటిపై ఉత్తరప్రత్యుత్తరాలకు తావు ఉండదు. కార్టూన్‌లు 'టపా'లో పోయినా, దారితప్పిపోయినా సంపాదకుని బాధ్యత వుండదు. ప్రత్యేక సంచికలకు కార్టూన్‌లు పంపేవారు కవరుమీద ఆ సంచికపేరు ఉదహరించాలి. ఈ కార్టూన్‌లకికూడా పై నిబంధనలు వర్తిస్తాయి.

సం.

ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

ప్రభాకర్. - జనగామ

ఏ పత్రికలో చూసినా, ఏ సినిమాలో చూసినా ప్రేమపై కథలు తప్ప మంరొకటి కనిపించడం లేదు. ఈ యువతరం కోరుకునేది ప్రేమేనా!

ఆం· పిరైతే— బాధ్యతలు లేని ప్రేమ ! డ్యూయెట్లు పాడేసి, ప్రేయసిని ఎంత అసభ్యంగా వీలైతే అంత అసభ్యకరంగా మాటలతో. చేతలతో మగ్గనుగ్గు చేసేసి, అమ్మా నీ కొడుకు నీ మాట కెదురు చెప్పలేడమ్మా, అని తల్లి చూసిన సంబంధం చేసేసుకుని—క్షమించురాధా! నేను నిస్సహాయుణ్ణి. నా అమ్మ నా చేతులు కట్టేసింది [లేకపోతే ఇంకో రెండు డ్యూయెట్లు పిచ్చిలైజ్ చేయునా] అనేస్తే— అంతే! హీరోయిన్లు వ్యాంపులు చేయని చేష్టలు చేయడం, విలన్ల కంటే కనిష్టంగా హీరోలు ప్రవర్తించడం— ఇవన్నీ ప్రేమ ! కర్మ. లవ్ ఈజ్ మెనీ స్పెండర్ థింగ్ అన్నదానికి అర్థం ఇలా తయారవడం— మరెవరు కారణమో మీరే చెప్పండి ?!

ఎస్. ఎస్. - మా వేషం

సృష్టిలో ఆడది గొప్పదా ? మగవాడా ?

ఆడదే— సృష్టికి ప్రతిసృష్టి చేయగలది.

నేటి నవలారంగంపై మీ అభిప్రాయం?

వ్రాయడం మా వంతు. అచ్చు వేయడం పత్రికలవంతు. చదివితే చదవడం మీ వంతు. [నయం! ఇష్టమైతేనే చదివేహక్కు మీకుంది!

వెంకట్. - ఉరవకొండ

మీరు మనభాషపట్ల చూపే ఉదాసీనత, పరభాషల పట్ల చూపే అధిక ప్రేమ పొరుగింటి పుల్లకూర రుచి అనే సామెతను గుర్తుచేస్తుంది రామలక్ష్మిగారూ !

భాషాభిమానం వుండాలేగాని భాషాభిమాన్యం కూడదని భావిస్తున్నాను !

ఎ. ఎస్. ఆర్. - పార్వతీపురం

ఉద్యోగం చేస్తున్న స్త్రీ భర్తని లక్ష్యపెట్టదని అంటుంది సంఘం. అలాంటి స్త్రీపై మీ అభిప్రాయం ?

ఆడదెప్పుడూ అలక్ష్యంగా వుండదు— దెబ్బతినేది తనూ తన పిల్లలే కనుక. ఇక అన్ని కావసరాలకి ఆమెపై ఆధారపడటమే కాదా ఆమెనో మనిషిగా చూడని వ్యక్తిని లక్ష్యపెట్టడం ఎందుకు? మీరే అలాంటి స్థితిలో వుంటే— లక్ష్యపెడతారా ?!

వై. పి. ఎల్. - పెండేకల్లు

నేటి యువతీ యువకులు చాలా మంది— పెళ్ళికాకముందే వేరింటి కాపురాన్ని గురించి ఆలోచిస్తున్నారు. కాలమహిమా ?

కాదు. కాన్స్టెంట్ లివింగ్ !

సి.హెచ్. వి.ఎస్. - వెనిగండ్ల

నాకు తెలియక అడుగుతాను. ఎందుకు బ్రతకాలి ?

పుట్టినా, చావైనా కూడా మనచేతుల్లో లేదు కనుక బ్రతక్క తప్పదు.

కె. జి. హెచ్. ఎల్.; కె. జి. ఎస్. కె. — కుప్పం

రామలక్ష్మిగారూ ! వివాహం స్వర్గంలోనే నిర్ణయిస్తారుకదా మరి విడాకులు ?

ఇక్కడే— నిర్ణయం అవుతాయి. ఎందుకంటారా ? సంసారంసాగించేదిక్కడేకదా! [చిట్టి తల్లులూ ! ఇలా టపాలో మీరావే ముప్పయి కార్డులుంటే నేనేం చేయాలి ?]

సాహిత్యం ఆస్వాదించాలంటే మేధస్సు వుండాలి. మరి సంగీతం ?

గార్దభ స్వరం లేకుంటే చాలు— సంగీతం ఆనందించడానికి ! ఎందుకో తెలుసా ! కొందరు విన్న ప్రతిపాటా పాడి కొత్త చేస్తారు.

మనదేశంలో ఉన్నప్పుడు చొకబారు బట్టలు టోపీలు పెట్టుకునే రాజకీయ నాయకులు విదేశాలకు వెళ్ళేప్పుడు దొరబాబుల్లా వెళ్తారెందుకు?

1. ఖద్దరు చౌక అని ఎవరు చెప్పారుమీకు? ఖద్దరు దారణంగా కాస్ట్లి యింకేంకాదు.

2. దేశాల వాతావరణానికి తగిన బట్టలు ధరించకపోతే కొరయికట్టే పోతారు. అందుకు దొరబాబు వేషాలు !

బి. ఎస్. - కొత్తపట్నం

కె. రా· గారూ! దాసరి దర్శకత్వంలో మీరూ మా అభిమాన నటుడు అక్కినేని హీరో హీరోయిన్లుగా నటిస్తే చూడాలని కోరికగా ఉంది. కోరిక తీరుతుందా? అయినప్పై మీ అభిప్రాయం?

ఇది తీరని కోరికే సాంబా ! ఉబలాటం కొద్దీ నేను ఒప్పుకున్నా, తనకే నాయమ్మ వేషమో కట్టిస్తాడా మహానటుడు. అక్కినేని గడసరి. ముసలికలని తెలియకుండా ముడతలు వేయడంలో ఘటికుడు.

వి. ఎస్. ఎస్. ఆర్ - పద్మారావు పేట

రెండు కథలు ఆదర్శ భావాలతో వ్రాశాను. పత్రికలకు పంపితే తిరిగి వచ్చాయి. మంచి థాట్సు వచ్చినా అప్పటి నుండి రాయలేక పోతున్నాను.

మరీ అంత సిరికితనం వుంటేఎలా ? నా స్నేహితురాలు ఒకతె వుండేది. ఆమె ఇంగ్లీషు జర్నలిస్టు. హాయిగా రిగ్రెట్‌కార్డులు సేకరించి పెట్టుకునేది. ఇప్పుడు ఆమె ప్రముఖ విమర్శకురాలు. మంచి రచయిత్రి. ఓర్పువుండాలి. ఒక్కటి తిరిగి వస్తే విరక్తి కల్గడం అర్థంలేని మాట. రాసే ప్రతీ సాహిత్యం రాసత్తే...

టి. వి. వి. — ఎమ్మిగనూరు

నేనో అమ్మాయిని ప్రేమించాను. నా అభిప్రాయం తెలిపాను. కాని. నాలుగేళ్లయింది—ఆమె అభిప్రాయం నాకు తెలుపలేదు.

శుభం! నాలుగేళ్ళు ఆడదాని జీవితంలో చాలా ఎక్కువ. హాయిగా భర్త, పిల్లలూ, సంసారంలో పడి ఉండి— నీలాంటి అర్భకుణ్ని మరచిపోయి వుంటుంది. చాలామంది ప్రేమ చిలుక పలుకులే గాని—యింతేం కాదని— అమ్మాయిలు గ్రహిస్తారు. అబ్బాయిలకి చెప్పినా అర్థంకాదు. అందుకే పదారేళ్ల కన్నెపిల్లకున్న లౌక్యం, పదారేళ్ల కుర్రకుంకలకి వుండదంటారు.




అత్యున్నతమైన
టాంగో®
ఇంటర్నేషనల్
బ్రీఫ్స్ అండ్ బనియన్స్

వెస్టిక్, రిబ్, ఇజిప్షియన్, ఇంటర్‌లాక్
పంపిణీదారులు:
లాల్వాని బ్రదర్స్
సిద్దియంబర్ బజార్, హైదరాబాద్-12

సంతానము, గర్భాశయ వ్యాధులు, సెక్స్
అంతరంగిక సమస్యలు, మొటిమలు, చర్మ వ్యాధులకు
అనుభవ చికిత్స.
పోష్టుద్వారా చికిత్సకలదు.

డా. యన్. సరోజినీదేవి
డా. వి. మధు
(సెక్స్‌స్పెషలిస్ట్)
సరోజ నర్సింగ్ హోమ్
H.O శ్రీనివాసమహల్,
సత్యనారాయణ వీధులు, విజయవాడ—1.
బ్రాంచి: జిన్నాటవర్ శిలంవారిపేట గుంటూరు 1



ఉషా
టేబుల్ మరియు
సీలింగ్ ఫ్యానులకు
సంప్రదించండి
శ్రీసీతారామా ఎలక్ట్రికల్స్
సామారంగం చౌక్
విజయవాడ-520001
ఫోన్: 74039.

జీవితగమ్యం

(12 వ పేజీ తరువాయి)

ఊపిరి ఆగిపోతోంది. అతను ఇంకా బ్రతికేది కొన్ని గంటలు మాత్రమే. వాళ్ళ కుటుంబ సభ్యులకు తెలియజేయడం మంచిది."

రామమూర్తి, సత్యారావుల ముఖాలు వివర్ణమయ్యాయి. ఇద్దరూ వెంటనే టాక్సీ కట్టించుకుని మొదట రామమూర్తి ఇంటికి వెళ్ళి అతడి భార్యకు, తరువాత సత్యారావు యింటికి వెళ్ళి అతడి భార్యకు జరిగిన విషయమంతా చెప్పి, వాళ్ళ పిల్లల్ని ప్రక్క యింట్లో వాళ్ళకు అప్పజెప్పి, భార్యల్ని తీసుకొని ఆ టాక్సీలో విమలమ్మ యింటికి వచ్చారు.

విమలమ్మ అతి కష్టం మీద కాఫీ మాత్రం పెట్టి పిల్లలకిచ్చి, తనింత త్రాగి హాలులో ఆలోచిస్తూ కూర్చుంది. ప్రొద్దున్న వచ్చిన పనిమనిషి చెప్పింది— రాత్రి చాలా పెద్ద ప్రమాదం జరిగిందని, రిక్షా వానితో బాటు రిక్షా డ్రయివరు ముద్దయి పోయారని, కొనప్రాణంతో ఉన్న ఆ బాబెవర్నో ఆసుపత్రికి తీసుకెళ్ళారని.

ప్రొద్దున్న లేచిందగ్గర్నుంచి విమలమ్మ మనస్సు ఆందోళనతో నిండిపోయింది. సాయంత్రమనగ వెళ్ళిన భర్త ఇంతవరకు ఇంటికి చేరలేదు. రాత్రి ఆ పాడు కల వచ్చి మనస్సంతా కలవరపర్చింది. ఆమెకు ఏ పని చేయడానికి చేతులు ఆడడం లేదు. భర్త రాకకోసం ఎదురు చూస్తూ అలా హాలులో కూర్చుంది.

పదిగంటలకు రామమూర్తి, సత్యారావు తమ భార్యల్ని తీసుకుని టాక్సీలో వచ్చారు. వాళ్ళను చూచి ఆతురతతో విమలమ్మ లేచింది.

"ఆయనేరి?" ఆదుర్దాగా ప్రశ్నించింది. ఎవ్వరూ జవాబు చెప్పలేదు.

"మీరెవరూ మాట్లాడరేమి? ఆయనేరి?" కంఠంలో భయం వెల్లడౌతూంది.

"అమ్మా! మీరు గాభరాపడకండి. నిన్న గోపాలంగార్ని లారీ గుద్దేయడం వల్ల చిన్న ప్రమాదం జరిగింది." అని రామమూర్తి మెల్లగా చెప్పాడు.

"ఆ!! నిన్నరాత్రి మీరు చెప్పిందంతా అబద్ధమన్నమాట. మా వారికేనా ఆ ప్రమాదం జరిగింది. ఆయనేమయ్యారు— ఎక్కడ పడేశారు—చెప్పండి?" బాధతో గట్టిగా కేకలు వేసింది.

"మమ్మల్ని క్షమించండి - పెద్దాసుపత్రిలో ఉన్నారు పరిస్థితి ప్రమాదంగానే ఉంది- త్వరగా రండి" అని గద్గదికంగా సత్యారావు చెప్పాడు.

"ఆఁ! పరిస్థితి ప్రమాదమా!!" అని తెలివితప్పి కుప్పలా నేలకు ఒరిగిపోయింది. పిల్లలిద్దరు యేడవడం మొదలెట్టారు. రాము భార్య, మూర్తి భార్య ఆమె ముఖం మీద నీళ్ళు జల్లి, తడిగుడ్డతో తుడిచి, తెలివొచ్చింతరువాత వేడి కాఫీ త్రాగించారు.

ఆమెను మెల్లగ లేవనెత్తి, ఆవిడను పిల్లలను టాక్సీలో ఎక్కించారు. ఇంటికి తాళంవేసి రామమూర్తి, సత్యారావు హాస్పిటల్‌కి టాక్సీలో బయలుదేరారు.


అందరు హాస్పిటల్ వార్డు దగ్గరకు రాగానే, విమలమ్మ గబగబా లోనికి వెళ్ళి "ఏమండీ—ఏమిటీ అన్యాయం" అని బోరున యేడుస్తూ భర్త గుండెల మీద వాలింది. అప్పటికింకా గోపాలంకు స్పృహ రాలేదు. పిల్లలు యేడుస్తూ తండ్రి ప్రక్కన కూర్చున్నారు.

పదకొండు గంటలయేసరికి ఈ వార్త ఊరంతా ప్రాకిపోయింది. బ్యాంకువాళ్ళు, తెల్సినవాళ్ళు, ఆ పేటలోని వాళ్ళు అందరు హాస్పిటల్‌కి వచ్చారు. ఎవరికంట చూసినా కన్నీరే. అంతటి మంచివాడు గోపాలం. పన్నెండుగంటల ముప్పై నిముషాలకు గోపాలం కాస్త కదిలి కండ్లు విప్పాడు. కొందరు పెద్ద డాక్టర్ని పిలవడానికి పరుగెత్తారు. విమలమ్మను చూసాడు గోపాలం. కంటినిండా నీరు చిమ్మింది. విమలమ్మ వెంటనే గోపాలం చేతిని అందుకుంది. గోపాలం కండ్లు చుట్టూ ఉన్న ముఖాల్ని వెతుకుతున్నాయి. విమల గ్రహించి పిల్లలిద్దర్ని దగ్గరగా తెచ్చి వాళ్ళ చేతుల్ని గోపాలం చేతిలో పెట్టింది. గోపాలం మెల్లగా వాళ్ళ చేతుల్ని నిమిరి, తను కన్నీరు కారుస్తూ, పిల్లల చేతుల్ని భార్య చేతిలో పెట్టి శాశ్వతంగా కండ్లు మూసుకున్నాడు. విమల, పిల్లలు హృదయం పగిలేటట్లు యేడ్వడం మొదలెట్టారు హాస్పిటలంతా దుఃఖంతో నిండిపోయింది.

8

బంధువు లందరికి పెళ్ళి గ్రాం లు





అధిక దిగుబడి ప్రతి పైరునుండి ప్రతి సారి పొందాలంటె మీ భూమిలో సారం అధికంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది.

మీ భూసారం అధిక స్థాయిలో ఉండేందుకు ఈ క్రింది పద్ధతులు అవలంభించండి.

1. సిఫార్సు ప్రకారం నత్రజని, భాస్వరం, పొటాసియంలను విజయ్ ఎరువుల ద్వారా అందించండి.

మోతాదు (ఎకరాకు కిలోలలో)

పైరు	దుక్కిలో విజయ్ 24-24-0	పైరుపై విజయ్ యూరియా
వరి (చిత్తూరు, అనంతపూర్ జిల్లాలు మినహా)		
అధిక దిగుబడి రకాలు	100	50
దేశవాళి రకాలు	50	25
చెఱకు		
కోస్తా, రాయలసీమ	50	135
తెలంగాణ ఎక్సాలి	50	200
తెలంగాణ అడ్సాలి	50	325

2. అధిక దిగుబడులకు విజయ్ ఎరువులను సరిఅయిన సమయానికి సరిఅయిన పద్ధతిలో వేయండి.
3. పసువుల పెంట, చెత్త పెదారాలను భద్రపరచిపొలంలో కలియ దున్నండి.

ఇంకా వివరాలు కావలిస్తే ఈ క్రింది చిరునామా నుండి పుస్తకాలు తెప్పించుకొని తెలుసుకోండి.

ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
4,4, శాంతినగర్.
హైదరాబాదు-500 028

నాణ్యమైన, నమ్మకమైన విజయ్ ఎరువులను తయారుచేయువారు
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
మణలి, మద్రాస్ 600 068

మీ పిల్లలకు అవసరం పుష్టికరమైన ఆహారం మీ పైర్లకు అవసరం
విజయ్



MFL-2259

భక్తజనులకు ఆశీర్వాదక శుభవార్త!



నవశక్తి నిలయంనుంచి దైవపూజా సామాగ్రి

(శ్రీ శ్రీ శ్రీ జగద్గురువులు
కంచి, శృంగేరి స్వాములు
ఆశీర్వచన శ్రీముఖంతో)

1. శ్రీ మహామేరు (పంచ లోహాలు)	2¼" × 2¼"	రు.	455
2. శ్రీ మహామేరు (పంచ లోహాలు)	1¾" × ¾"	రు.	215
3. శ్రీ చక్రం (రాగి)	3" × 3"	రు.	105
4. శ్రీ మహాలక్ష్మి చక్రం		రు.	105
5. ధనాకర్షణ చక్రం		రు.	105
6. అష్టాదశ మహాలక్ష్మి దుర్గ చక్రం		రు.	105
7. దిష్టి నివృత్తి యంత్రం		రు.	42
8. దిష్టి నివృత్తి డాలర్		రు.	35
9. ఒరిజినల్ రుద్రాక్ష మాల (54) వెండి తాపడం		రు.	200

దేవతా చిత్రాలుగల డాలర్లు

10. అష్టలక్ష్మి (6 సెం. మీ.)	రు.	105
11. శ్రీ గజలక్ష్మి/గణపతి/సెట్ (4 సెం. మీ.)	రు.	80
12. శ్రీ బాలాజీ – అమ్మవారితో సహా (సెట్టు) 4 సెం. మీ.	రు.	70
13. సుబ్రహ్మణ్యస్వామి, గురువాయూరు కృష్ణన్, సీతారామలక్ష్మణ–ఆంజనేయ సహితంగా (సింబోసిడ్ నమూనా) ఒక్కొక్కటి	రు.	45

14. పలు విధముల ఉపయోగములకు వివిధ చక్రములు
హోమము, యజ్ఞములకు ఉపయోగించుటకు ప్రత్యేక డాలర్లు, నాణెములు ఆర్డర్లపై తయారుచేసి యివ్వగలము.

25 పై. స్టాంపు పంపుతూ ఉచిత కేటలాగుకై వ్రాయండి.
ఆర్డరుతో, సరుకు విలువపై 25% సు ముందుగా పంపవలెను.

సంప్రదించండి!

విశ్వకర్మజ్ఞ స్వామిజీ, ఎస్. టి. మురుగభూషణం,
ప్రెసిడెంట్ నవశక్తి నిలయం, 153, లాయడ్స్‌రోడ్,
గోపాలపురం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట,
మద్రాసు – 86.

ఫోన్: 812013.

జీవితగమ్యం

పంపారు. ఆ సాయంత్రానికి రాజాం నుండి బలరాం, శ్రీకాకుళం నుండి విశ్వనాథం, యలమంచిలి నుండి రాఘవరావు కుటుంబా లను తీసుకుని వచ్చారు విమలమ్మ నిర్జీవ ప్రతిమకుమల్లే ఓ మూల కూర్చుండి పోయింది. చుట్టూ ఏమి జరుగుతోందో ఆమెకేమీ తెలియదు ఆమె అన్న విశ్వనాథం అన్ని వ్యవహారాలు చూసుకుంటున్నాడు. ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ సంతకం పెడుతోంది. ఆఫీసు వాళ్ళు ఇవ్వవల్సిన డబ్బిస్తే పుచ్చుకుంటోంది. అన్నయ్య తన చేతిలోంచి ఆ డబ్బును తీసుకుంటే ఊరుకుంటోంది. విశ్వనాథం ప్లీడరు దగ్గర పని చేస్తున్నాడు గనుక అన్ని విషయాలలో ఆరితేరినవాడు, పైగా చాలా నిజాయితీ పరుడు. అందుకే ఎవ్వరూ ఏమీ అభ్యంతర పెట్టలేదు. బలరాం ఆరోగ్యం అంతంత మాత్రమైపోయింది. లక్ష్మి వెళ్ళిపోయిం దగ్గర్నుండి అతడు! మానసికంగా, శారీర కంగా మరి కుదుటపడలేదు. ఆ పైన అశని పాతంలా గోపాలంకి మృత్యువు సంభవించింది. రాఘవరావుది అదో ధోరణి. ఎంత సేపు తనగోల తనదే, ఇతర విషయాలు అంతగా పట్టించుకోడు. అందుకే అన్ని విషయాలు విశ్వనాథమే చూసుకోవాల్సి వచ్చింది.

బంధువులంతా ఆ పదిరోజులు ఉన్నారు, కర్మకాండంత పూర్తయేవరకు. ఒకనాడు మధ్యాహ్నం ఊసుపోక రాఘవరావు, గోపాలం గదిలోకి వెళ్ళి టేబిలు మీదున్న పుస్తకాలు తిరగవేస్తుంటే, ఒక పుస్తకం మధ్యలో తను గోపాలంకు అయిదువేల రూపాయలకు వ్రాసి ఇచ్చిన ప్రామిసరీ నోటు కనిపించింది. ఇటు అటు చూసి, ఎవ్వరూ చూడలేదు గనుక మెల్లగా ఆ కాగితాన్ని రాఘవరావు జేబులో పెట్టుకున్నాడు. గోపాలం ఆ నోటును తరువాత బీరువాలో పెట్టుకుందా మనుకుని మరచిపోయాడు. ఆ పది నెలలు ఆ ప్రామిసరీనోటు ఆ పుస్తకంలోనే ఉండి పోయింది. ఆ పుస్తకం అవసరమూ ఇన్నాళ్ళ గోపాలంకు దురదృష్టవశాత్తు కలుగలేదు. మెల్లగా రాఘవరావు గది బయటికు వచ్చే సాడు.

(ఇంకా వుంది)



అందుకోసమే ప్రొటీన్లతోనిండిన

హేలో ఎగ్ షాంపూ

తగినంత పోషణ లేకపోతే, మీ జుట్టు పల్చగా, నిర్జీవంగా వెలవెల పోతూ కనిపించవచ్చు. మొఖమల్‌లా మెరిసే బంగారు రంగు గల మృదువైన హేలో ఎగ్ షాంపూ, తన ప్రొటీన్ సమృద్ధమైన పోషక సూత్రీకరణతో మీ జుట్టును మళ్ళీ అందంగా తీర్చి దిద్దుతుంది. దానికి కావలసిన పౌష్టిక తత్వం అంతా ఇస్తుంది. మీ జుట్టు హేలో ఎగ్ షాంపూ యొక్క పాల మీగడలాంటి నురుగు మీ జుట్టులోకి చొచ్చుకు పోయి, దాన్ని సజీవంగా, శుభ్రంగా మిలమిల మెరిసేలా చేస్తుంది.

హేలో ఎగ్ షాంపూ...
దట్టమైన, మరింత దిట్టమైన జుట్టు కోసం.

HLS.G.6 TL

అలనాటి చరిత్రలను కళ్ళకు కట్టినట్లుగా ఆబాల గోపాలాన్ని అలరించిన మహత్తర నవలలు



శ్రీప్రసాద్ రచనలు

ఆర్య చాణక్య	విజయ సీరియల్.	10.00
రోషనార	" "	8.00
అఫ్జల్	" "	10.00
యుగంధర్	" "	12.00

ఏ పుస్తకాల షాపుల్లోనైనా కొనండి. లేదా కోరే పుస్తకానికి రూపాయి తగ్గించి M.O. చేయండి — రూపాయికి వి.పి పెట్టి పంపుతాము

నవజ్యోతి పబ్లికేషన్స్

నవజ్యోతి పబ్లికేషన్స్ విజయవాడ 520002

మీ డాక్టర్ సమరం అమూల్యరచనలు
సెక్స్ విజ్ఞానం లేక జీవితాలను దుఃఖభాజనం చేసుకుంటున్న స్త్రీపురుషులకు అభయహస్తం!

A సెక్స్-సైన్స్ ఐదు భాగములు
ఒక్కొక్కటి..........రూ. 7-50

మూఢ ఆచారాల అజ్ఞానపు చీకట్లను పారద్రోలే విజ్ఞాన జ్యోతి

U సైన్స్-సెన్స్.....రూ. 15.00

అన్ని బుక్‌స్టాల్స్‌లోనూ లభించును. అడ్వాన్స్ పంపినవారికి V.P.P. లో పంపబడును.

నవభారత్ బుక్‌హౌస్ విజయవాడ-2

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.



అశోకా పెన్స్ & బాల్ పెన్సు

REGD. No. 143646



అశోకా పాళీలు
లాంగ్ లైఫ్ పాయింట్లతో
తయారుచేయబడు చున్నవి.

అశోకా పెన్ వర్క్స్, తెనాలి. (ఆంధ్ర)

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!

స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో!

ఉచిత వైద్య సలహాకు ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు: ______________________

విలాసము: ______________________

______________________ PIN ______________________



కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14

ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికిందరాబాద్—

డా॥ పి. వి. కె. రావ్ B. A.,

ఆయుర్వేద విద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.



వివాహము కాకుండా వేరే వ్యవహారం లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.

ఉత్తరాల ద్వారా చికిత్స పొందుడు

రావూస్ క్లినిక్,

బి. బి. రోడ్, తెనాలి.

ఫోన్: 700 — 1010

స్థాపితం: 1910

ఊరగాయలకు అమూల్యమైన నూనెలు

ఆగ్‌మార్క్ చేయబడిన

A. S. బ్రాండ్ పప్పునూనె

మేనక బ్రాండ్ నువ్వుల నూనె

ఊరగాయలను మెత్తబడనియ్యవు—బూజు పట్టనియ్యవు, చాలాకాలము నిల్వయుంచును.
రుచి, వాసన కలుగజేయును. 16, 4, 2 కేజిల డబ్బాలలో పేకింగు చేయబడుచున్నవి.
ఇండియన్ గవర్నమెంట్ వారి అగ్‌మార్క్ సీలు గమనించుకొనుడు.

డిపోలు: ★ డా. పుల్లక్క స్ట్రీటు, తెనాలి. ఫోన్: 150.
★ 1-3-166 రాజా మొదలియార్ స్ట్రీట్,
కలాసిగుడ, సికింద్రాబాద్. ఫోన్: 76160.

బళ్ళారి, గుంతకల్, విజయవాడ, ఒంగోలు, మద్రాసు, నంద్యాల, బరంపురం, కలకత్తా, జెంషెడ్‌పూర్, నాగపూర్‌లలో మా ఏజంట్లు గలరు.

Manufactures

అంబటి సుబ్బన్న అండ్ కో., సామర్లకోట.

ఇండియాలోకెల్ల పెద్ద అగ్‌మార్క్ తినేనూనెల పేకర్సు

దేహపుష్టికి ఆరోగ్యానికి

కుంటేల - డి. గోపాలాచార్యులవారి

జీవామృతం

1898 నుండి ప్రసిద్ధిగాంచినది

ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

నిత్య యౌవనంగా — ముసలితనం రాకుండా సుఖంగా ఏక చక్రవర్తిగా వుండాలంటే కోల్పోయిన శక్తి పొంది బలంగా వుండడానికి మాహాత్మ్యాలు, మంత్రాలు, యోగాలు ఉపయోగించు విధం, వివరాలు

ఆనందయోగ రహస్యాలు

అంబడిపూడి — వెల్లడి

[స్త్రీ పురుషులందరికీ]

తంత్ర — (ఆనందయోగం)

పుస్తకం పన్నెండు రూపాయలు మనియార్డరు పంపినవారికి రిజిష్టర్డు పోస్టులో పంపుతాము

జలజ ప్రచురణలు, విజయవాడ-3

Eswar

అన్నిటికన్నా తక్కువ ధరకు
అన్నిటికన్నా ఎక్కువ శుభ్రత



ఇతర అన్ని డిటర్జెంట్ బార్‌లకంటె ఎంతో ఎక్కువ ఉత్తమమైనది, ఎంతో ఎక్కువ ఆదానిచ్చేది మరియు సబ్బులకంటె 1½ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది.

నీలి రంగు స్వస్తిక్
డిటర్జెంట్ ఉతుకే బార్

ఒక మారు స్వస్తిక్ బార్...మరి ఎప్పటికీ స్వస్తిక్ బార్

Shilpi DM 9 A/80 Tel

హైదరాబాద్ నోట్ బుక్

శంకరశాస్త్రికి సన్మానం :

కృష్ణదేవరాయలఆస్థానంలో అనుష్టుప్ చక్రవర్తి కవి ఉండేవాడు. అతడు రచించిన కావ్యాలేవీ లభించలేదు. ఒకే శ్లోకం లభించింది. కృష్ణరాయలు గజపతులను గెలిచి విజయనగరానికి తిరిగివచ్చాడు. కొలువు దీరాడు. కవులు వివిధ విధాలుగా ఆయన పరాక్రమాన్ని వర్ణించారు. అనుష్టుప్ చక్రవర్తి:—

కృష్ణరాయ స్తువంతు త్వాం
కవయో నవయం స్తుమః
నరసింహ కిశోరస్య
కియాన్ గజపతే ర్జయః?

కృష్ణరాయా, కవులు నిన్ను పొగిడితే పొగడనీ, నేను మాత్రం పొగడను. నీవు నరసింహ కిశోరం [నరసరాజు కుమారుడివి]. గజపతులను గెలవడం ఏపాటి లెక్క?— అని ఆశువుగా చెప్పాడు. ఆ ఒక్క శ్లోకంతోనే అతడు అనుష్టుప్ చక్రవర్తిగా పేరుపొందాడు. అమరుకుడు ఒక్క శతకంతోనే మహాకవుల కోవకు చెందాడు మన కాలంలో వెంకటపాటి నరసింహశాస్త్రి ఒక్క బారిస్టర్ పార్వతీశంతోనే మహా రచయితగా పేరుపొందారు. ఉస్నే కహా థా— అనే ఒక్క కథతోనే మహా కథకులయ్యాడు ఒక హిందీ రచయిత. అలాగే డిప్టీ కలెక్టరు శ్రీ సోమయాజులు ఒక్క—శంకరశాస్త్రి— శంకరాభరణం శంకరశాస్త్రి— చిత్రముతోనే ఉత్తమ చలనచిత్ర నటులయ్యారు. శ్రీ సోమయాజులు నిజానికి గొప్ప రంగస్థల నటులు, ఆయన రామప్పంతులు పాత్ర నిర్వహణను గురజాడ అప్పారావుగారు చూచి ఉంటే ఎంత బాగుండేదనిపించేది నాకు. ఆయన సినిమాకు కొత్తే కాని, నాటకరంగానికి కొత్తేమీ కాదు. నాటకరంగంలో పాత్రలో లీనమై నటించే నటుడు చలనచిత్ర రంగంలోను గొప్పవాడు కావడంలో ఆశ్చర్యమేమీ లేదు. కాని అందరూ అవుతున్నారా? అంటే వేరే ప్రశ్న. శ్రీ సోమయాజులను ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం మే 24వ తేదీ సాయంకాలం రవీంద్రభారతిలో సన్మానించిన తీరును చూడగా, ఆయన ఎంత ప్రియమైనవాడో, ఆయన శంకరశాస్త్రి పాత్ర ఎంత జనరంజకమైందో స్పష్టమవుతోంది. దాదాపు వంద సంస్థలు ఆయనను పూలమాలలతో ముంచివేశాయంటే ఆయన ఎడల ఏర్పడియున్న గౌరవం వ్యక్తమవుతుంది. ఆయనను కాశ్మీరు శాలువలతో, పెద్ద పూలహారాలతో సత్కరించారు. సన్మాన సభకు అధ్యక్షత వహించిన మంత్రి శ్రీ అగిసెం వీరప్ప సోమయాజుల నటకౌశలాన్ని ప్రశంసించారు. ముఖ్య అతిథి, రెవిన్యూ శాఖా మంత్రి శ్రీ జనార్దనరెడ్డి ప్రసంగిస్తూ శ్రీ సోమయాజులు తమ శాఖలో ఉద్యోగి అయినందుకు గర్విస్తున్నానన్నారు. శంకరాభరణం శంకరశాస్త్రి చిత్రాన్ని సోవియెట్ యూనియన్ చలనచిత్రోత్సవానికి పంపుతున్నామని, దానితో పాటు శ్రీ సోమయాజులును కూడ సోవియెట్ యూనియన్‌కు పంపుతున్నామని అన్నారు. నాటక కళను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఎలాంటి సహాయాన్నైనా చేస్తుందని ఆయన అన్నారు. శ్రీ సుబ్బరామరెడ్డి తమ ప్రసంగంలో ఒక్క చిత్రంతోనే దేశఖ్యాతి సంపాదించినవారు అరుదని అన్నారు. శ్రీ సోమయాజులు సమాధానం చెబుతూ, తనకిది మొదటి చిత్రం కాదని రెండవ చిత్రమని, తన సోదరుడు శ్రీ రమణమూర్తి ప్రోత్సాహంతోను, దర్శకుడు విశ్వనాథ్ ఆదరాభిమానాలతోను తాను చలనచిత్రరంగంలో ప్రవేశించానని అన్నారు. ప్రజలు తననింతగా ఆదరించినందులకు ఆనందిస్తున్నానన్నారు. తాను శ్రీకాకుళం ఎన్. జి. ఒ. సంఘానికి అధ్యక్షుడుగా ఉన్నానని, రాష్ట్ర ఎన్. జి. ఒ. ల సంఘం తనను సన్మానించినందుకు కృతజ్ఞత తెలిపారు.

ఎ పి ఇయర్ బుక్

రాష్ట్ర ప్రభుత్వం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ బి. ఎస్. రామన్ ప్రపంచ జ్ఞానానికి సంబంధించిన కొన్ని తమాషాలు చెప్పారు ఆధునికవిజ్ఞానం పెరిగి పోతున్నది గనుక ఎప్పటికప్పుడు మనం జాగ్రత్తగా జ్ఞాన సంపాదన చేసుకోవాలని ఆయన కోరారు. పరీక్షలలో అవకతవక ప్రత్యుత్తరాలను గురించి ఆయన పెక్కు చలోక్తులు చెప్పారు. జి. ఎం. టి. అంటే గీతా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ అని, అల్సేషియన్ అంటే అదిశేషన్ అని, కొందరు అభ్యర్థులు వ్రాశారట. ఒక పెద్ద పత్రికా రచయిత బుల్‌డోజర్ అంటే తూగుతున్న ఎద్దు అన్నాడట. ఇలాంటి అవకతవకలను సంగ్రహ కోశాలు నివారించ గలవని, "శ్రీ రామన్—ఎ .పి. ఇయర్ బుక్ 1980" "ఆంధ్రప్రదేశ్—చేంజింగ్ హారైజన్స్" అనే పుస్తకాల ఆవిష్కరణసభకు అధ్యక్షత వహించినప్పుడు అన్నారు. పంచాయితీ శాఖామంత్రి శ్రీ బాగారెడ్డి ఈ పుస్తకాలు ఆవిష్కరిస్తూ, తెలుగులోను ఇలాటివి రావాలన్నారు. డాటా న్యూస్ ఫీచర్స్ ప్రచురించిన ఈ పుస్తకాల ఆవిష్కరణ మే 10 వ తేదీ సాయంకాలం ప్రెస్ క్లబ్‌లో జరిగింది. వర్కింగ్ జర్నలిస్ట్ సంఘ కార్యదర్శి శ్రీ జి. రామారావు డాటా, న్యూస్ ఫీచర్స్ కృషిని, దాని వ్యవస్థాపకులు శ్రీయుతులు

వనితలకు మనవి

కొత్తరకం వంటలు

క్లుప్తంగా వ్రాసి పంపితే

త్వరగా పరిశీలించ వీలు —సం.

దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం !




హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.

వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి

డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి 5/1, బ్రాడీపేట గుంటూరు-2

వాయిదాలపద్ధతిపై ట్రాన్సిస్టర్



రు. 10 లు నెల సరి వాయిదాల పద్ధతిపై ఎగుమతి నాణ్యతగల పవర్‌ఫుల్ నేషనల్ డిప్లొమాట్ 4 బ్యాండ్ల ఆల్‌వరల్డ్ ట్రాన్సిస్టర్ ఇప్పుడు లభించుచున్నవి. ధర రు. 225 లు. రెండు సంవత్సరములు గ్యారంటీతో ప్రతి గ్రామమునకు మరియు పట్టణములో ఉన్న మీ ఇంటికి పంపబడును. నేడే మీ యొక్క ఆర్డర్లను ఇంగ్లీషులో లేక హిందీలో పంపండి.

Modern Electronics (A.P.)
10253 Manukapura,
Karolbagh, NEWDELHI-5.

ఎలాంటి అజీర్ణమైనా మంత్రించినట్లే నయమవుతుంది



హ్యూలెట్స్ మిక్చర్

వి. హనుమంతరావు, ఐ. బి. రామకృష్ణారావు శ్రద్ధాసక్తులను ప్రశంసించారు.

ఉపశ్రుతి :

అస్సాం ఉద్యమం ఇంత బలంగా సాగుతూంది. తమది న్యాయమని ఇంతగా ఉద్యమ నాయకుల చెబుతున్నారు. మరి అధికారంలో ఉన్నవారు ఎందుకు వినడం లేదు?— అని అడిగాడొక అమాయకుడు. అత్తగారు అని ఒక పుల్ల విరిచివేసినా ఎగిరెగిరి పడుతుందట. అధికారం అనేది ఆవేశించగానే వారు పిరవుతారు సార్!— అన్నాడొక తలపండిన వ్యక్తి.

—తిరుమల రామచంద్ర

జుట్టుకు సిల్కువంటి మృదుత్వము నిచ్చుటకు నైసర్గిక ఉపాయము...



శుద్ధమైన శీకాయిలోని సహజ లాభకర గుణములు స్వస్తిక్ శీకాకాయ్ సబ్బులో నింపబడినవి. వాడడానికి అనువైనది. లిక్విడ్ షాంపూ కంటె ఎంతో పొదుపైనది.



దీని పుష్కలమైన, మృదువైన నురగ మీ జుట్టును మెత్తగా, పూర్తిగా శుభ్రపరుస్తుంది. మీ జుట్టును ఆరోగ్యంగా, నిగనిగాలాడేలా వుంచుతుంది. తాజా సువాసన నింపి పట్టువంటి మృదుత్వాన్ని ఒసగుతుంది.



స్వస్తిక్

శీకాకాయ్ సబ్బు

ఇందులో శీకాయి కలిసి వుంది. భారత స్త్రీల అందమైన జుట్టుకు పారంపర్యమైన రహస్యము.

shilpi dm 25/79 tel

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పరిశీలనార్థం పంపే బొమ్మలు, ముఖచిత్ర రచనలు పంపేవారు కూడా వాటితోపాటు తగినన్ని తపాలా బిళ్లలు అంటించిన కవరును జతపరచకపోతే అవి త్రిప్పి పంపబడవు. -సం.



సువాసన గల విమ్‌తో మిగతావాటిని మించిన మెరుపు.
హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన
లింటాస్-V. 80-203 TL

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.


గొప్ప జతగా
భారతదేశపు ఏకైక దుర్గంధనాశక
సబ్బు మరియు టాల్క్
దుర్గంధంనుండి రెండురకాలుగా రక్షణకు
సరైన జోడీ... సింథాల్ సబ్బుతో
స్నానం, ఆపైన సింథాల్
టాల్క్ చల్లుకోవడం ..మీరు ఎంతో,
మరెంతో తాజాదనంతో హాయిగా
మురిసిపోయేందుకు.
గోద్రెజ్ వారి సింథాల్
CINTHOL
Godrej
CINTHOL
DEODORANT AND COMPLEXION SOAP
CINTHOL
DEODORANT
LUXURY
TOILET POWDER
BY
Godrej
Interpub/CTS/1/80


చలం సమర్పించు
శ్రీరమణ చిత్ర వారి
సన్నాయి అప్పన్న
ఈస్ట్మన్ కలర్
దర్శకత్వం
దీపక్
నిర్వహణ
ఎమ్.ఎ.రెడ్డి
నిర్మాతలు
రవి.హరి
SREE PUBS
సంగీతం: G.K. వెంకటేష్
లక్ష్మీచిత్ర శ్రీలక్ష్మీచిత్ర